సమావేశము – IV
వాల్యూం – I
నెం. 3

వెల : రూ. 71-00
15 సెప్టెంబరు, 2019
ఆదివారము,
(శక సం. 1941,
భాద్రపదం బ. – 1)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజి. నెం.
1. ప్రశ్నోత్తరాలు	...	1
2. వాయిదా ప్రతిపాదనలు	...	17
3. ప్రభుత్వ తీర్మానం	...	18
4. 2019 – 2020 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్)	...	19
1. 2019 – 2020 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్) పై రెండవ మరియు చివరి రోజు సాధారణ చర్చ		
2. 2019 – 2020 సంవత్సరానికి బడ్జెట్‌పై జరిగిన సాధారణ చర్చకు ముఖ్యమంత్రి గారి ప్రత్యుత్తరం		

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
	:	శ్రీ బి. కమలాకర్
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(నాలుగవ సమావేశము - మూడవ రోజు)

ఆదివారము, సెప్టెంబరు 15, 2019

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ప్రశ్నోత్తరాలు

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులకు సూచన ఏమంటే, క్వశ్చన్ అవర్‌ను మనం గడువులోపు ముగించుకుందాము. బడ్జెట్‌పైన గౌరవ ముఖ్యమంత్రిగారు రిప్లై చెబుతారు. కాబట్టి ప్రశ్నలు వేసే సభ్యులు సూటిగా ప్రశ్నలు వేయాలి. సమాధానం చెప్పే మంత్రులు సూటిగా సమాధానం చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను. Now, I will take up Question Hour.

ప్రశ్న నెం. 50 (11)

సర్వశ్రీ ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, బాల్కసుమన్, ఒడితెల సతీష్ కుమార్:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో సహజంగా లేదా ఏదేని ఇతర కారణాల వల్ల మరణించిన రైతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని సమకూర్చడానికి ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని అమలు చేస్తున్న విషయం వాస్తమేనా ;

ఆ) అయితే , ఆ వివరాలేమిటి ;

ఇ) ఈ పథకం క్రింద లబ్ధిపొందిన కుటుంబాల సంఖ్య ఎంత? ఇందుకోసం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత ?

వ్యవసాయ శాఖ మంత్రిగారు (శ్రీ ఎస్.నిరంజన్‌రెడ్డి):-

అ) అవునండీ. ఈ పథకం 2018, ఆగస్టు 14 తేదీ నుండి అమలులో వుంది.

ఆ) రైతు బీమా పథకం క్రింద, 18 నుంచి 59 సంవత్సరాల వయోవర్గంలోని, తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలు వున్న రైతులందరు నమోదు కావడానికి అర్హులుగా వుంటారు. ఒక సంవత్సర కాలపరిధి కోసం 2018, ఆగస్టు 14 వ తేదీ నుండి పథకం అమలు అవుతున్నది, 2 వ సంవత్సరం అంటే 2020 ,ఆగస్టు 13 వ తేదీ వరకు పథకాన్ని పునరుద్ధరించడం జరిగింది. మరణ కారణంతో నిమిత్తం లేకుండా అంటే సహజంగా లేదా ఏదేని ఇతర కారణాల వల్ల మరణిస్తే నమోదయిన మరణించిన రైతు కుటుంబీకులకు బీమా చేసిన రూ.5.00లక్షలను చెల్లించడమవుతున్నది.

ఇ) 2018-19 కాలంలో, బీమా మొత్తం అంటే రూ. 5.00 లక్షల చొప్పున మరణించిన రైతు నియమిత నామినీకి రూ 813.10 కోట్లను చెల్లించడం ద్వారా ఈ పథకం కింద ఇప్పటి వరకు 16,265 రైతు కుటుంబాలు లబ్ధిపొందాయి. ఇందుకు సంబంధించి ఖర్చు చేసిన నిధుల పరిమాణాన్ని (రూ.కోట్లలో) దిగువ పేర్కొన్నడమయింది.

2018-19 కాలంలో రూ. 710 .590 (ప్రీమియం +జిఎస్‌టి)

2019-20 కాలంలో రూ. 107 .794 (ప్రీమియం + జిఎస్‌టి)

శ్రీ ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్ర రైతాంగం మొత్తం మెచ్చే విధంగా రైతుబంధు పథకం పెట్టడం జరిగింది. రైతు చనిపోతే ఆ కుటుంబాల పిల్లలు అనాధలు కాకుండా ఒక తండ్రి లాగ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి రూ.5లక్షలు రైతు చనిపోయిన వారం పదిరోజుల లోపే బీమా అందించే విధంగా రైతు బీమా పథకం ప్రవేశ పెట్టడం జరిగింది. దేశానికే ఆదర్శంగా

నిలుస్తున్న గౌరవ ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ పథకం ఎంత గొప్పదంటే ఐక్యరాజ్య సమితిలో కూడా గుర్తింపు పొందింది. ప్రపంచవ్యాప్తంగా వినూత్నంగా 20 పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా గుర్తిస్తే అందులో మన రాష్ట్రానికి సంబంధించి రైతు బంధు, రైతు బీమా పథకాలను గుర్తించడమనేది తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం.

పెద్ద మనసుతో రైతాంగం పక్షాన గొప్పగా ఆలోచన చేసిన ముఖ్యమంత్రిగారికి రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరు సూటిగా ప్రశ్నను వేయమన్నారు. కానీ, కొద్దిగా డీవియేట్ అవుతున్నాను. ఈ పథకం ఆగస్టు 14, 2018లో మొదలైనప్పటికీ, ముఖ్యమంత్రిగారు ముందే ఆ పథకం గురించి చెప్పడం వల్ల ఎంత గొప్పగా ప్రజల మనస్సుల్లో నాటుకు పోయిందో ప్రాక్టికల్‌గా నాకు అనుభవం ఉన్నది. ఇదే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఆగస్టు 2, 2018 నాడు నా నియోజకవర్గంలోని దేవరకద్ర మండలంలోని ఓబుల పల్లి గ్రామంలో ఒక రైతు చనిపోతే రాత్రి 8.00గంటలకు నేను ఆ గ్రామానికి వెళ్లడం జరిగింది. దాదాపు వంద మంది రైతులు ఏడుస్తూ చనిపోయిన రైతు మంచిరైతు, కష్టపడే రైతు, కేసీఆర్ గారు అంటే విపరీతమైన ప్రేమ కలిగిఉండేవాడు, గద్వాల్‌కు కేసీఆర్‌గారు వస్తే ఆయన్ని చూడటానికి వెళ్లాడు. ఎక్కడా బయటకు పోకుండా పని చేసుకుంటూ బ్రతికేవాడు అని చెప్పారు. ఆగస్టు 15 తర్వాత చనిపోయి ఉంటే కనీసం రూ.5లక్షలు అయినా ఈ కుటుంబానికి వచ్చేవి కదా అన్న బాధ చాలా మందినోటి వెంట వినిపించింది. అంటే అంత గొప్పగా ఈ పథకం ప్రజల్లోకి వెళ్లింది. ముఖ్యమంత్రిగారు ప్రజల స్పందన ఏ విధంగా ఉందని నన్ను అడిగిన సందర్భంగా ఈ సంఘటనను చెప్పడం జరిగింది. వ్యవసాయ శాఖ సెక్రటరీ పార్థసారథిగారు కూడా ఆ రోజు అక్కడ ఉన్నారు.

ఇప్పటి వరకు మొత్తం ఎంత మంది రైతులు చనిపోయారు, ఎంత మందికి బీమా అందించారు. ఎల్.ఐ.సికి ప్రభుత్వం ఎంత ప్రీమియం కట్టిందనే వివరాలను మంత్రిగారు చెప్పాల్సిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఆగస్టు 15, 2018లో తర్వాత చాలా మందికి పాసు పుస్తకాలు వచ్చాయి. చాలా మంది అవగాహన లేక పాసుపుస్తకాలను అప్లై చేసుకోలేదు. నా నియోజకవర్గంలో అలా అవగాహన లేక నష్టపోయిన వారు ఉన్నారు. ఉంద్యాల గ్రామంలో బాలక్రిష్ణ, అస్మాపూర్ గ్రామంలో కుమ్మరి బుడ్డన అనే వ్యక్తులకు పాసుపుస్తకాలు ఉన్నప్పటికీ రైతుబంధు పథకం వారికి వర్తించడం లేదు. రెవెన్యూ మరియు అగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్‌తో వారం రోజులు స్పెషల్ డ్రైవ్ పెట్టి ప్రతి గ్రామంలో ఎన్ని కొత్త పాసుపుస్తకాలు వచ్చాయి, వచ్చిన వారందరికి కూడా రైతు బంధు పథకం వర్తిస్తుందా, లేదా అని వెరిఫై చేయాల్సిందిగా మంత్రిగారిని కోరుకుంటున్నాను. ప్రతి నియోజకవర్గానికి ఒకరో, ఇద్దరో మిస్ అయిన వారు ఉండి ఉంటారు. అలాంటి వారికి సి.ఎమ్ రిలీఫ్ ఫండ్ క్రింద ఆర్థిక సహాయాన్ని అందించాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని కోరుకుంటున్నాను.

శ్రీ బాల్కసుమన్:- అధ్యక్షా, దేశంలోని ఏ రాష్ట్రంలో లేనటువంటి పథకం రైతు బీమా పథకం. ఐక్యరాజ్య సమితి కూడా గొప్పగా కొనియాడబడినటువంటి పథకం. రైతాంగానికి చాలా పెద్దఎత్తున లాభదాయకంగా పరిణమిస్తున్న పరిస్థితులను మనం చూస్తున్నాము. రైతు కుటుంబాలకు అండగా, ఆసరాగా ఉండే పెద్ద దిక్కు చనిపోయినప్పుడు ఆ కుటుంబం రోడ్డు మీద పడకుండా వాళ్లకు ప్రభుత్వం అండంగా ఉండాలనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు స్వయంగా రైతు కాబట్టి వారు స్వయంగా ఆలోచించి రూపకల్పన చేసిన గొప్ప పథకం రైతు బీమా పథకం.

కొంత మంది రైతులకు పాసుపుస్తకాలు సకాలంలో అందక కొన్ని గ్యాప్స్ ఉన్నట్లుగా నియోజకవర్గాల్లో మా దృష్టికి వస్తున్నాయి. గౌరవ సభ్యులు వెంకటేశ్వర రెడ్డిగారు చెప్పినట్లుగా స్పెషల్ డ్రైవ్ లాంటిది కండక్ట్ చేసి ఎక్కడెక్కడ అయితే మిస్సింగ్ గ్యాప్స్ ఉన్నాయో వాటిని సరిచేయాలని, వాటిని ఎప్పటిలోపు సరిచేస్తారని మంత్రిగారు సభ ద్వారా తెలంగాణ రైతాంగానికి తెలియజేయాలని కోరుతున్నాను.

10.10 ఉ. **శ్రీ ఒడితెల సతీష్‌కుమార్**:- అధ్యక్షా, ఒక రైతు అనుకోని కారణాల వల్ల చనిపోతే, వారి కుటుంబం రోడ్డుపాలు కాకుండా, వారి కుటుంబానికి ప్రభుత్వం నేరుగా రూ.5 లక్షల బీమా ఇవ్వడం జరుగుతోంది. ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని తీసుకువచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమానికి సంబంధించి బాల్క సుమన్ గారు, ఆల్ల వెంకటేశ్వర్ రెడ్డి గార్లు కొన్ని అంశాలను ప్రస్తావించారు. నా నియోజకవర్గంలోని నవాబుపేట గ్రామంలో ఒక రైతు తన తండ్రి పేరు మీద ఉన్న పాస్‌బుక్‌ను మార్చుకోవడానికి ఎంఆర్‌ఓ ఆఫీస్‌కి వెళితే, ఆ పని జరగలేదు. ఆ బాధతో అతను చనిపోవడం జరిగింది. యావత్తు

గ్రామమంతా వచ్చి ఎంఆర్ఓ ఆఫీస్ మీద దాడి చేస్తే, నేను స్వయంగా వెళ్లి అక్కడ ఉన్న వారికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పిస్తానని చెప్పడం జరిగింది. ఆ విషయం కలెక్టర్ గారికి కూడా చెప్పడం జరిగింది. ఇప్పటికే ప్రీమియం కట్టిన తరువాత, మళ్లీ కొత్త ప్రీమియం కట్టలేము. అందువల్ల రైతులకు సహాయం చేయలేని పరిస్థితి ఈరోజు ఏర్పడింది. ఇటువంటి ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించవలసిన అవసరముంది. చనిపోయిన వ్యక్తి కూడా ఒక రైతే కాబట్టి వారి కుటుంబానికి సహాయం చేసే విషయంలో ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. పాస్‌బుక్‌ల మార్పిడి విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదురువుతున్న విషయాన్ని మనం ప్రతిరోజు వార్తా పత్రికల్లో చూస్తున్నాం. కాబట్టి గౌరవ మంత్రి గారు రైతులు ఎవరైనా చనిపోతే, వారి కుటుంబానికి అన్యాయం జరగకుండా చూడాలని కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొదెం వీరయ్య:- అధ్యక్షా, నా నియోజవర్గం భద్రాచలంలో ఎక్కువగా గిరిజన రైతులే ఉంటారు. అయితే ఇప్పటి వరకు రైతుబంధు పథకం క్రింద భద్రాచలంలో 26, దుమ్ముగూడెంలో 5678, చర్ల మండలంలో 4000, వెంకటాపూర్‌లో 5500, వాజేడు మండలంలో 3158 మంది రైతులు మాత్రమే లబ్ధి పొందారు. ఇంకా 18,551 మంది రైతులకుగాను దాదాపు రూ.28,17,89,601/-లు చెల్లించవలసి ఉంది. ఎప్పటిలోగా చెల్లిస్తారని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. ఎందుకంటే అక్కడ ఉన్న వారు గిరిజన రైతులు, పేదవారు కాబట్టి సకాలంలో వారికి రావలసిన డబ్బులను చెల్లించినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి, ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. వారందరు కూడా ఆ డబ్బులు తమ ఖాతాలో ఎప్పుడు పడతాయా అని ఎదురుచూస్తూ, బ్యాంకులు, ఏఇఓల చుట్టూ తిరుగుతున్నారు. కాబట్టి రైతుబంధు చెక్కును త్వరగా పంపిణీ చేసేటట్లు చూడాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ రమావత్ రవీంద్రకుమార్:- అధ్యక్షా, రైతు బీమా పథకాన్ని తెలంగాణ రాష్ట్ర రైతాంగమంతా చాలా గొప్పగా కొనియాడుతున్నారు. ఇందులో ప్రధానంగా గిరిజన రైతులకు సంబంధించి నా నియోజకవర్గంలో కొన్ని కేసులు వచ్చాయి. కొంతమంది అధికారులు గిరిజన రైతుల భాషని అర్థం చేసుకోలేక వారి పేర్లు తప్పుగా రాస్తున్నారు. దానివల్ల రైతు చనిపోయినప్పుడు రైతు బీమా చెల్లించే సమయంలో, ఆ రైతు పేరు తప్పుగా ఉండటం వల్ల ఇబ్బంది ఎదురవుతోంది. కాబట్టి వాటిని ఏ రకంగా సరిచేయగలుగుతాం? వాస్తవానికి రైతు చనిపోయాడు, పాస్‌బుక్‌లో ఒక పేరు ఉంటుంది, రేషన్ కార్డులోగాని, ఆధార్ కార్డులో గాని వేరే రకంగా పేర్లు ఉంటున్నాయి. కాబట్టి వాటిని సరిచేసి, ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం ఏ రకంగా ఆలోచన చేస్తున్నదో, చెప్పవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, రైతు బీమా పథకం ఒక నిరంతర ప్రక్రియ. రైతులు అనువంశికంగా గాని, ఖరీదు చేయడం, పరిష్కారాలు చేసుకోవడం ద్వారా గాని, వాటాల పంపిణీ ద్వారా గాని ఎప్పటికప్పుడు నూతనంగా భూమిపైన ఉండే హక్కులు మార్పు చెందుతుంటాయి. పట్టాదారు పాస్‌బుక్ వచ్చిన సందర్భంలో, ఆ మార్పులను వాటిలో నమోదు చేసుకోవడానికి వారికి అవకాశముంటుంది. ఎల్ఐసికి నమోదు చేసుకున్న రైతులు మాత్రమే దీనికి అర్హులవుతారు. ఎల్ఐసికి నమోదు చేసుకోవాలంటే పాస్‌బుక్ తప్పనిసరి. సిసిఎల్ఏ రికార్డ్స్ ప్రకారంగా మొదటి సంవత్సరంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన తరువాత నమోదు చేసుకున్న రైతుల సంఖ్య మొత్తం 31,25,000. అలాగే 2019-2020 సంవత్సరానికి 30 లక్షల మంది అర్హులైనారు. గత సంవత్సరం నమోదు చేసుకున్న వారిలో ఈ సంవత్సరం వచ్చేసరికి 59 సంవత్సరాలు నిండినట్లయితే, వారు అనర్హులవుతారు. అదేవిధంగా కొత్త వాళ్లు యాడ్ అవుతారు. ఇది నిరంతర ప్రక్రియ. రాష్ట్ర ప్రభుత్వం 30 లక్షల మంది అర్హులైనా, 31 లక్షల మంది రైతుల తరపున ఎల్ఐసి ప్రీమియం రూ.1071,79,00,000/-లు చెల్లించడం జరిగింది. అంటే దానికి సరిపడ ప్రీమియం చెల్లించాం. కారణం ఏమంటే, ఏడాది కాలంలో అదనంగా ఇంకొక లక్ష మంది నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది కాబట్టి వారికి కూడా ప్రయోజనం వర్తించేలా ఎల్ఐసికి ప్రీమియం చెల్లించడం జరుగుతున్నది.

ఇందాక గౌరవ శాసన సభ్యులు పొదెం వీరయ్య గారు రైతుబంధుకు సంబంధించిన అంశం గురించి మాట్లాడారు. కాని, ఈ ప్రశ్న రైతు బీమాకు సంబంధించింది. రైతుబంధుకు సంబంధించిన వివరాలు ఏమైనా కావాలనుకుంటే, వారు వేరే రూపంలో వచ్చేటట్లు తమరు అనుమతి ఇస్తే, దానికి మళ్లీ నేను విడిగా జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

అలాగే గౌరవ శాసన సభ్యులు బాల్క సుమన్ గారు, ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి గారు, సతీష్ కుమార్ గారు, రవీంద్ర కుమార్ గారు కొన్ని సూచనలు చేశారు. ఇప్పటికీ కొంతమందికి ఆ పథకం గురించి సరైన అవగాహన లేకపోవడమో, లేకపోతే వారి స్వస్థలాల్లో లేకపోవడమో, లేదా వలసలు వెళ్లడమో ఇతరత్రా కారణాల వల్ల నమోదు చేసుకోని రైతులు కొంతమంది ఉన్నారు. అటువంటి వారికి స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి ఎన్‌రోల్ చేస్తే బాగుంటుందన్నారు. ఈ సమావేశాలు ముగిసిన 23వ తేదీ నుంచి రెండు వారాల పాటు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపడతామని గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. వారి వారి నియోజకవర్గాల్లో వ్యవసాయ శాఖ ద్వారా నమోదు కాని రైతులందరికీ కూడా ఈ పథకం ద్వారా ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని మీ ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకు వస్తున్నాను.

తమరి అనుమతితో, దీనికి సంబంధించి రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. రైతు బీమాలో కవరైన మొత్తం రైతుల యొక్క పర్సంటేజ్‌ని తీసుకుంటే, మొత్తం కవరైన వాళ్లు 16,583 మంది. వారికి ఇప్పటి వరకు రూ.829,05,00,000/-ల బీమా చెల్లింపులు జరిగాయి. ఇందులో 91 శాతం సన్న, చిన్నకారు రైతులే ఉండటం గమనార్హం. అయితే ఏ సన్నకారు, చిన్నకారు రైతులకు లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం ఆశించిందో, పరిపూర్ణంగా, నిండుగా వారి యొక్క అవసరాలు తీర్చే విధంగా ఈ పథకం నూటికి నూరుపాళ్లు విజయవంతమైందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. 91 శాతం మంది రైతులలో, 51 శాతం బిసి రైతులు, 18 శాతం ఎస్సీ రైతులు, 14 శాతం ఎస్టీ రైతులు, ఒక శాతం మైనారిటీ, 16 శాతం ఇతరులు ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఇది సాదాసీదా పథకం కాదు. తమరు గతంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గణనీయమైన సేవలందించారు.

ఒకప్పుడు స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో 80 శాతానికి పైగా రైతులు వ్యవసాయమే జీవనాధారంగా నమ్ముకొని బ్రతికారు. ఈరోజుకి కూడా తెలంగాణ రాష్ట్రంలో భారతదేశ సగటులో 60 శాతం మంది ప్రజలు వ్యవసాయాన్నే జీవనాధారంగా చేసుకుని, దాని అనుబంధ వృత్తులలో వారు జీవిస్తున్నారు. ప్రపంచపు అనుభవాలు తీసుకుంటే, చిన్న చిన్న దేశాలలో తక్కువ వనరులు ఉండి, భౌగోళిక వాతావరణ పరిస్థితులు అనుకూలించని దేశాలలో కూడా పెనుమార్పులు సంభవించాయి. ఇంత సువిశాలమైన, ఇన్ని సహజ వనరులు ఉన్న, ఇంత మానవశక్తి ఉండి వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్న దేశంలో, రైతే దేశానికి వెన్నెముక అని, రైతు లేనిదే దేశం లేదని అనేక నినాదాలు పుట్టుకు వచ్చాయి. ఈ తరుణంలో, రైతు కేంద్రంగా, రైతు లాభ పడేటట్లు 73 సంవత్సరాల కాలంలో ఈ దేశాన్ని పరిపాలించిన పరిపాలకులు రైతు కేంద్రంగా ఒక దార్శనిక దృక్పథంతో భావి తరాలకు మేలు జరిగేటట్లు, ఒక బలమైన పునాది వేసే విధంగా ఎందుకు ఆలోచన చేయలేకపోయారనేది ఒక ప్రశ్నగా మిగిలిపోతుంది.

10.20 ఉ. ఇది కేవలం తెలంగాణ రైతులకు ఆర్థిక లబ్ధి చేకూర్చే అంశం మాత్రమే కాదు, ఒక వ్యవస్థకు జీవనాడిగా పట్టుకొమ్మగా ఉండేటువంటి ఒక వృత్తి, ఒక జీవనం, ఒక సంస్కృతి, జీవన అలవాట్లను నిలబెట్టడానికి ఆలోచన చేయడమనేది గొప్ప విషయం. కాబట్టి రైతు బీమా, రైతు బంధు పథకాల వెనుక ఉండే తాత్వికచింతన అనేది భారతదేశంలోనే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి రూపంలో తెరమీద వచ్చిన అమోఘమైన పథకాలు అవి. పాలకులు ఉంటారు. నాయకులు ఉంటారు. తాత్వికులు ఉంటారు. కానీ రాష్ట్రాలకు ప్రజలకు దారి చూపే వారు దార్శనికులు. కాబట్టి పరిపాలనలో దార్శనికత ఉన్న నాయకులు ఉంటే ప్రజలకు పది కాలాలపాటు అవసరం ఉండే పనులు చేయగలరు. అది ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి రూపంలో దార్శనిక పరిపాలన జరుగుతుంది అనడానికి రైతు బీమా, రైతు బంధు పథకాలు ఒక మచ్చుతునక.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారూ, ప్లీజ్ కంటిన్యూ.

శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, పురాణాల ప్రకారం సీతమ్మ వారికి ఓపిక ఎక్కువ. మా సోదరి సీతమ్మగారు కూడా ఓపికగా, సహనంగా ఉంటే జవాబులన్నీ వస్తాయని మనవి చేస్తున్నాను. జరుగుతున్నా, జరిగే, జరగాల్సిన మంచి గురించి అభినందపూర్వకమైన సహృదయంతో మనమందరం సహకరించుకుంటే అన్నదాతలకు మనమందరం కలిసి మేలు చేసినట్లవుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మీరు ప్రస్తావించే అంశాన్ని సాక్షాత్తు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారే స్వయంగా ప్రస్తావించి పోడు భూముల్లో సేద్యం చేసే వారికి కూడా రైతు బీమా, రైతు బంధు

పథకాలు వర్తింప చేయడానికి మార్గదర్శకాలు తయారు చేయమని ఆదేశించడం జరిగింది. ఆ విషయం ప్రోగ్రెస్‌లో ఉందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- గౌరవ మంత్రిగారూ, ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం కాబట్టి రెండు నిమిషాలు తమరి విలువైన సమయాన్ని అర్థిస్తున్నాను. విద్యుత్తు, ఇతర వ్యవసాయ అనుబంధ రాయితీలు ఇవ్వడమనేది, ఆయా రాష్ట్రాల్లో ఉన్న అనుకూలతలను బట్టి చేసుకుంటున్నారు. ఇటీవల మన రాష్ట్ర సీడ్ వ్యవస్థను అధ్యయనం చేయడానికి వచ్చిన ఉత్తరప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రిగారితో మాట్లాడే సందర్భంలో మాట్లాడి కనుగొన్న విషయాలు ఏమంటే... అప్పర్ గంగా, లోయర్ గంగా అవసరం లేకుండా కాలువలతో సేద్యం అయ్యే ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అప్‌ల్యాండ్ ప్రాంతాల్లో కేవలం అయిదు లక్షల పంపు మోటార్లు మాత్రమే ఉన్నాయి. 36లక్షల డీజిల్ పంపుసెట్లు ఉత్తరప్రదేశ్‌లో నడుస్తున్నాయి. కానీ మన తెలంగాణ రాష్ట్రంలో 24వేల పంపుసెట్లు కొన్ని దశాబ్దాలుగా తెలంగాణ రైతాంగం వాడుతున్న వాటికి వేలాది కోట్ల రూపాయలు రాయితీ ఇచ్చి వ్యవసాయాన్ని ముందు వరుసలో నిలబెట్టింది తెలంగాణ ప్రభుత్వం. ఈ రోజు ప్రపంచంలో అగ్రగామి రాజ్యంగా పేరుపొందిన అమెరికా కూడా వ్యవసాయదారుడికి, రైతాంగానికి ఉచిత కరెంటు అమలు చేయడం లేదు. అలాంటిది భారతదేశంలో 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్తును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. అందువల్ల రైతు సానుకూల, అనుకూల విధానాల్లో గానీ, నిర్ణయాల్లో గానీ తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం ఉన్న ఈ దశను, స్థితిని మనసారా మనమందరం అభినందించి, ఇంకా ముందుకు పురోగమించడానికి ఏం చేస్తే బాగుంటుందో రాబోయే సందర్భాల్లో మీ మీ పరిస్థితులను బట్టి సలహాలు, సూచనలు చేస్తే వ్యవసాయ శాఖ వాటిని స్వీకరించడానికి సన్నద్ధంగా ఉందని తమరి ద్వారా వారికి తెలియజేస్తూ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

ప్రశ్న నెం. 10 (12)

శ్రీమతి అజ్మీరా రేఖ, శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి, శ్రీమతి గొంగిడి సునీత:- హోం శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలో ప్రస్తుతం పనిచేస్తున్న 'షీ' బృందాలెన్ని;

J. 130-2

(ఆ) అట్టి బృందాల ఏర్పాటు తర్వాత నమోదైన కేసులెన్ని ;

(ఇ) కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లా కేంద్రాలలో 'షీ' బృందాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

(ఈ) అయినచో, ఆ వివరములెవ్వి?

గౌరవ హోం శాఖ మంత్రి (శ్రీ మహ్మద్ మహమూద్ అలీ) :- (ఎ) హైదరాబాదులో 100 మరియు సైబరాబాదులో 60 'షీ' బృందాలను ఏర్పాటు చేయడమైనది. ప్రతి జిల్లా కమీషనరేటులో, జిల్లా కమీషనరేటు పరిమాణం ఆధారంగా 2-6 బృందాలు ఉన్నాయి.

(బి) మొత్తం 8,055 కేసులను నమోదు చేయడమయింది (2,554 ఎఫ్ఐఆర్ కేసులు 5,501 చిన్న కేసులు)

(సి) తెలంగాణలో కొత్తగా ఏర్పడిన జిల్లా కేంద్రాలలో ఇప్పటికే 'షీ' బృందాలను ఏర్పాటు చేయడమయింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో 'షీ' బృందాలు, పనిచేస్తున్నాయి.

(డి) 2014, అక్టోబరులో 'షీ' బృందాలను మొదట హైదరాబాదు నగంలో ఏర్పాటు చేయడమయింది. ఆ తర్వాత, 2014 డిసెంబరులో షీ బృందాల కార్యక్రమాన్ని సైబరాబాదుకు విస్తరింపజేయడమయింది. నగరంలో 'షీ' బృందాలు విజయం సాధించిన తర్వాత, 2015 ఏప్రిల్‌లో తెలంగాణ రాష్ట్రమంతటా ఈ కార్యక్రమాన్ని విస్తరింపజేయడమయింది.

శ్రీమతి అజ్మీరారేఖ :- అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు 'షీ' బృందాలను ఏర్పాటు చేయడం చాలా సంతోషం. 'షీ' బృందాలను ఏర్పాటు చేసినప్పటికీ మహిళల మీద అక్కడక్కడా అత్యాచారాలు జరుగుతున్నాయి. టీవీల్లో, పేపర్లో చూస్తే నవమాసాల పాపల నుంచి వయస్సుతో సంబంధం లేకుండా చాలా కేసులు నమోదవుతున్నాయి. అలాంటి ఘటనలు జరగకుండా 'షీ' బృందాలు కఠినమైన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా? జిల్లా కేంద్రాల్లో 'షీ' బృందాలు ఏర్పాటు చేయడమైనదని గౌరవ మంత్రిగారు చెప్పారు. అలాగే

నియోజకవర్గ హెడ్‌క్వార్టర్స్‌లో మహిళా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తే బాగుంటుందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి గొంగిడి సునీత:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఇప్పటివరకు 8,055 కేసులు నమోదైనట్లు చెప్పారు. వాటిలో 2,554 ఎఫ్ఐఆర్ నమోదైనవని, మిగతా వాటిని చిన్న కేసులుగా గుర్తించినట్లు చెప్పారు. ఏదేమైనప్పటికీ తీవ్రత చాలా స్పష్టంగా కనబడుతుంది. కేసులు నమోదైన నిందితులకు కౌన్సిలింగ్ ఇస్తున్నారా? కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ వారు అలాంటి పనులు పునరావృతం చేస్తున్నారా? చేస్తున్నట్లు గుర్తించినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని తమరి ద్వారా కోరుతున్నాను. అలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నప్పుడు నిర్భయ చట్టాన్ని ఉపయోగించి కేసులు నమోదు చేస్తున్నామా? నిర్భయ చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నామా? కేసు నమోదు చేసినప్పుడు వారి భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం ఉండబోతుందనే విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

10.30 ఉ.

جناب محمد محمود علی (JANAB MOHD. MAHMOOD ALI): اسپیکر صاحب! تلنگانہ کی تشکیل سے پہلے جب ہم متحدہ آندھراپردیش میں تھے تو تلنگانہ تحریک کے دوران لوگوں میں خاص طور پر تشویش تھی۔ اس وقت بہت سے لوگ بیان دیتے تھے کہ تلنگانہ بنے گا تو نظم وضبط اچھا نہیں رہے گا اور بہت سے مسائل پیدا ہوں گے۔ مگر ہمارے محترم سی ایم صاحب نے تلنگانہ بننے کے بعد محکمہ پولیس کو بہت زیادہ اہمیت دی۔ آج تلنگانہ کا محکمہ پولیس سارے ملک میں سرفہرست ہے۔ سابقہ میں شی ٹیمس نہیں تھے۔ ہمارے محترم سی ایم صاحب نے zero tolerance پالیسی اختیار کرتے ہوئے 24.10.2014 کو شی ٹیمس کا قیام عمل میں لایا اور ڈسمبر 2014 میں سائبر آباد میں اس کو وسعت دی گئی۔ اسی طرح یکم اپریل سے سارے تلنگانہ میں شی ٹیمس قائم کی گئیں۔ ہماری دونوں بہنوں سریمتی اجمیرا ریکھا میڈم اور سریمتی جی۔ سنیتھا میڈم نے کہا کہ ہمارے تلنگانہ میں شی ٹیمس کو مضبوط بنایا جانا چاہئے۔ شی ٹیمس کو دن بہ دن مضبوط بنایا جارہا ہے۔ آج شی ٹیمس ہر ضلع میں کام کررہے ہیں اور ان کے تحت کئی کیسس بک کئے گئے ہیں۔ اسی طرح اضلاع میں جہاں بھی ضرورت محسوس کی جارہی ہے، خواتین کے پولیس اسٹیشنس قائم کئے جارہے ہیں۔ اس مرتبہ 17,000 سے زیادہ نئے تقررات ہورہے ہیں جن میں 33% خواتین کا کوٹہ مقرر کیا گیا ہے۔ آج ہر پولیس اسٹیشن میں خواتین کا ہونا ضروری ہے۔ خواتین کے پولیس اسٹیشنس کے علاوہ جہاں پر بھی ہماری بہنیں جائیں گی، وہاں پر کام کرنے والی اگر خواتین ہوں، تو وہ ان بہنوں کی اچھی طرح خدمت کرسکتی ہیں۔ اسی وجہ سے سی ایم صاحب نے اس طرح کے پولیس اسٹیشنس کا قیام عمل میں لایا ہے۔ ہمارے پاس سارے تلنگانہ میں جملہ 331 شی ٹیمس کام کررہے ہیں۔ ان میں 1,655 اسٹاف کام کررہا ہے۔ اسی طرح جتنے کیسس بک کئے گئے ہیں، ان میں petty cases کی تعداد 5501 ہے، اور جو دوسرے مقدمات رجسٹرڈ کئے گئے وہ 2,544 ہیں۔ تلنگانہ بننے کے بعد 2014 میں جو رجسٹرڈ کئے گئے وہ 7 کیسس ہیں اور petty cases کی تعداد 47 ہے۔ 2015 میں 384 کیسس درج رجسٹرڈ کئے گئے اور petty cases کی تعداد 749 ہے۔ 2016 میں 345 کیسس رجسٹرڈ کئے گئے اور petty cases کی تعداد 1,137 ہے۔ 2017 میں 626 کیسس بک کئے گئے، اور petty cases کی تعداد 1,222 ہے۔ 2018 میں 771 کیسس رجسٹرڈ کئے گئے اور petty cases کی تعداد 1,351 ہے۔ اب 2019 میں 31.08.2019 تک 426 کیسس رجسٹرڈ کئے گئے، اور petty cases کی تعداد 995 ہے۔ میں ایک بات بتانا چاہتا ہوں کہ ہماری پولیس جو کیسس بک کرتی ہے، ان میں چھوٹے کیسوں میں کونسلنگ کی جاتی ہے۔ زیادہ سے زیادہ کونسلنگ کرکے انہیں سمجھایا جاتا ہے۔ کونسلنگ کرنے کے بعد بہت سے لوگوں میں ایک نیا رجحان پیدا ہوا ہے۔ جہاں پر بھی چھوٹے موٹے واقعات ہوتے ہیں، وہاں پر شی ٹیمس ہمیشہ بڑے چوکس رہتے ہیں۔ ان کے پاس instruments بھی ہوتے ہیں اور وہاں پر پوشیدہ کیمرے لگے ہوئے ہوتے ہیں۔ بس اسٹانڈس وغیرہ پر جہاں خواتین ہوتی ہیں، وہ وہاں پر نگاہ رکھے ہوئے ہوتے ہیں کہ کہیں پر کوئی شخص خواتین کو پریشان تو نہیں کررہا ہے۔ آج شی ٹیمس بہت اچھے طریقہ سے کام کررہے ہیں۔ جو لوگ ہماری بہنوں کے ساتھ مسلسل چھیڑ چھاڑ کرتے ہیں، ان کے لئے قانون بہت سخت ہے۔ شی ٹیمس کی جانب سے کونسلنگ کے علاوہ حیدرآباد اور وقار آباد میں بھروسہ سنٹرس بھی قائم کئے گئے ہیں۔ اس سلسلہ میں خاص طور سے 'ہاک آئی' کے نام سے ایک ایپ قائم کیا گیا ہے جو بہت اہم ہے۔ یہ ایک ایسا موبائل ایپلیکیشن ہے جس کو ڈاؤن لوڈ کیا جاتا ہے۔ کوئی خاتون اپنے گھر سے نکلتی ہے، سفر کرتی ہے، حیدرآباد کے کسی علاقہ سے ایرپورٹ جانا چاہتی ہے، وہ ایپ اگر اس کے پاس ڈاؤن لوڈ رہے گا تو صرف ایک بٹن کے دبانے پر پولیس اسٹیشن میں اس کی اطلاع پہنچ جائے گی اور اس گاڑی پر پولیس کی جانب سے نظر رکھی جائے گی۔ اگر وہ گاڑی ایرپورٹ کے بجائے کسی اور جگہ جاتی ہے تو پولیس کی جانب سے چوکسی اختیار کرتے ہوئے اس گاڑی کو روکا جاتا ہے اور اس کی تحقیق کی جاتی ہے۔ اسی طرح نربھئے ایکٹ کے بارے میں سنیتھا میڈم نے کہا۔ جو لوگ مسلسل جرم کرتے ہیں، ان کے خلاف بہت سخت قانون لاگو کیا جاتا ہے۔ پولیس کی جانب سے اس سلسلہ میں سختی برتی جارہی ہے۔ جو لوگ ہماری بہنوں کے ساتھ چھیڑ چھاڑ کرتے ہیں یا واٹس ایپ وغیرہ کے ذریعہ انہیں پریشان کرتے ہیں، اس پر حکومت سختی سے کارروائی کرتے ہوئے اسے کنٹرول کررہی ہے۔ یہاں کی شی ٹیمس کو دیکھ کر دوسری ریاستوں جیسے مہاراشٹرا، کیرالا، آندھراپردیش، جھارکھنڈ، گجرات، یوپی وغیرہ سے ٹیمس یہاں پر آکر سروے کررہے ہیں کیونکہ ہمارے پاس بہت اچھے طریقہ سے کام ہورہا ہے۔ حیدرآباد ایک ایسا شہر ہے کہ یہاں رات کے بارہ بجے بھی ہماری بہنیں اگر باہر نکلتی ہیں تو انہیں کسی قسم کا خوف نہیں ہوتا۔ اس کے برخلاف دوسری ریاستوں میں خواتین کے لئے بہت سے مسائل ہیں۔ ہمارے محترم سی ایم صاحب نے شی ٹیمس کو خاص طور سے ترقی دی ہے۔ یہ ٹیمس آئندہ بھی بہت اچھے طریقہ سے کام کریں گے۔ شکریہ۔

ప్రశ్న నెం. 7 (13)

సర్వశ్రీ బాల్క సుమన్, ఆళ్ల వెంకటేశ్వరరెడ్డి, బానోత్ శంకర్‌నాయక్: గౌరవనీయులైన వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) తెలంగాణ ఏర్పాటు సమయానికి రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ గోదాముల సంఖ్య ఎంత, సదరు గోదాముల మొత్తం సామర్థ్యం ఎంత;

ఆ) రాష్ట్రంలో గత 5 సంవత్సరాల కాలంలో నిర్మించిన గోదాముల సంఖ్య ఎంత, గోదాముల సామర్థ్యం ఎంత;

ఇ) సదరు గోదాముల నిర్మాణం కోసం ప్రభుత్వం ఖర్చు చేసిన నిధుల పరిమాణం ఎంత, ఆ వివరాలేమిటి?

వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి) :- అ) 176 గోదాములు – వాటి సామర్థ్యం 4,17,500 మెట్రిక్ టన్నులు

ఆ) మంజూరు చేసిన గోదాముల మొత్తం సంఖ్య.	– 345
నిర్మించిన గోదాముల సంఖ్య సామర్థ్యం	– 331 – 17,02,500 మెట్రిక్ టన్నుల
పురోగతిలో ఉన్న గోదాముల మొత్తం సంఖ్య సామర్థ్యం.	– 14 – 47,500 మెట్రిక్ టన్నుల
మొత్తం సామర్థ్యం :	17,50,000 మెట్రిక్ టన్నులు

ఇ)

మొత్తం మంజూరు	–	రూ .1024 .50 కోట్లు
నాబార్డ్ రుణం మంజూరి	–	రూ . 972 .70 కోట్లు .
రాష్ట్ర వాటా మంజూరి	–	రూ . 51 .71 కోట్లు .
ఇప్పటివరకు చేసిన వ్యయం	–	రూ . 183 .50 కోట్లు .
ఇంకనూ చేయవలసినవ్యయం	–	రూ . 183 .00 కోట్లు .
నాబార్డ్ విడుదల చేయవలసిన–మిగిలిన మొత్తం		రూ . 9.15 కోట్లు

శ్రీ బాల్కసుమన్:- అధ్యక్షా, రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్నటువంటి అనేక రైతు ప్రయోజన నిర్ణయాల వల్ల రాష్ట్రంలో వ్యవసాయం పండుగ అనే వాతావరణం కనిపిస్తోంది. ముఖ్యంగా రైతుకు రైతుబంధు పథకం క్రింద పెట్టుబడి సాయం, మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగుచేసుకోవడం కానీ, కాళేశ్వరం ప్రాజెక్టు ఫేజు–1, 2 ల ద్వారా 45 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వడం కానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి పాలక వర్గాలు వదలేసిన పెండింగు ప్రాజెక్టులు పూర్తి చేసి నీళ్లు ఇవ్వడం కానీ, కొత్తగా ఖమ్మం జిల్లాలో సీతారామసాగర్ ప్రాజెక్టు కానీ, నల్గొండ జిల్లాలో డిండి ప్రాజెక్టు, పాలమూరు జిల్లాలో పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, ఇలా అనేక రకాల మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను తీసుకురావడం వల్ల, రైతుకు 24 గంటలు ఉచిత కరెంటు ఇవ్వడం, ఈ కార్యక్రమాల పర్యవసానంగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున పంట దిగుబడి వచ్చే ఆస్కారం ఉంది కాబట్టి గౌరవ మంత్రిగారిని సూటిగా అడగదలుచుకున్నాను. మంత్రిగారు చెప్పిన దాని ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో కేవలం 176 గోదాములే ఉండేవి. మన గవర్నమెంటు వచ్చిన తర్వాత లాస్ట్ టెర్మ్‌లో 345 గోదాములను శాంక్షన్ చేసుకున్నాం. వాటిల్లో 331 పూర్తయితే మిగతావి పూర్తి అవుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం, మిషన్ కాకతీయలో బాగు చేసిన చెరువుల క్రింద పెద్ద ఎత్తున పంట దిగుబడి వచ్చే ఆస్కారం ఉంది కాబట్టి రాబోయే రోజుల్లో ఈ గోదాముల సంఖ్య పెంచే ఆస్కారం ఉందా? రెండు కోల్డ్ స్టోరేజ్‌లను ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏదైనా ఉందా? వీటికి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో ఈ సభ ద్వారా గౌరవ మంత్రిగారు రాష్ట్ర రైతాంగానికి తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆళ్ల వెంకటేశ్వరరెడ్డి:- తెలంగాణ రాక ముందు 176 గోదాముల సామర్థ్యం 4.17 లక్షల మెట్రిక్ టన్నులుంటే, రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ఐదు సంవత్సరాలలో దాన్ని 17.5 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడం చాలా గొప్ప విషయం. పోయిన టెర్మ్‌లో ప్రతి మండల్ హెడ్ క్వార్టర్‌లో గోదాములు కట్టుకున్నాం. అయితే కొత్తగా ఏర్పాటు చేస్తున్న మండలాలలో కూడా ఇటువంటి గోదాములను ఏర్పాటు చేసే అవకాశం ఉందా? మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పాలమూరు జిల్లాలో పెండింగులో ఉన్న ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, 7.5 లక్షల నుంచి 8 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీళ్లు ఇవ్వడం, లిఫ్ట్ ద్వారా 700 ల నుంచి 800 చెరువులను నింపుకోవడం జరిగింది. ఈ మూడు, నాలుగు సంవత్సరాలలో ఎంత ఆయకట్టు పెరిగిందో, ఎంత ప్రొడక్షన్ వచ్చిందో దానికి ఇప్పుడు కడుతున్న గోదాములు సరిపోతాయా? లేదా అన్నది మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు పదిహేను రోజుల క్రితం పాలమూరు జిల్లాకు వచ్చిన సందర్భంగా పాలమూరు–రంగారెడ్డి

ఎత్తిపోతల పథకాన్ని 12 నెలల్లో అంటే వచ్చే వానాకాలం నాటికి పూర్తి చేసి, పాలమూరు జిల్లాలో ప్రత్యేకంగా పది లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని టార్గెట్ పెట్టిపోయారు కనుక దాన్ని దృష్టిలో పెట్టుకొని, మనకు వచ్చే పంట ఎంత, గోదాముల సామర్థ్యాన్ని 4.17 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 17.5లక్షల మెట్రిక్ టన్నులకు పెంచినా ఇంకా రిక్వైర్‌మెంటు ఉంటుందని క్షేత్రస్థాయి నుంచి సమాచారం వస్తోంది. రాబోయే రోజుల్లో పూర్తవుతున్న ప్రాజెక్టులను దృష్టిలో పెట్టుకొని గోదాములు సామర్థ్యాన్ని ఇంకా పెంచుకునే అవకాశం ఉందా? ప్రత్యేకంగా కొత్త మండలాలలో గోదాముల నిర్మాణం చేపట్టే అవకశాం ఉందా?

ఇంకొక విషయం ఏమంటే, ఆల్‌రెడీ కట్టిన గోదాముల దగ్గర weigh bridges, compound walls, గోదాములకు పోయే రోడ్లు కానీ వీటికి సంబంధించి కొంచెం ఇబ్బంది ఉన్న మాట వాస్తవం. కాబట్టి ప్రతి గోదాముకి రోడ్డు, weigh bridge, compound wallను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

ఇంకొక విషయం ఏమంటే, ఆల్‌రెడీ కట్టిన గోదాముల దగ్గర weigh bridges, compound walls, గోదాములకు పోయే రోడ్లు కానీ వీటికి సంబంధించి కొంచెం ఇబ్బంది ఉన్న మాట వాస్తవం. కాబట్టి ప్రతి గోదాముకి రోడ్డు, weigh bridge, compound wallను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

10.40 ఉ. **శ్రీ బానోత్ శంకర్ నాయక్**:- అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చి 73 సంవత్సరాలు అయింది. గతంలో ఏ పాలకులు, ఏ ప్రభుత్వాలు మనకు అన్నం పెట్టే రైతు గురించి ఆలోచించలేదు. కానీ మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఆలోచించి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో, ప్రతి మండలంలో గోదాముల నిర్మాణాలు చేపట్టడం జరిగింది. ఇవే కాకుండా మన ప్రభుత్వం కొత్తగా నిర్మించిన ప్రాజెక్టుల వల్ల కూడా అధిక దిగుబడి వస్తున్నందున ఇంకా గోదాముల నిర్మాణాలు చేపట్టాల్సి ఉన్నది. గోదాములతోబాటు కోల్డ్ స్టోరేజీలు కూడా అవసరమున్నాయి. నా నియోజకవర్గంలో ఇంకా చాలా గోదాములు అవసరమున్నాయి. ప్రభుత్వానికి ఇంకా కొత్త గోదాముల నిర్మాణాలు చేపట్టే ఆలోచన ఏమైనా ఉన్నదా అని మీ ద్వారా అడుగుతున్నాను. మా మానుకోట, మహబూబాబాద్ జిల్లాలో రైతులు ఎక్కువగా ఉంటారు. 1939వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వాలు భూ ప్రక్షాళన చేశాయి. ఆ తరువాత ఏ పాలకులు, ఏ ప్రభుత్వాలు భూ ప్రక్షాళన చేయలేదు. మన ప్రియతమ నాయకులు కేసీఆర్ గారు ప్రజలందరూ బాగుండాలనే ఉద్ధేశంతో భూ ప్రక్షాళన చేయడం జరిగింది. నా నియోజకవర్గంలో పోడు భూముల సమస్య, పాస్ బుక్కుల సమస్య వంటివి ఉన్నాయి. కొంతమంది రైతులు అనుకోకుండా మరణించారు. ఇలాంటి వారికి భూమి ఉన్నప్పటికీ పాస్ బుక్కులు రాకపోవడం వలన ఆ కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి దయచేసి వెంటనే స్పెషల్ డ్రైవ్ పెట్టి పోడు భూముల సమస్య, కొత్త గోదాములు నిర్మాణాలు, కోల్డ్ స్టోరేజీలు నిర్మించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గంపా గోవర్ధన్:- అధ్యక్షా, కామారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్‌లో మండలానికొకటి చొప్పున 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములను మంజూరు చేశారు. కామారెడ్డి జిల్లా బైపాస్‌లో మార్కెట్ కమిటీని ఏర్పాటు చేయడం కోసం 15 ఎకరాల భూమిని కేటాయించి అందులో 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములను 3 కోట్ల రూపాయలతో పూర్తి చేయడం జరిగింది. కానీ 35 ఎకరాలు కొత్తగా ఏర్పడిన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆఫీసుకు ఇచ్చారు. నేను మంత్రిగారిని కోరేదేమిటంటే వెంటనే 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదామును ఎప్పటిలోగా మంజూరు చేస్తారని మీద్వారా అడుగుతున్నాను.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN, KARWAN CONSTITUENCY):

اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہ رہا ہوں کہ آج شہر حیدرآباد میں کئی بڑے بڑے مارکٹس ہیں اضلاع سے یہاں ترکاریاں آتی ہیں، لیکن شہر حیدرآباد میں ان کو رکھنے کے لئے مناسب گودام نہیں ہیں۔ آپ دیکھتے ہوں گے کہ کسان اپنے گاؤں سے ترکاری وغیرہ لے کر آتے ہیں لیکن مناسب گوداموں کے نہ ہونے کی وجہ سے بارش کے موقع پر ان کا نقصان ہو جاتا ہے۔ آج شہر حیدرآباد میں چاہے وہ ایل بی نگر کی مارکٹ ہو یا مالا کنٹہ، گڈی ملکاپور کی مارکٹ ہو یا پرانے شہر کے مارکٹس ہوں، یہاں شہر حیدرآباد میں ہر جگہ نئے گوداموں کے بنانے کی ضرورت ہے۔ یہ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہتا ہوں۔

శ్రీ నోముల నర్సింహ్మయ్య:- అధ్యక్షా, నిజంగా గోదాములు అనేవి రైతుకు మధ్య దళారీ దోపిడీ లేకుండా అరికట్టేవి. రైతు పండించిన పంటకు మార్కెట్ ధర లేనప్పుడు ప్రిజర్వ్ చేసుకోవడానికి గోదాములు ఉపయోగపడతాయి. మంత్రి గారికి మీద్వారా నా రిక్వెస్ట్ ఏమిటంటే ప్రస్తుతమున్న

పరిస్థితులలో కాటికొచ్చినవి, బీటుకొచ్చినవి మారిపోవురా, తప్పకుండా ఎంతకో అంతకు అమ్మాలని బీట్లకు వచ్చి అమ్ముకునే పరిస్థితి ఉన్నది. వ్యవసాయ అధికారులను కో ఆర్డినేట్ చేసి ఖచ్చితంగా రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేసుకోవడం కొరం కావలసిన గోదాములను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. చాలామంది రైతులు ఈ విషయంలో సరైన అవగాహన లేక మధ్య దళారీల దోపిడీకి గురవుతున్నారని మీద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు బాల్క సుమన్ గారు, ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి గారు, గంపా గోవర్ధన్ గారు, శంకర్ నాయక్ గారు, మజ్లిస్ ఎమ్మెల్యే గారు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా – రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక గోదాములను మంజూరు చేసేటప్పుడు మండలాల ప్రాతిపదికగా తీసుకోవడం జరిగింది. గోదాముల నిర్మాణాలు ప్రారంభించిన తరువాత కొత్త ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలో భాగంగా మండలాలు, జిల్లాల పునర్వ్యవస్థీకరణను చేపట్టి విజయవంతంగా పూర్తి చేసింది. ఆ విధంగా నూతనంగా వచ్చిన మండలాలకు సంబంధించి అంతకు ముందు ప్రారంభం కాని కొన్ని మండలాలు మొత్తం వెరసి 164 మండలాలలో ఆధునిక గోదామల నిర్మాణాలకు సంబంధించిన అంశం పెండింగులో ఉంది. ఈ మొత్తం 164 మండలాలలో ప్రభుత్వం గోదాముల నిర్మాణాలు చేపట్టడానికి సుముఖంగానే ఉన్నప్పటికీ స్థలాలు ముందు ఖరారు కావాల్సి ఉన్నందున సంబంధిత జిల్లా కలెక్టర్లకు స్థలాలను గుర్తించి ఖరారు చేయాలని ఇదివరకే లేఖలు పంపించడం జరిగింది. ఒకసారి ఆ స్థలాలు ఖరారై వస్తే ఆ వెనువెంటనే దశలవారీగా ఆ నిర్మాణాలన్నింటిని చేపడతాం. ఈ గోదాముల సామర్థ్యాన్ని మరింత విస్తరించుకోవడానికి అవకాశమున్నంత వరకు తప్పకుండా ప్రభుత్వం ముందు ఉంటుందని తెలియజేస్తూ, మరొక అంశాన్ని గౌరవ సభ్యులందరి దృష్టికి తమరి ద్వారా తీసుకెళ్లేదేమంటే మనం ఇతర రాష్ట్రాలలోని పరిస్థితులను ఒకసారి చూస్తే మహారాష్ట్రలో నిలువ సామర్థ్యం ఉన్న గోదాముల కెపాసిటీ 17 లక్షలా 60వేల మెట్రిక్ టన్నులు. హర్యానా రాష్ట్రం 19 లక్షల మెట్రిక్ టన్నులు. పంజాబ్ రాష్ట్రం మాత్రమే 53 లక్షలా 82వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లో 9 లక్షలా 55 వేల సామర్థ్యం ఉన్నది. మన తెలంగాణ రాష్ట్రంలో మార్కెటింగ్ శాఖ ద్వారా నాబార్డ్ ఆర్థిక సహాయంతో నిర్మాణం చేసిన గోదాముల కెపాసిటీ ప్రస్తుతానికి 17 లక్షలా 50 వేల మెట్రిక్ టన్నులు నూతనంగా వచ్చింది. పాతది 4 లక్షలా 17 వేలా 500 అంటే మొత్తం కలిపితే 21 లక్షల 67వేల పైచిలుకు మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్నట్లు ఉన్నది. ఇతర రాష్ట్రాలకు సంబంధించి నేను చెప్పింది అన్ని రకాల గోదాములు కలిపి ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ప్రైవేటుగా లీజుకు తీసుకున్న గోదాములను కూడా కలిపి 56 లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థ్యం కలిగి ఉన్నాయి. భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం గోదాముల నిలువ సామర్థ్యం కెపాసిటీలో మొదటిస్థానంలో ఉన్నది. అదే విధంగా తలపెట్టిన మిగతా 164 మండలాలలో వీటిని కూడా మనం నిర్మాణాలు పూర్తి చేసుకోగలిగితే మన భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని బేరీజు వేసుకుంటే మనకు ఎలాంటి ఇబ్బంది ఉండదనే విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

అదే విధంగా కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేయడానికి అవకాశమున్నదా అని అడిగారు. కోల్డ్ స్టోరేజీలకు సంబంధించి కూడా అధ్యయనం చేయిస్తున్నాం, నాబార్డ్ ఈ అధ్యయనాన్ని అప్రూవ్ చేయడంతోబాటు రాష్ట్ర ప్రభుత్వం దీని మీద ఒక నిర్ణయం తీసుకొని వీటిని టేకప్ చేస్తే బాగుంటుందనే ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా ఉన్నది. రాబోయే రోజులలో దీని గురించి ఒక విధానపరమైన ప్రకటన చేయడానికి అనువుగా ఉంటుందని నేను మనవిచేస్తున్నాను. రోడ్లు, కాంపౌండ్ వాల్స్‌కు సంబంధించిన వసతులు కూడా ఇప్పుడు ఉన్నటువంటి గోదాములకు ఏర్పాటు చేస్తే బాగుంటుందనే సూచనను గౌరవ సభ్యులు చెప్పారు. కొన్ని చోట్ల రోడ్లకు సంబంధించి చిన్న చిన్న వివాదాలు ఉన్నాయి. ఆ యాక్సెస్ పూర్తి కావడం కోసం స్థానికంగా ఉండే రెవెన్యూ అధికారులతో కో ఆర్డినేట్ చేసుకొని వాటిని పూర్తి చేసి నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్యతా క్రమంలో అన్ని గోదాములకు నిధులను దృష్టిలో పెట్టుకొని సంపూర్ణంగా రోడ్డు వసతి కల్పించే ప్రయత్నం చేస్తాము. రాష్ట్రంలో నూతన ఆయకట్టు వచ్చిన దరిమిలా ఇప్పుడు ఉన్న గోదాములు సరిపోతాయా అని సభ్యులు అడిగారు. ఇప్పటివరకు మనం తలపెట్టిన నిర్మాణాలను పూర్తిచేస్తే నూతనంగా వచ్చే ఆయకట్టుకు కూడా సరిపోతాయి. గోదాములలో ఉండే సరుకు సంవత్సరం మొత్తం నిల్వ ఉండకుండా కొంత కాలం తరువాత MSP ఆపరేషన్స్‌లో సివిల్ సప్లైస్ గానీ; మార్కెటింగ్ శాఖ గానీ ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరువాత డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లోకి వెళ్లడంతో గోదాములు ఖాళీ అవుతుంటాయి. సంవత్సరం పొడవునా గోదాములకు

వివిధ రకాల పంటలకు సంబంధించిన ధాన్యం నిల్వ వస్తుంటది, పోతుంటది. కాబట్టి ఇప్పుడుండే గోదాములు ఒక రకమైన విప్లవాత్మకమైన చర్య తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగానికి అనువైనదని తెలియజేస్తూ వీటి ద్వారా మనకు అదనంగా కలిసొచ్చిన లాభాలు ఏమిటంటే ధాన్యం ఏ రకంగానూ చెడిపోకుండా ఉండడానికి ఈ ఆధునిక గోదావములు తోడ్పడుతున్నాయి. ధాన్యం నిలువ చేసిన తరువాత అందులో తరుగు వచ్చే పరిస్థితి లేదు. అదే విధంగా లక్షలాది మంది ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ కార్మికులకు ఉపాధి లభిస్తున్నది. ప్రభుత్వ గోదాములు లేనప్పుడు ప్రైవేటు గోదాముల మీద అనివార్యంగా ఆధారపడే దుస్థితి ఉన్నప్పుడు ప్రైవేటు గోదాములు అందుబాటులో లేకపోతే MSP ఆపరేషన్స్‌లో కూడా ప్రభుత్వం ఒక అడుగు వెనక్కివేసేది. ఎక్కువ ధాన్యాన్ని ప్రొక్యూర్ చేస్తే ఆ ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేయాలనే ఆలోచనతో ప్రొక్యూర్‌మెంటు కూడా ఆలస్యం చేసేవారు. కానీ ఇప్పుడు ఆధునిక గోదాముల నిల్వ సామర్థ్యం పెంచుకోవడం వలన ప్రొక్యూర్‌మెంటు కూడా చాలా వేగంగా జరగడానికి దోహదపడుతున్నది.

10.50 ఉ. గోదాములు బహుళ ప్రయోజనం కలిగిస్తాయి. రెండు, మూడు సంవత్సరాల్లో పంట చేతికి వస్తుంది చూద్దాంలే అనే ఆలోచన లేకుండా, దప్పికైనప్పుడే బావి తవ్వడం అనే పద్ధతిలో కాకుండా ప్రభుత్వం ముందు చూపుతో, ముందస్తు ప్రణాళికతో గోడౌన్లను పూర్తి చేసింది. తెలంగాణ రాష్ట్రం యొక్క దార్శనిక ఆలోచనలకు ఈ ఆధునిక గోడౌన్ల నిర్మాణం చేపట్టడం కూడా ఒక అంశంగా మనం పరిగణించవలసి వస్తుందని తెలియజేస్తున్నాను. అలాగే కామారెడ్డిలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయం కోసం గౌరవ సభ్యులు అడగడం జరిగింది. ఈ విషయాన్ని వారు ఇప్పుడే ప్రస్తావించారు. ఈ అంశం ప్రశ్న రూపంలో రాలేదు. కాబట్టి, దానికి సంబంధించిన సమాచారాన్ని నేను సేకరించి, స్పీకర్ గారి అనుమతితో గౌరవ సభ్యులకు పూర్తి సమాచారాన్ని అందజేస్తాను. గౌరవ సభ్యులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. కామారెడ్డి జిల్లా కేంద్రం కాబట్టి, అక్కడ 100 శాతం గోదాములు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తాం.

ప్రశ్న నెం. 29 (14)

శ్రీమతి దన్సారి అనసూయ, శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలో అనేక డాక్టర్లు, ఫిజీషియన్లు, సర్జన్లు, పారా మెడికల్ పదవులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, గత అయిదు సంవత్సరాలలో ప్రభుత్వం భర్తీ చేసిన అట్టి ఖాళీ పదవుల సంఖ్య ఎంత ;

ఇ) మిగిలిన పదవులను భర్తీ చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్) :- అ) రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో 2017 డాక్టర్లు, ఫిజీషియన్లు, సర్జన్ల పదవులు, 7,647 పారా మెడికల్ సిబ్బంది పదవులు ఖాళీగా ఉన్నాయి.

ఆ) డాక్టర్ల పదవుల కోసం 2266 మంది అభ్యర్థులను ఎంపిక చేయగా, ఇప్పటివరకు 1,657 మంది చేరారు. 4,441 మంది పారా మెడికల్ స్టాఫ్ నర్సు పదవులను నోటిఫై చేయడమయింది. ఎంపిక తుది దశలో ఉంది. అయితే, గౌరవ హైకోర్టు ఎంపికను నిలిపివేసింది.

ఇ) ఆరోగ్య శాఖకు చెందిన అన్ని కేటగిరీ పదవుల రిక్రూట్‌మెంట్ కోసం 6-9-2018 తేదీన జి.ఓ.ఎంఎస్. నెం. 112 ద్వారా వైద్య, ఆరోగ్య సర్వీసుల రిక్రూట్‌మెంట్ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

శాశ్వత నియామకం జరిగే వరకు డాక్టర్ల ఖాళీ పదవులను తాత్కాలికంగా భర్తీ చేయడానికి ప్రభుత్వం డి.ఎమ్ – హెచ్.ఓ. లను అనుమతించింది.

శ్రీమతి డి. అనసూయ:- అధ్యక్షా, రాష్ట్రంలో అటవీ ప్రాంతం మొదలుకొని హైదరాబాద్ వరకు పెద్ద ఎత్తున ప్రజలు విష జ్వరాలతో డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులతో మంచానపడి రోగగ్రస్థమైన ఈ పరిస్థితులల్లో పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా ఆసుపత్రుల యొక్కసామర్థ్యాన్ని, బడ్జెట్‌ను కూడా పెంచాల్సినటువంటి పరిస్థితులల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినందుకే ఈరోజు ఎక్కడా చూసిన ప్రతి ఒక్క బెడ్‌మీద ఇద్దరు, ముగ్గురు పేషెంట్స్ ఉంటున్నారు. డెంగీతో కూడా పెద్ద ఎత్తున మరణాలు జరుగుతున్నటువంటి విషయాన్ని మంత్రిగారు ప్రస్తావించకపోవడం బాధాకరం.

వాస్తవానికి ఎక్కడైనా, ఎవరికైనా, పేద వారికి కావచ్చు, ధనికులకు కావచ్చు, చదువు వచ్చినా వారికి, రాకపోయిన వారికి కావచ్చు ఆరోగ్యానికి మించిన ఆస్తి ఇంకొకటి లేదు. మనకు

ఆరోగ్యమనేదే పెద్ద అస్సెట్. దానిని కాపాడవలసిన కనీస బాధ్యత ప్రభుత్వాల మీద ఉందనే విషయాన్ని మనం గుర్తు చేసుకోవాలి. ఎక్కడైతే ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారో, అక్కడే అభివృద్ధి బాగుంటుంది. ప్రజల యొక్క ఆర్థిక సామర్థ్యం బాగుంటుంది, ఆర్థిక మాంద్యాల నుండి కూడా బయటపడి ఉత్పత్తి శక్తులుగా మారగలుగుతారు. కానీ, ఆరోగ్య శాఖలో దాదాపు 9256 ఖాళీలున్నాయి. అవి ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో కావచ్చు, వైద్య విధాన పరిషత్తులో కావచ్చు, బోధనలో కావచ్చు, మరీ ఇతరత్రా వాటిలో కావచ్చు. ఇలాంటి ప్రాథమికమైనటువంటి అంశాన్ని ప్రభుత్వం ఆర్థిక మాద్యం పేరిట గత బడ్జెట్ కంటే కూడా ఈసారి బడ్జెట్‌లో ఇంకా నిధుల కోత పెట్టడం జరిగింది. కాబట్టి, ప్రతి ఒక్కరికీ ఆరోగ్యాన్ని ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సివిల్ సర్జన్, డెప్యూటీ సివిల్ సర్జన్ పోస్టులు ఖాళీలుగా ఉండి ఆసుపత్రులన్నీ కునారిల్లుతున్నాయి. మాలాంటి ఏజెన్సీ ప్రాంతాలైన ములుగు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసినప్పటికీ 50 పడకల సామర్థ్యానికి గల మెడిసిన్స్ మాత్రమే ఇస్తున్నారు. మారుతున్న జీవనశైలికి అనుగుణంగా, వస్తున్నటువంటి రోగాలకనుగుణంగా మెడికల్ సర్జికల్ బడ్జెట్ కూడా పెంచాలి. ముఖ్యంగా పాత భవనాల్లోనే వైద్య సేవలు అందుతున్నాయి, వాటిని కూడా నూతనంగా నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. మాదగ్గర గానీ, రాష్ట్ర వ్యాప్తంగా గానీ చూస్తే సివిల్ సర్జన్, డెప్యూటీ సివిల్ సర్జన్, నర్సింగ్ సూపరింటెండెండ్, హెడ్ నర్స్, స్టాఫ్ నర్స్ పోస్టుల లాంటివన్నీ ఖాళీలుగా ఉన్నటువంటి పరిస్థితులు కనబడుతున్నాయి. సీనియర్ డాక్టర్స్‌కి ప్రమోషన్స్ లేకపోవడం వల్ల మాలాంటి ప్రాంతాల్లో ఇలాంటి సివిల్ సర్జన్ సేవలను పొందలేకపోతున్నాం. 10 సివిల్ సర్జన్స్ పోస్టు మంజూరు అయితే, పదింటికి పది ఖాళీగా ఉన్నాయి. కాబట్టి, నేను ఒకటే చెబుతున్నాను. వాస్తవాలను ఎవరం కూడా దాచుకోవద్దు. వాస్తవాలను వాస్తవంగా గుర్తించినప్పుడు ఆ పరిస్థితులకు తగిన నిర్ణయాలను మనం చేపట్టగలుగుతాం, నివారణ చర్యలు కూడా తీసుకోగలుగుతాం. ఈమధ్య కాలంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక అభ్యర్థి కూడా మరణించిన సంఘటన మనం గమనించాం. గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ, కొన్ని పోస్టులు భర్తీ చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. కానీ, భర్తీ చేసినటువంటి డాక్టర్లు అక్కడికి రావడం లేదు. దానికిగల ప్రధాన కారణం ఏమిటంటే హైదరాబాద్ లాంటి పట్టణ కేంద్రాలలో పని చేస్తున్నటువంటి డాక్టర్లకు హెచ్‌ఆర్ఏ గానీ, ఇతరత్రా స్పెషల్ అలవెన్స్‌లను ఇవ్వడం జరుగుతుంది. అదే గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న వారికి అలవెన్సెస్ తగ్గించడం జరుగుతుంది. కానీ, అలా కాకుండా గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో సేవలందించే వారికి స్పెషల్ ఇంక్రిమెంట్స్ అందజేస్తే ఎక్కువ మంది డాక్టర్లు అటవీ ప్రాంతాల్లో పని చేయడానికి సానుకూలత చూపిస్తారని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా నూతన జిల్లాలు ఏర్పడిన సందర్భంగా జిల్లాల్లో ఉన్నటువంటి ఆసుపత్రులను 250 పడకల ఆసుపత్రులుగా మారుస్తామని అన్నారు. అటువంటి అంశాలపై ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపట్టిందా, అలాగే ఈ నాలుగైదు సంవత్సరాల్లో కొత్తగా ఏమైనా ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేశారా, అలాగే డెంగ్యూ మరణాలపై కూడా చర్చించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర గానీ, మా జిల్లాలోని బొగత గానీ, దేవాదుల ప్రాజెక్టు గానీ, లక్నవరం గానీ, గోదావరి గానీ, రామప్ప గానీ, పురాతనమైనటువంటి హేమాచల లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం గానీ వీటన్నింటి ప్రాంతాల్లోకి పర్యాటకులు పెద్దఎత్తున వస్తున్న క్రమంలో ఆ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఆసుపత్రులను బలోపేతం చేయాల్సిన అవసరముందని, వాటిపై కూడా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా తెలియజేయాలని కోరుతున్నాను.

Ultra Sound Machines, X-Ray Machines, ICUs and Operation Tables ఇవన్నీ కూడా ఆసుపత్రుల్లో లేనటువంటి పరిస్థితులున్నాయి. కాబట్టి, వాటన్నింటినీ ఏర్పాటు చేయాలని తెలియజేస్తున్నాను. ఉత్తర తెలంగాణలోని నాలుగు జిల్లాలకు ఎంజిఎం ఆసుపత్రి ప్రాణధానం చేస్తున్నటువంటి ఆసుపత్రి. దానిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మారుస్తామని ప్రభుత్వం తెలియజేసింది దానిపై చర్యలు తీసుకున్నారా? ఆ విషయం తెలియజేయాలని కోరుతున్నాను.

11.00 ఉ. ఇది ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశం కాబట్టి, ఎంతో బాధతో ఈ విషయం చెబుతున్నాను. అటవీ ప్రాంతంలో సబ్‌సెంటర్స్ ఏర్పాటు చేయాలి, ముప్పై పడకల ఆసుపత్రిని ములుగులో ఏర్పాటు చేయాలి. అదే విధంగా వంద పడకలతో మాతా, శిశువుల ఆసుపత్రిని ఏటూరునాగారంలో ఏర్పాటు చేయాలని, టూరిజం ప్రదేశాలలో ఖచ్చితంగా సబ్

సెంటర్లను ఏర్పాటు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ప్రజల ఆరోగ్య భద్రతను ప్రభుత్వం ప్రాధమిక బాధ్యతగా గుర్తించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి ఆరోగ్య పరిస్థితుల గురించి అందరికీ తెలుసు. రాష్ట్రం మొత్తం విషజ్వరాలతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. డెంగ్యూ జ్వరాలు నమోదవుతున్నాయి. భయంకరమైన స్వైన్ ఫ్లూ కేసులు కూడా అక్కడక్కడా నమోదవుతున్నట్లు వార్తలు చెబుతున్నాయి. ఏ ఊరిలో చూసినా జ్వరాలే. ఏ ఇంటిలో చూసినా జ్వరాలే. ఈ జ్వరాలు ఏ స్థాయికి పోయినాయంటే చివరకు ఆసుపత్రులలో ఒక్కొక్క బెడ్ మీద ముగ్గురు, నలుగురు పేషెంట్లను పడుకోబెట్టి, ట్రీట్‌మెంట్ చేసేటటువంటి పరిస్థితి ఈ రోజు మనం రాష్ట్రంలో చూస్తున్నాము. ఇది వాస్తవం. ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ రకంగా ఉంటే, మరొక్క పక్క ప్రైవేటు ఆసుపత్రులలో దీనిని అవకాశంగా చేసుకుని, ప్రజల నుండి భారీ ఎత్తున డబ్బు వసూలు చేయడానికి అవసరం లేకపోయినా కూడా టెస్టులు రాస్తూ, విపరీతంగా బిల్లులు వేసి, ప్రజలను పీడించడం మనం చూస్తున్నాము. ఇంతకుముందు వైద్య,ఆరోగ్య శాఖ మంత్రిగారు సమాధానం చెబుతూ 2407 డాక్టర్లు, 7647 సర్జన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయిని చెప్పారు. దాదాపు 9000 డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలుస్తున్నది. అందులో 1657 మంది మాత్రమే విధుల్లో చేరినట్లు చెబుతున్నారు. అంటే ఎనిమిది వేల మంది డాక్టర్ల వరకు ఈ రోజు ఆసుపత్రులలో మనకు అవసరం అన్న వాస్తవాన్ని వారి సమాధానం ద్వారా మనకు అర్థమవుతుంది. డాక్టర్ల పోస్టులు ఇంత పెద్ద మొత్తంలో ఖాళీగా ఉండే, అరకొరగా ఉండే ఆ కొద్దిమంది డాక్టర్లే ఇంత పెద్ద భారాన్ని మోస్తూ, వారు పడుతున్న శ్రమని నేను ప్రత్యక్షంగా ఆసుపత్రుల్లో చూశాను. హైదరాబాద్ లో ఉన్న నీలోఫర్ ఆసుపత్రిగాని, ఫీవర్ ఆసుపత్రిగాని, ఉస్మానియా ఆసుపత్రిగాని......

(అంతరాయం)

హరీష్‌రావు గారూ, రాష్ట్రం రోగాలతో బాధపడుతున్నది. తమరి ద్వారా వారికి చెబితే కనీసం బాగుచేస్తారని చెబుతున్నాను. పరిస్థితి బాగుపడటం కొరకు మేము సలహాలు చెబుతున్నాము.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- భట్టిగారు, తమరు సీనియర్ శాసన సభ్యులు. ప్రశ్న గురించి మాట్లాడండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, నేను జ్వరాల గురించి చెబుతున్నాను. ప్రజలు బాధపడుతున్న మాట వాస్తవమే. నేను సమస్యకి మూలం చెబుతున్నాను. సరే, హరీష్‌రావు గారికి రాష్ట్రంలో ఉన్న రోగాల గురించి మాట్లాడ్డం ఇష్టం లేకపోతే నేనేం చేయలేనుగాని, ఇది వాస్తవం. మంచిర్యాల ఆసుపత్రిలో నేను స్వయంగా చూశాను. ఒక్క బెడ్ మీద నలుగురు రోగులు పడుకుని ఉన్నారు. అలాగే కరీంనగర్ ఆసుపత్రిలో కూడా చూశాను. నలుగురు పడుకుని ఉన్నారు. పెద్దపల్లి ఆసుపత్రిలో కూడా ఇదే పరిస్థితి.

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ, మీకు అవకాశం ఇచ్చినప్పుడు, విశ్లేషణ లేకుండా మాట్లాడండి. మీరు అడగాల్సిన ప్రశ్న సూటిగా అడగండి. రేపు డిమాండ్స్‌లో వివరంగా మాట్లాడండి. You pose question to Minister. It is question hour Sir. Please conclude.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, నేను రోగాల గురించి మాట్లాడుతుంటే, మంత్రులు ఇంత బాధ్యతారహితంగా మాట్లాడుతుంటే నేనేం చేస్తాను? జిల్లా ఆసుపత్రి కేంద్రాలలో ఎక్స్‌రే మిషన్లు ....

శ్రీ టి. హరీష్‌రావు:- స్పీకర్ సార్, సమయం 11 గంటలవుతున్నది. ఇప్పుడు మూడవ ప్రశ్న నడుస్తున్నది. మిగతా సభ్యులకు చెందిన మరొక ఏడు ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. మేము భట్టిగారికి ఒకటే చెప్పదలచుకున్నాము. మీరు ఏమి అడిగినా చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. You can come in another form. షార్ట్ డిస్కషన్‌లో వస్తారా, 304లో వస్తారా, లేక వైద్య శాఖ పద్దు కూడా చర్చకు వస్తున్నది. మీరు ఎంతసేపు మాట్లాడతారో మాట్లాడండి, సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. క్వశ్చన్ అవర్ అనేది మెంబర్ యొక్క హక్కు. మొత్తం అన్ని ప్రశ్నలూ చర్చకు రావాలి. అందరు సభ్యులు తమతమ నియోజక వర్గాలకు చెందిన సమస్యలను ప్రశ్నల రూపంలో అడగడానికి సభకు వస్తారు. సమయం ఇంకా అరగంట మాత్రమే ఉంది. ఈ రోజు బడ్జెట్ మీద ముఖ్యమంత్రిగారి సమాధానం ఉంది. ఏది పడితే అది, అనవసర వ్యాఖ్యానాలు చేస్తే మేము కూడా దానికి బదులు చెప్పాల్సి వస్తుంది. అందువల్ల, వారు సూటిగా ప్రశ్న అడిగితే సమాధానం చెబుతాము. వివరంగా చర్చించాలనుకుంటే, షార్ట్ డిస్కషన్‌కి రండి, రెండుగంటలా, మూడుగంటలా, ప్రభుత్వం మాట్లాడ్డానికి

సిద్ధంగా ఉంది. క్వశ్చన్ అవర్‌ని క్వశ్చన్ అవర్‌గానే నడపాలి. వారు డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. గతంలో వారు సభను ఇలాగే నడిపారాండి? ఒక్కొక్క క్వశ్చన్ మీరే అరగంటసేపు మాట్లాడితే, మిగతా ప్రశ్నలు, మిగతా సభ్యులు ఏం కావాలి?

మిస్టర్ స్పీకర్:- త్వరగా ముగించండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్, ఆసుపత్రుల్లో ఎక్స్‌రే మిషన్లు, ఎమ్మారై, సి.టి స్కాన్లు జిల్లా ఆసుపత్రి కేంద్రాల్లో లేవు అన్న మాట మీ దృష్టికి వచ్చిందా? మేము చూసినంత వరకు చాలా చోట్ల లేవు. థియేటర్స్‌లో ఆపరేషన్లు చేసే పరిస్థితులు లేవు. దోమ తెరలు లేవు. వాటి గురించి మీరేమైనా దృష్టి పెడుతున్నారా? చాలా ఆసుపత్రుల్లో డ్రైనేజి వ్యవస్థ సరిగా లేకపోవడం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. అలాగే రోగులకు బెడ్స్ సరిపోవడం లేదు. వాటిని పెంచుతున్నారా? ఆరు సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీలకు శానిటేషన్ నిధులు ఇవ్వకపోవడం వలన అక్కడ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఆసుపత్రుల్లో శానిటేషన్ సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడం వలన, వాళ్లు కూడా మేము పనిచేయలేక పోతున్నామంటున్నారు. అక్కడ శానిటేషన్ సరిగా లేకపోవడం వలన, రోగులకు కూడా విపరీతమైన ఇబ్బందులు వస్తున్నాయి.

ప్యారా మెడికల్ స్టాఫ్ రిక్రూట్‌మెంటుకి సంబంధించి, అలాగే నర్సింగ్ స్టాఫ్‌ని, డాక్టర్స్‌ని, శానిటేషన్‌కి సంబంధించిన అంశాలను, బెడ్స్‌ని పెంచడం గురించి, ఎప్పటికల్లా మీరు ఏర్పాటు చేస్తారు? వైద్య,ఆరోగ్య శాఖ మంత్రిగారు వీటన్నిటి మీద దృష్టి సారించి, వెంటనే హెల్త్ ఎమర్జెన్సీ లాంటిది డిక్లేర్ చేసి, కాపాడతారా?

(అంతరాయం)

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN, NAMPALLY CONSTITUENCY):

محترم اسپیکر صاحب! آپ نے مجھے بولنے کا موقع دیا، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ میں راست سوال کروں گا کیونکہ یہاں اس سوال میں ڈاکٹرس کی قلت کا ذکر ہے۔ میں زیادہ تفصیل میں نہیں جاؤں گا بلکہ ڈیمانڈس میں تفصیل سے بات کروں گا۔ میں ایک ہی چیز کہنا چاہتا ہوں کہ حکومت نے تلنگانہ بننے کے بعد یہ کہا تھا کہ جتنے بھی سرکاری دواخانے ہیں، ہم ان کو upgrade کریں گے اور وہاں پر جو بھی خالی جائیدادیں ہیں ان کو پُر کریں گے۔ ہم نے حکومت کے اس فیصلہ کا خیر مقدم کیا۔ سابقہ حکومت آروگیا شری پر توجہ دے رہی تھی مگر موجودہ حکومت نے کے سی آر صاحب کی قیادت میں یہ کہا کہ جتنے سرکاری دواخانے ہیں ہم ان کو upgrade کریں گے۔ مگر آج ان کو upgrade کرنے کے لئے ہمیں ڈاکٹرس، اسٹاف اور مکمل انفراسٹرکچر کی ضرورت ہے۔ ڈاکٹرس کی قلت کی وجہ سے آج سرکاری دواخانوں میں لوگوں کو

J. 130-4

ہمیں ڈاکٹرس، اسٹاف اور مکمل انفراسٹرکچر کی ضرورت ہے۔ ڈاکٹرس کی قلت کی وجہ سے آج سرکاری دواخانوں میں لوگوں کو
بہت سی تکالیف کا سامنا کرنا پڑ رہا ہے۔ میں آپ سے یہ کہنا چاہتا ہوں کہ شہر حیدرآباد میں سب سے بڑے دواخانے عثمانیہ دواخانہ، گاندھی دواخانہ، نیلوفر دواخانہ، نمس دواخانہ، ایم این جے کینسر دواخانہ اور سروجنی دیوی آئی ہاسپٹل وغیرہ ہیں۔ ان کے علاوہ ایریا ہاسپٹلس بھی ہیں۔ ان سب دواخانوں میں خالی جائیدادوں کو پُر کرنے کی ضرورت ہے۔ ہم ڈیمانڈس میں تفصیل سے بات کریں گے، اس وقت آپ ہمیں تفصیل سے جواب دیجئے۔ شکریہ۔

11.10 ఉ. **శ్రీ దానం నాగేందర్**:- అధ్యక్షా, ఈరోజు వారు వేసిన ప్రశ్న ఏ విధంగా ఉందంటే, Whether it is a fact that large number of Doctors, Physicians, Surgeons and Para Medical posts are vacant in various Government Hospitals in the State? ప్రశ్న డీవియేట్ అవడం వలన మాకు మాట్లాడే అవకాశం రావడంలేదు. తమరు సబ్జెక్ట్ డీవియేట్ కాకుండా మాట్లాడమని చెప్పారు. కానీ, వారు మాట్లాడుతూ ప్రతి అంశాన్ని రాజకీయం చేయడం, పేపర్లో ఎక్కే ప్రయత్నం చేస్తే, Definitely, Government and Treasury Benches will object to it.

నేను సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు మొట్టమొదటిసారి మాట్లాడుతూ, సర్కార్ దవాఖానాలో పరిస్థితి బాగాలేదని చెప్పారు. నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు అనే పరిస్థితి ఉండేది. కానీ, ఈరోజు కార్పొరేట్ దవాఖానకు ధీటుగా సర్కార్ దవాఖానాలు పని చేస్తున్నాయి. డాక్టర్ల విషయంలో గౌరవ మంత్రిగారు సవివరంగా సమాధానం ఇచ్చారు. సుమారు 4401 ఖాళీలు ఉన్నాయని చెప్పారు. అవి ఎప్పటి వరకు భర్తీ చేస్తారు. ప్రస్తుతం ఎన్ని ఖాళీలు పూర్తయ్యాయి.

నేను ఆరోగ్యశాఖా మంత్రిగా ఉన్నప్పుడు ఖైరతాబాద్ నియోజకవర్గంలో సుమారు రూ.13కోట్లతో 50పడకల ఆసుపత్రిని నిర్మించడం జరిగింది. ఆ చుట్టుపక్కల స్లమ్స్‌లో ఉన్న సుమారు 30 నుండి 40వేల మంది రోగులు అక్కడికే వస్తారు. అకస్మాత్తుగా ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులు దూరంగా ఉండడం వల్ల అక్కడికి వెళ్లడం ఇబ్బందిగా ఉండడం వలన ఖైరతాబాద్‌లో ఆసుపత్రిని నిర్మించడం జరిగింది. అప్పట్లో ఇఎస్ఐ వాళ్లు నన్ను రిక్వెస్ట్ చేసి వాళ్లే టైం బీయింగ్ ఆ ఆసుపత్రిని నడిపిస్తున్నారు. ఇప్పటికీ వాళ్లే కంటిన్యూ చేస్తున్నారు. ఆ విధంగా కాకుండా ఆ ఆసుపత్రిని వైద్య శాఖ నిర్వహించి కంటిన్యూ చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా గౌరవ ముఖ్యమంత్రిగారు

ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణం కావాలనే సంకల్పంతో 12,289 పోస్టులను ఒకేసారి శాంక్షన్ చేయడం జరిగింది. 12,289 పోస్టుల్లో, 9381 పోస్టులను భర్తీ చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దీనిలో 2917 మంది డాక్టర్లు, 4268 నర్సులు, 2196 పారామెడికల్ సిబ్బందికి సంబంధించిన పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాము. కొంత మంది డాక్టర్లను భర్తీ చేయడం జరిగింది. మరి కొంత మంది డాక్టర్ల భర్తీ అంశం ప్రాసెస్‌లో ఉంది. మధ్యలో దాదాపు 27 కోర్టు కేసులు పడ్డాయి. ఆ కేసులన్నీ ఫుల్ బెంచ్‌కి రిఫర్ చేయబడ్డాయి. ఫుల్ బెంచ్ మరల కాన్‌స్టిట్యూట్ అవడానికి ఆస్కారముంది. త్వరలోనే ఆ కేసులన్నీ పరిష్కరింపబడి పూర్తి అవుతుందని ఎదురు చూస్తున్నాము. మిగిలిన 2,272 పోస్టులను భర్తీ చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు రిక్రూట్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది.

టి.ఎస్.పి.ఎస్.సి. ద్వారా చాలా రిక్రూట్‌మెంట్లు జరుగుతాయి. కాబట్టి, రిక్రూట్‌మెంట్ లేటయ్యే ఆస్కారముందనే ఉద్దేశంతో బోర్డు ద్వారా రిక్రూట్ చేసుకోమని చెప్పారు. ఇప్పటికే ప్రాసెస్ మొదలైంది. ఈలోపు డాక్టర్లు, పారామెడికల్ స్టాఫ్, నర్సింగ్ స్టాఫ్, శానిటేషన్ స్టాఫ్ ఎక్కడ అవసరం ఉన్నా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఆయా అవసరాలను బట్టి టెంపరరీ బేసిస్‌లో రిక్రూట్ చేసుకునే ఆదేశాలను ఇచ్చాము. దీనికి సంబంధించిన రెండు అంశాలను వారు లేవనెత్తారు. నిజమే ఇది గంభీరమైన అంశమే. రాష్ట్ర వ్యాప్తంగా వైరల్ ఫీవర్స్ కొనసాగుతుండడం వాస్తవమే.

వర్షాకాలం వచ్చిందంటే వైరల్ ఫీవర్స్ ఎంత సీరియస్‌గా అటాక్ చేస్తాయో మనందరికీ తెలుసు. వర్షాకాలమంతా రెండు, మూడు రోజులు తుప్పరవలె వర్షం పడడం వలన, సూర్యరశ్మి బయటకు రాకపోవడం వలన మెత్తటి వాతావరణం వలన డెంగ్యూ జ్వరాలు ప్రబలిన మాట వాస్తవమే. కానీ, ఇప్పుడున్న ఈ పరిస్థితుల్లో ప్రతిపక్షాలు గాని, నాయకులు గాని, ప్రభుత్వం గాని ప్రజలకు ధైర్యాన్ని కల్పించి మంచి వైద్య సేవలందించే సూచనలు, సలహాలు ఇవ్వాలి తప్ప ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే పద్ధతి మంచిది కాదనే విషయాన్ని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, నేను కూడా సూర్యపేట నుండి మొదలుకుని వరంగల్ పెద్దపల్లి వరకు 11 జిల్లాలు పర్యటించాను. అంతకు ముందు ఆదిలాబాద్ జిల్లా, నిజామాబాద్ జిల్లాలు కూడా పర్యటించాను. 99 శాతం పైబడి జ్వరాలన్నీ వైరల్ ఫీవర్లే. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరం వచ్చిన డెంగ్యు జ్వరాల్లో కొంత తీవ్రత తక్కువగా ఉందని డాక్టర్లు చెబుతున్నారు. 2017 సంవత్సరంలో వచ్చిన డెంగ్యు జ్వరాల తీవ్రత కంటే ప్రస్తుతం వచ్చిన డెంగ్యు జ్వరాల తీవ్రత కొంత తక్కువగా ఉంది. డెంగ్యు జ్వరాల బారిన పడిన రోగుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, తీవ్రత మాత్రం తక్కువగా ఉంది.

వైద్య శాఖలో సిబ్బంది తక్కువగా ఉన్నప్పటికీ, 100 పడకలు ఉంటే 200 నుండి 250 మంది రోగులు వచ్చినప్పటికీ, డాక్టర్లు, సిబ్బంది సెలవులను రద్దు చేసుకుని, మొట్టమొదటిసారి ఔట్ పేషెంట్ విధానాన్ని సాయంత్రం పూట ఏర్పాటు చేసుకుని ఫీవర్ ఆసుపత్రిలో 6 కౌంటర్లు ఉండగా వాటిని 24 కౌంటర్లుగా ఏర్పాటు చేసుకుని గాంధీ, ఉస్మానియా, వరంగల్ ఇంకా అనేక జిల్లాల్లోని కౌంటర్లను పెంచుకుని వైద్య సేవలను కొనసాగిస్తున్నాము.

ఒక్క హైదరాబాదు నగరంలో అర్బన్ హెల్త్ సెంటర్లకు తోడుగా 105 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయడం జరిగింది. 541 సెంటర్లలో ఆరోగ్య క్యాంపులు కూడా నిర్వహిస్తున్నాము. పబ్లిక్ హెల్త్ సెంటర్లలోని ఉన్న డాక్టర్లు సాయంత్రం పూట ఔట్ పేషెంట్ విధానాన్నే కాకుండా గ్రామాలకు వెళ్లే సమయంలో వారికి కొంత అవగాహన ఉంటుంది. కాబట్టి, వెంటనే సలహాలు, సూచనలు ఆస్కారముంటుంది. కాబట్టి, ఆయా కార్యక్రమాలను చేస్తున్నాము. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఈ పరిస్థితిని ఎదుర్కొన్నందుకు వారికి ఈ వేదిక ద్వారా నేను అభినందనలు తెలియజేస్తున్నాను. ఇంకొక నెల రోజుల పాటు ఈ పరిస్థితి కొనసాగే ఆస్కారముంది. ఈ నెల రోజుల్లో ఎక్కడా డాక్టర్లు, మందులు, సెలైన్ బాటిల్స్, అనాలసిస్ సెంటర్లలో కూడా కొరత లేకుండా పనులు కొనసాగుతున్నాయి.

సీతక్క గారి జిల్లాలోని ఆసుపత్రికి కూడా వెళ్లి వచ్చాను. అక్కడ 200 పడకల ఆసుపత్రి ఉంటే, ఆరోజు 65 మంది మాత్రమే రోగులు ఉన్నారు. ఖమ్మం టౌన్ మరియు మహబూబ్ నగర్ జిల్లాల్లో మాత్రమే ఇద్దరిద్దరు చొప్పున ఉన్నారు. ఇప్పుడున్న ఈ పరిస్థితుల్లో మా ఆసుపత్రుల్లో బెడ్లు లేవని, సిబ్బంది లేదని, మందులు లేవని ప్రైవేటు ఆసుపత్రులకు పంపలేము కదా! ప్రభుత్వం మీద ఉన్న విశ్వాసానికి నాంది ఈ కిక్కిరిసిపోయిన ఆసుపత్రులు.

ఒకవైపు విషజ్వరాలు వస్తున్న మాట వాస్తవమే. ప్రభుత్వం మీద నమ్మకంతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు

బెడ్లు లేకపోయినప్పటికీ కారిడార్లలో కింద బెడ్లు వేసి వైద్యం అందించే పద్ధతిని అభినందించాలి తప్ప దానిని డిస్కరేజ్ చేయవద్దని మనవి చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం రాక ముందు సభ్యులు భట్టి విక్రమార్క గారు అధికార పార్టీ కుర్చీలో కూర్చునప్పుడు సరిపోయిన డాక్టర్లు లేరని, మాకు మెడికల్ కాలేజి కావాలని మేము అడిగాము. తెలంగాణ ఉద్యమం పుణ్యమా అని రెండు మెడికల్ కాలేజీలు వచ్చాయి. కానీ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత నాలుగు మెడికల్ కాలేజీలు తెచ్చుకున్నాము.

11.20 ఉ. ఆరోగ్య రంగంలో ఎన్నడూ లేని పద్ధతుల్లో ఎంతో గొప్పగా మనిషి చుట్టూ, మనిషి జీవితం, ఆరోగ్యం చుట్టూ అల్లుకొని నిర్ణయాలు తీసుకున్న చరిత్ర తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే ఉన్నది. నాకు నేను చెప్పుకోవడం కాదు కేంద్ర ప్రభుత్వం చెప్పిన అంశాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. మేము పని చేయకుండా ఉంటే ఆసుపత్రులకు పెద్ద అవార్డులు ఏ విధంగా వచ్చాయి? ఎన్.హెచ్.ఎమ్ వారు ఏడు అంశాలలో క్రైటేరియా పెట్టి వాటిని ఫుల్ ఫిల్ చేస్తే అవార్డు ఇస్తామన్నారు. జిల్లా ఆసుపత్రుల అప్‌గ్రేడేషన్, పిహెచ్‌సిల గ్రేడింగ్, ఎన్‌సిడిసి స్క్రీనింగ్, నీతిఆయోగ్ రిమార్క్స్ ఇలా ఏడు అంశాలను ఫుల్‌ఫిల్ చేయడం ద్వారా ఎన్‌హెచ్ఎంలో 20శాతం ఎక్కువగా బడ్జెట్ అలకేషన్ అయింది తప్ప, కేంద్రప్రభుత్వం ఊరికే నిధులను ఇవ్వదు కదా.

మిషన్ ఇంద్రధనస్సులో 62శాతం ఉంటే 90శాతం సాధించినటువంటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. నీతిఆయోగ్ కేరళ, తమిళనాడు తర్వాత మూడవ ర్యాంకును తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓ.పి, ఐ.పి. పెరిగిన తీరు చూసి కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి గొప్ప ప్రశంసాపత్రాన్ని ప్రధానమంత్రిగారు అందజేశారు. గతంలో ఓ.పి. 3.35కోట్లు ఉంటే, ప్రస్తుతం 4.5కోట్లుగా ఉన్నది. ఐ.పి.లో 13.73లక్షలు ఉంటే ప్రస్తుతం 20.54లక్షలుగా నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉన్నది. I am proud to say that దేశంలో మొట్టమొదటిసారిగా టి.వి.వి.పి. క్రింద ఉన్న 74 ఆసుపత్రులు, గొప్ప ఆసుపత్రులుగా ఉన్న రాష్ట్రంగా దేశంలో ఏ రాష్ట్రాన్ని కీర్తించలేదు. ఆ కీర్తి తెలంగాణ రాష్ట్రానికే దక్కింది.

గతంలో డయాలసిస్ సెంటర్లు ఉన్నాయా? జిల్లా ఆసుపత్రుల్లో ఐ.సి.యులు ఉన్నాయా? బైలాక్యులర్ సెంటర్స్ మొదటిసారి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 10 ట్రామా కేర్ సెంటర్లు ఇన్‌స్టాల్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిగా promotive activity, preventive activity, curative activity దశలు వారీగా చేయడం జరుగుతున్నది. గతంలో 30శాతం కంటే ఎక్కువ డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరగలేదు. కేసీఆర్ కిట్ వచ్చిన తర్వాత జిల్లా హెడ్ క్వార్టర్లలో, గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుతం 65శాతం డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్నాయి. ఇనిస్టిట్యూషనల్ డెలివరీలు 96శాతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరంగా ప్రజలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడున్న విష జ్వరాల విషయంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని మేము కోరాము. గౌరవ ముఖ్యమంత్రిగారు వర్షాకాలం సీజన్ మొదలైన వెంటనే మాతోపాటు రెండు రోజులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మేము కూడా డిపార్ట్‌మెంట్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నాము. పంచాయితీరాజ్ శాఖతో, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖతో, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయ సమావేశాలను ఏర్పాటు చేసుకొని ప్రివెంటీవ్ మెజర్స్ తీసుకొని, క్యాంపులు నిర్వహించి మందులను సరఫరా చేయడం, సెలైన్ బాటిల్స్ సప్లై చేయడం వంటివి చేసి పేషెంట్లను ఆదుకోవాలని ఇప్పటికే అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నాము. రాబోయే నెల రోజుల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరంగా మా శాఖలతో కోఆర్డినేట్ చేసుకొని ప్రజలకు ఇబ్బంది కలగని పద్ధతుల్లో వైద్యం అందిస్తామని ప్రజలు ధైర్యంగా ఉండాలని ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

HON'BLE SPEAKER:- Hereafter, I will allow only single supplementary. Question 62. Minister for Health!

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంతరాయం చేయసాగారు)

ప్రశ్న నెం . 62 (11)

శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి, శ్రీమతి గొంగిడి సునీత, శ్రీమతి అజ్మీరా రేఖ:- గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ జేస్తారా :

అ) రాష్ట్రంలో గర్భిణీలు, పాలిచ్చే తల్లులు , శిశువుల సంక్షేమం కోసం ప్రభుత్వం కేసి ఆర్ కిట్ పథకాన్ని అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా ;

అ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత ప్రభుత్వ అవసరాలను తీర్చడానికి తీసుకుంటున్న చర్యలేమిటి ;

ఈ) అయితే, పెరుగుతున్న రోగుల అవసరాలను తీర్చడానికి తీసుకుంటున్న చర్యలేమిటి ;

ఉ) సదరు పథకం కోసం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత ; ఆ వివరాలేమిటి ?

వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్): - అ) అవునండీ.

వాయిదా	నగదు (డిబిటి)	రకం (కిట్)
మొదటి	రూ . 3000/-	-
రెండవ	రూ . 5000/- (ఆడపిల్ల కోసం)	రూ 2300 విలువ గల
	రూ . 4000/- (మగ పిల్లవాడు కోసం)	15 మాతా, శిశుసంబంధ వస్తువులతో కూడిన కేసిఆర్ కిట్
మూడవ	రూ . 2000/-	-
నాలుగవ	రూ .3000/-	-

ఆ) అవునండీ.

ప్రభుత్వ సంస్థాగత ప్రసవాల సంఖ్య పెరిగింది.

వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి .

2016-17 : 209130

2017-18 : 280823

2018-19 : 290001

2019-20 : 135284 (09-09-2018 తేదీ నాటికి)

ఇ) రూ 2846 .88 లక్షల వ్యయంతో 231 లేబర్ రూమ్‌లకు పునరుద్ధరించి స్థాయిని పెంచడమయింది .

ఈ) రూ. 236.00 కోట్ల బడ్జెటు వ్యయంతో 38 కొత్త ఎంసి హెచ్ క్రేంద్రాలను మంజూరు చేయడమయింది.

ఉ) హెచ్ ఆర్ ; 2017 జూన్ తర్వాత , ఓబిజి - 229 ,అనెస్థటిస్ట్- 208, పీడియాట్రీషియన్స్ 205,స్టాఫ్ నర్సులు - 1225 రిక్రూట్ చేసి నియమించడమయింది .

వరుస సంఖ్య	ఆర్థిక సంవత్సరం	మొత్తం (రూ .కోట్లలో)
1 .	2018-19	246 .36
2.	2018-19	273.84
3.	2019-20 (07-09-2019 తేదీనాటికి)	211.57
	మొత్తం :	731.77

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంతరాయం చేయసాగారు)

శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి:- అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టండి. మీరు మాట్లాడినంతసేపు మాట్లాడి మా ప్రశ్న వచ్చే సరికి అడ్డు చెబితే ఎట్లా? మీకు తగిన సమయం ఇచ్చారు కదా?

Mr. SPEAKER:- I have given sufficient time, please come in other form. I have given maximum time. Minister has also given proper reply, please kindly co-operate with the Chair. Please come in other form.

శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి:- అధ్యక్షా, వారిని వేరే ఫామ్‌లో రమ్మనండి. పద్దుల మీద మాట్లాడమనండి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేయించుకునే మహిళలకు ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా పుట్టిన బిడ్డకు మరియు తల్లికి కావల్సిన వస్తువులను ఉచితంగా ప్రభుత్వం అందజేసే పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా రూపొందించి ఆ పథకాన్ని పేదప్రజల కోసం ముఖ్యంగా కూలీ చేసుకునే ఆడబిడ్డలు ఎవరూ కూడా ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పథకానికి అనేక ప్రసంశలు రావడం జరిగింది. ముఖ్యంగా స్కాచ్ అవార్డు రావడం జరిగింది. ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడానికి కొన్ని లక్ష్యాలను ఎంచుకున్నది ఆ లక్ష్యాలను కూడా మనం సాధించ గలిగాము. గ్రామాల్లోని మహిళలు గర్భం దాల్చిన తర్వాత పనికి వెళ్లి ఇబ్బంది పడుతున్న సమయంలో వారికి ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా, వారు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఖర్చులను భరించలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు వారు ప్రభుత్వ

ఆసుపత్రులకు వచ్చే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు కేసీఆర్ కిట్‌ను ప్రవేశపెట్టి వాళ్లను ప్రోత్సహించడం జరిగింది.

ఏరియా ఆసుపత్రులలకు అనుకున్న దానికంటే ఎక్కువ మంది మహిళలు ప్రసవాల కోసం వస్తున్నారు కావున ఆసుపత్రుల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉన్నది. అందరూ జిల్లా ఏరియా ఆసుపత్రులకు వస్తున్నందున, పిహెచ్‌సి సెంటర్లను బలోపేతం చేయాలి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో డాక్టర్లను నియమించాలి. అలవెన్సులు తక్కువగా ఉండడం, హౌస్‌రెంట్ అలవెన్సులు లేకపోవడం వలన పిహెచ్‌సిల్లో, సిహెచ్‌సిల్లో పని చేయడానికి డాక్టర్లు సుముఖంగా లేరు. వాళ్లకు సరైన అలవెన్సులు ఇచ్చినట్లయితే తప్పకుండా పిహెచ్‌సి, సిహెచ్‌సిలల్లో పనిచేయగల్గుతారని నేను భావిస్తున్నాను. అలవెన్సులు పెంచి ఆసుపత్రుల యొక్క సామర్థ్యాన్ని పెంచాలి. ఎమ్‌సిహెచ్‌లను జిల్లాకు ఒకటి ఇవ్వడం జరిగింది. వాటిని త్వరగా నిర్మించాలి. మెదక్ జిల్లాలో 250 పడకల ఆసుపత్రిని కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆసుపత్రిని వెంటనే నిర్మించాలని కోరుతున్నాను.

11.30 ఉ. **శ్రీ ఈటల రాజేందర్**:- అధ్యక్షా, చాలా మందికి కేసీఆర్ కిట్ అంటే ఏదో 15 వస్తువులతో కూడిన కిట్ అనే భావన ఉన్నది. దీని వెనుక ఒక మానవత్వం, మానవీయకోణం దాగి ఉన్నది. గ్రామీణ ప్రాంతాలలో పేదరికంలో మగ్గిన కుటుంబాలలో రెక్కాడితేగాని డొక్కాడని ఆడపడుచులు గర్భం దాల్చిన తరువాత ఉన్నత కుటుంబాల స్త్రీల లాగా వారికి విశ్రాంతి దొరకదు. మంచి బలవర్ధక ఆహారం లభించదు. దేశంలో రక్తహీనతతో బాధపడే మహిళల సంఖ్య చాలా ఎక్కువ ఉందని అనేక సర్వే రిపోర్టులు చెప్పాయి. 72 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటికీ స్త్రీలు రక్తహీనతతో బాధపడే పరిస్థితులున్నాయి. గర్భం దాల్చిన స్త్రీలు 8నెలల కడుపుతో పనికి వెళ్లడం మంచిది కాదు. అటువంటి గర్భిణీ స్త్రీలకు పుట్టబోయే ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వాలనే గొప్ప ఆలోచనతో, మానవత్వంతో ఇవ్వాళ కేసీఆర్ కిట్ ప్రవేశపెట్టడం జరిగింది.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

గొడవ చేస్తే ఏమొస్తుంది? ప్రజల పట్ల సానుభూతి ఉంటే కూర్చోండి. నేను మాట్లాడుతున్నాను కదా. అధ్యక్షా, భట్టి గారు, మిగతా సభ్యులు చాలా సంవత్సరాలుగా ఎంఎల్ఏలుగా పనిచేశారు. అనేక సందర్భాలలో 8 నెలల గర్భవతి పత్తి ఏరడానికో, నాట్లు వేయడానికో లేదా కలుపు తీస్తానికో వెళ్లినప్పుడు అక్కడే ప్రసవించిన సందర్భాలున్నాయి. గర్భిణీ స్త్రీ రక్తహీనతతో బాధపడకూడదని దేశం మొత్తంలోనే ఎవరూ ఆలోచన చేయని పద్ధతుల్లో అంగన్‌వాడి కేంద్రాలలో ఒక నెలకు 15 గుడ్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈరోజు దానిని రెట్టింపు చేసి 30 గుడ్లు, ఒక గ్లాసు పాలు, ఫుల్ భోజనం పెట్టి, గర్భిణీ స్త్రీలకు మంచి ప్రొటీన్, ఎనర్జీ ఫుడ్ ఇచ్చినటువంటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. అలాగే గర్భం దాల్చిన స్త్రీల కొరకు 102, 104 వాహనాలు రిజిష్టర్ చేసుకున్న వెంటనే వారి ఇళ్లకు వెళ్లి సేవలు అందించడమే కాకుండా, వారికి మంచి సపోర్ట్ ఫుడ్ ఇవ్వడం జరుగుతోంది. అలాగే ఆడపిల్ల పుడితే రూ.13,000/-లు, మగబిడ్డ పుడితే రూ.12,000/-లు డబ్బు రూపంలో ఇచ్చి, వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్న రాష్ట్రం తెలంగాణ అవునా, కాదా? అని నేను అడుగుతున్నాను. ఈనాడు తెలంగాణ ఆడపడుచు గౌరవప్రదంగా బ్రతికే పరిస్థితికి వచ్చింది.

గతంలో IMR (Infant Mortality Rate) 39 ఉండేది, ఈరోజు 29కి వచ్చింది. MMR (Maternal Mortality Rate) 92 ఉంటే, ఈరోజు 65కి వచ్చింది. గతంలో ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీస్ 90 శాతం కూడా లేకుండేది. ఈరోజు 97 శాతానికి పెరిగాయి. ప్రభుత్వ ఆసుపత్రులలో కెసిఆర్ కిట్ ప్రవేశపెట్టిన తరువాత 35 శాతం ఉన్న ప్రసవాలు, 65 శాతానికి పెరిగాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంత గొప్పగా స్పందించిందో గ్రామీణ ప్రాంతాలలోని ఆడబిడ్డలకు తెలుసు. కాబట్టి అటువంటి విషయంలో వారు సపోర్ట్ ఇవ్వాలి తప్ప, డిస్టర్బ్ చేయవద్దని నేను మనవి చేస్తున్నాను. ఇలాంటి గొప్ప పథకాలు ప్రజల కళ్ల ముందు కనబడి, వారి అనుభవంలోకి వచ్చాయి కాబట్టే టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారు. ఆ విషయం గౌరవ సభ్యులు మరిచిపోవద్దని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

MR. SPEAKER:- The remaining questions are postponed. Now, the Question Hour is over.

వాయిదా ప్రతిపాదన

మిస్టర్ స్పీకర్:- రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో ఉద్యోగాల భర్తీ, ఉపాధి కల్పన మరియు నిరుద్యోగ భృతి మొదలగు సమస్యలపై చర్చించాలని కోరుతూ గౌరవనీయులు శ్రీ భట్టి విక్రమార్క గారితోపాటు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

J.130-5

Now, the House is adjourned for Tea Break.

(Then the House adjourned at 11:35 a.m.
11.40 ఉ. for tea break.)

(THE HOUSE RE-ASSEMBLED AT 11.48 A.M.,)

(THE HON'BLE SPEAKER IN THE CHAIR)

MR.SPEAKER:- Now, we will take up the Government Motions. I request the Minister for Legislative Affairs to move the Motion.

SRI T. HARISH RAO (SIDDIPET):- (Deputizing the Minister for Legislative Affairs): Speaker Sir, on behalf of the Minister for Legislative Affairs, Roads & Buildings, and Housing, I beg to move:

"That the Members of this House do proceed to elect 9 Members from amongst the Members as Members of the Committee on Public Accounts for the year 2019-2020, in the manner required under Rule 250 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly."

"That the Members of this House do proceed to elect 9 Members from amongst the Members as Members of the Committee on Estimates for the year 2019-2020, in the manner required under Rule 252 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly."

"That the Members of this House do proceed to elect 9 Members from amongst the Members as Members of the Committee on Public Undertakings for the year 2019-2020, in the manner required under Rule 255 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly."

SRI T. HARISH RAO:- (Deputizing the Minister for Transport): Speaker Sir, on behalf of the Minister for Transport, I beg to move:

"That the Members of this House do proceed to elect one Member from amongst its Members in the manner required under the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly to serve on the Zonal Railway User's Consultative Committee (ZRUCC), Secunderabad for the years 2018-2020."

MR.SPEAKER:- Motions moved. The question is:

"That the Members of this House do proceed to elect 9 Members from amongst the Members as Members of the Committee on Public Accounts for the year 2019-2020, in the manner required under Rule 250 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly."

"That the Members of this House do proceed to elect 9 Members from amongst the Members as Members of the Committee on Estimates for the year 2019-2020, in the manner required under Rule 252 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly."

"That the Members of this House do proceed to elect 9 Members from amongst the Members as Members of the Committee on Public Undertakings for the year 2019-2020, in the manner required under Rule 255 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly."

"That the Members of this House do proceed to elect one Member from amongst its Members in the manner required under the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly to serve on the Zonal Railway User's Consultative Committee (ZRUCC), Secunderabad for the years 2018-2020."

(PAUSE)

The Government Motions were adopted nem con.

ANNOUNCEMENTS

MR. SPEAKER:- (1) In accordance with the practice for Conduct of Elections to the Committee on Public Accounts, Committee on Estimates, Committee on Public Undertakings for year 2019-2020 according to the principle of proportional representation by means of single transferable vote, I fix the following programme :

Last date for filing of nominations .....up to 3 P.M. on 16-09-2019.

Date of scrutiny of nominations ...... at 5 P.M., on 16-09-2019.

Last date for withdrawal of candidates ..... up to 3 P.M., on 17.09.19.

Date on which a poll shall, if necessary, be held between 10 A.M. - 1 P.M., on 18-09-19.

(2) In accordance with the practice for Conduct of Elections to the reconstituted Zonal Railway User's Consultative Committee (ZRUCC) of the South Central Railway, Secunderabad for the years 2018-2020 and in accordance with the principle of proportional representation by means

of single transferrable vote, I fix the following programme:

Last date for filing of nominations .... up to 3 pm on 16-09-2019.

Date of scrutiny of nominations ..... at 5 P.M., on 16-09-2019.

Last date for withdrawal of candidates.... up to 3 P.M., on 17.09.19.

Date on which a poll shall, if necessary, be held.... between 10 A.M.- 1.00 P.M., on 18-09-19.

MR.SPEAKER:- Now, General Discussion on Annual Financial Statement (Budget) for 2019-2020. I request Sri Sridhar Babu to proceed with the discussion.

2019-2020 సంవత్సరానికిగాను వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్)

11.50 ఉ. **శ్రీ డి.శ్రీధర్‌బాబు** (మంథని) :- అధ్యక్షా, బడ్జెటుపై జరుగుతున్న సాధారణ చర్చలో పాల్గొనడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇప్పుడే చీఫ్ విప్‌గారు, విప్ గారు వచ్చి, కాంగ్రెస్ పార్టీకి బడ్జెటుపై మాట్లాడడానికి ఈరోజు ఐదు నిమిషాల సమయం కేటాయించామని చెప్పారు. మేము నిన్నటి నుంచి కోరుతున్నాం. స్పీకర్ గారికి తెలియజేయమని సెక్రటరీ గారిని కోరాం. కానీ ఇప్పుడు సడెన్‌గా మాట్లాడమని అంటున్నారు, సంతోషం. మా లెజిస్లేచర్ పార్టీకి చెందిన నాయకులు భట్టి విక్రమార్క గారు నిన్న బడ్జెటుపై మాట్లాడుతూ ప్రధానమైన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు.

MR.SPEAKER:- Sridhar Babu garu, I request you to complete your speech within five minutes.

SRI D.SRIDHAR BABU:- If that is the case, I have to concise everything in a short manner. Whatever best I could, I will try to do. ప్రధానంగా నిన్న కూడా చెప్పడం జరిగింది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంలో మేము ప్రభుత్వాన్ని కోరాం. జిఎస్‌డిపి పెరుగుతున్న సందర్భంలో బడ్జెటు కేటాయింపులు ఇంకా ఎక్కువ శాతంలో పెరగాలని, దానికి సంబంధించిన అంచనాలు కూడా ఆవిధంగానే ఉండాలని కోరడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టలేదు, మన రాష్ట్ర బడ్జెట్ కేంద్ర ప్రభుత్వంతో ముడిపడి ఉంటుందని తెలియజేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెటును ప్రవేశపెట్టిన తర్వాత, మన రాష్ట్ర బడ్జెటు రూ.1.82 లక్షల కోట్ల నుంచి ఇంకా పెరుగుతుందని మేము ఆశించాం. ఫైనాన్స్ మినిస్టర్ గారు ఇక్కడే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టినపుడు ఆర్థికమాంద్యం ప్రస్తావన ఎక్కడా లేదు. మీరు కూడా ఓటాన్ అకౌంట్ బడ్జెటులో దాన్ని ప్రస్తావించలేదు. అయితే 15 నెలల నుంచీ ఆర్థిక మాంద్యంకు సంబంధించిన అంశాలు వినబడుతున్నాయని మీరు మొన్న ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి బడ్జెటులో చెప్పారు. ఏవిధంగా మీరు ఆ ఫిగర్ డిరైవ్ అయ్యారో మీరు మొన్న ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి బడ్జెటులో చెప్పలేకపోయారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ఎక్కడా కూడా ఆర్థికమాంద్యం గురించి మాట్లాడలేదు. ఆరు నెలల క్రితం మీరు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడుతున్నపుడు కూడా ఈ ఆర్థికమాంద్యం గురించి ప్రస్తావించలేదు. అయితే రాష్ట్ర పూర్తి స్థాయి బడ్జెటులో మీరు ప్రధానంగా ప్రస్తావిస్తున్న అంశం ఏమంటే 15 నెలల నుంచి ఆర్థికమాంద్యం సూచనలు కనబడుతున్నాయని. అందుకోసమే ఈ నిర్ణయాలు తీసుకోవలసి వచ్చిందని చెబుతున్న తరుణంలో, ఈ రాష్ట్ర ప్రజలకు ఒక స్పష్టత ఇవ్వవలసిన బాధ్యత ఆర్థిక మంత్రిగారిపై, ఈ ప్రభుత్వంపై ఉందని మనవి చేస్తున్నాను.

బడ్జెటులో వాహనాలకి సంబంధించి ముఖ్యమంత్రిగారు ప్రస్తావన చేయడం జరిగింది. ట్రాక్టర్స్‌కి సంబంధించిన అంశం కూడా ప్రస్తావించారు. ట్రాక్టర్ల కొనుగోళ్లు తక్కువ అయ్యాయి, 30 శాతం వరకు పూర్తిగా తగ్గిపోయాయని చెబుతున్నారు. I do not think that this is a parameter. It may be one of the parameters. వాహనాల అమ్మకాలు తగ్గిపోవడం, లేకపోతే ఆర్థికమాంద్యం ఉన్నట్లు ఒక స్పష్టతతో కూడిన అంశాన్ని రాష్ట్ర ప్రజలకు తెలియజేయడంలో నిజంగా ప్రభుత్వం విఫలమైందని చెబుతున్నాను. జిఎస్‌డిపి అంశానికి వస్తే ప్రతి సంవత్సరం 15 శాతం పెరుగుదల కనబడుతోంది. జిఎస్‌డిపి 15శాతం పెరుగుదల కనబడుతున్న సందర్భంలో, ఆర్థికమాంద్యం ఎఫెక్ట్ ఉండడంతో ఈరోజు జిఎస్‌డిపి 10 శాతమేనని మీ ప్రస్తావనలో తెలియజేయడం జరిగింది. ఎందుకు ఈరోజు ఈవిధంగా జరుగుతోంది? మీరిచ్చిన సమయం తక్కువ కాబట్టి ప్రధాన రంగాలకు సంబంధించిన బడ్జెట్ ఎస్టిమేట్స్, యాక్చువల్స్ గురించి మాట్లాడుతాను. మీరు రెండోసారి ఎన్నికైన తర్వాత రాష్ట్ర ప్రజలందరూ ఎన్నో ఆశలతో చాలా రోజుల నుంచి మీరు చేపట్టే పనుల కోసం వెయిట్ చేస్తున్నారు. బడ్జెట్ మీద ఐదు నిమిషాలు మాత్రమే మాట్లాడమంటే ఎలా సార్? కనీసం పది నిమిషాల సమయం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- మీ పార్టీ తరఫున నిన్న చాలా విషయాలు మాట్లాడారు కదా!

శ్రీ డి.శ్రీధర్‌బాబు:- మేము పాజిటివ్‌గా చెప్పడానికి ట్రై చేస్తున్నాం సార్. బడ్జెట్ ఎస్టిమేట్స్, యాక్చువల్స్ విషయాలను మనం ప్రతిసారీ చూస్తుంటాం. చేసిన కేటాయింపుల కన్నా 20 శాతం తక్కువ ఖర్చు అవుతోంది. ఈరోజు ఫిస్కల్ డెఫిసిట్ ఉన్న మాట వాస్తవం, ఒప్పుకున్నారు. రూ.2వేల కోట్ల వరకు రెవెన్యూ సర్‌ప్లస్ ఉందని చెబుతున్నారు. ఈ విధంగా ఫిస్కల్ డెఫిసిట్ ఏర్పడడానికి కారణమేమిటి? అన్ని రంగాలలో ముందుకు పోతున్న తరుణంలో, పూర్తి స్థాయి ఆదాయం వ్యయం కంటె తక్కువ ఉందని స్పష్టంగా మీరు చెబుతున్న సందర్భంలో, వివిధ శాఖలకు మీరు పెడుతున్న ఖర్చుల వివరాలను పరిశీలించవలసిన అవసరం ఉంది.

12.00 మ. విద్యకు సంబంధించి 2019-20 సంవత్సరానికి రూ.9,680 కోట్లు కేటాయించారు. 2018-19కి సంబంధించిన రివైజ్డ్ ఎస్టిమేట్స్ కంటే 24 శాతం తక్కువగా కేటాయించారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి గానీ ఎక్స్‌పండీచర్ అవసరమున్న తరుణంలో ఏ విధంగా ఈ 24 శాతం తక్కువ కేటాయింపుతో ముందుకు వెళతారని అడుగుతున్నాను. హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌కు సంబంధించి ఇందాకనే సభలో చర్చ జరిగింది. మంత్రిగారు డాక్టర్లను భర్తీ చేస్తాం, పారా మెడికల్ స్టాఫ్‌ని ఇస్తాం, మెడికల్ ఎక్విప్‌మెంట్ ఇస్తామనిమని చెప్పారు. 2018-19 సంవత్సరానికి కేటాయించిన బడ్జెట్‌కంటే 24 శాతం తక్కువ బడ్జెట్‌ను కేటాయించి ఎలా చేస్తారని అడుగుతున్నాను.

అదే విధంగా రూరల్ డెవలప్‌మెంట్‌కి సంబంధించి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 32 శాతం తక్కువ బడ్జెట్‌ను కేటాయించారు. ఇరిగేషన్ ఫ్లడ్ కంట్రోల్‌కి సంబంధించి 2019 20కి రూ.6 వేలా 286 కోట్లు కేటాయించారు. ఈరోజు రివైజ్డ్ ఎస్టిమేషన్‌కు సంబంధించిన విషయంలో 64 శాతం వస్తే ఈ ఇరిగేషన్ ఫ్లడ్ కంట్రోల్‌కి సంబంధించిన బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో తక్కువ కేటాయింపులు చేశారు. ఇరిగేషన్‌కి సంబంధించి ఒక ప్రధానమైన మరియు నా ప్రాంతానికి సంబంధించిన అంశం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్న తరుణంలో నా ప్రాంతానికి చెందిన రైతుల భూములు పోయాయి. మా ప్రాంతానికి చెందిన ఇసుక మొత్తం పోయింది. మా ప్రాంతానికి చెందిన ఇండ్లు పోయాయి. నా నియోజకవర్గం మొత్తంలో ఒక్క ఎకరం సాగుకు నోచుకోలేదు. కనీసం ఇప్పుడైనా ఇంత పెద్ద కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఈ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయంలో హరీశ్‌రావు గారు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు కూడా వారికి మా బాధలు వివరించడం జరిగింది. చిన్న కాళేశ్వరం ముక్తేశ్వరం ప్రాజెక్టును 2008లో మొదలు పెట్టినప్పటికీ అది ఇప్పటికీ పూర్తి కాలేదు. దాదాపు 45వేల ఎకరాలతో అక్కడ ఏజెన్సీ ప్రాంతంలో ఎస్.సి, ఎస్.టి, బి.సిలకు సంబంధించిన రైతు సోదరులు ఉండే ప్రాంతంలో సాగునీరు అందించాలనే ఉద్దేశంతో మొదలు పెట్టిన సాగునీటి ప్రాజెక్టు ఆగిపోయింది. వెనువెంటనే దానిని పూర్తి చేసే కార్యక్రమాన్ని చేస్తూ మిగతా మండలాలకు సంబంధించి సుందిళ్ల బ్యారేజీ కట్టారు. సుందిళ్ల బ్యారేజీకి సంబంధించి లేదంటే దామరకుంట దగ్గరనైనా లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఏర్పాటు చేసుకొని మిగతా మండలాలకు కూడా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మా హక్కుగా ఉన్న మా నీళ్లు పోయాయి. మా ఇసుక పోయింది, మా జాతీయ వనరులు పోయాయి, మా వాళ్లు రోడ్డు మీద పడ్డారు. అందువల్ల నా నియోజకవర్గంలో లిఫ్టులు ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా శానిటేషన్, హౌసింగ్, అర్బన్ డెవలప్‌మెంటుకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులో కోత ఉన్నది. ఎస్.సి, ఎస్.టి, ఒ.బి.సి, మైనారిటీలకు సంబంధించి 39 శాతం కోత ఉన్న సందర్భంలో నేను రెండు, మూడు అంశాలను సభ దృష్టికి తీసుకొస్తాను. వ్యవసాయానికి సంబంధించి కాలువలు తవ్వారు. మిషన్ కాకతీయ పథకంలో చెరువులకు సంబంధించిన అనేక సందర్భాలలో ఈ సభ ద్వారా గానీ బయట నుంచి గానీ అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి కొన్ని లోపాలను తీసుకరావడం జరిగింది. వ్యవసాయానికి సంబంధించి అవుట్‌పుట్ ఏ విధంగా డిక్లైన్ అయింది. దానికి సంబంధించిన అంశంలో ఒక స్పష్టమైన స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. టోటల్ రిసీట్స్ మరియు ఎక్స్‌పెండీచర్‌కు సంబంధించిన విషయంలో ఉన్న వ్యత్యాసానికి సంబంధించి, అవుట్ స్టాండింగ్ లయబిలిటీస్ విషయంలో 2019-20 అవుట్ స్టాండింగ్ లయబిలిటీస్ తెలంగాణ రాష్ట్రానికి 21.39 శాతం. GSDP అంశం నిన్న సభలో ప్రస్తావనకు వచ్చింది. అవుట్ స్టాండింగ్ లయబిలిటీస్ విషయంలో FRBM రెవ్యూ కమిటీ మరియు cumulative debt of Statesకు 20 శాతం వరకే పరిమితమై ఉన్నది. దీనికి మించి 21.39 శాతం ఉన్నందున దీనిని ఏ విధంగా అదుపు చేస్తాము? లయబిలిటీస్ అదుపు చేస్తే తప్ప ఇది కంట్రోల్ కాదు. భవిష్యత్తులో ఈ ప్రభుత్వం అప్పులు తీసుకురావాలన్నా FRBM

రెవ్యూ కమిటీ సిఫార్సులు అడ్డు వస్తాయి గనుక ఏ విధంగా దీనిని అధిగమిస్తారనేది తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈరోజు ఎక్కడా కన్ఫ్యూజన్ లేకుండా రాబోయే కాలంలో ఈ ప్రభుత్వమే ఇంకా నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉంటుంది కాబట్టి ఏ విధంగా ప్రజలకు నిజమైన నమ్మకాన్ని ఇస్తారనే ఒక ఆలోచనతోనే రెండు మూడు విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాల కల్పనకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు రిక్రూట్‌మెంట్లు చేస్తున్నారని చెబుతున్నారు. 2011 నుంచి గ్రూప్ - I రిక్రూట్‌మెంట్ చేయకపోగా వీరి వయో పరిమితిని 44 నుంచి 47 సంవత్సరాలకు పెంచుతామని చెప్పారు. జూనియర్ లెక్చరర్ల నియామకాలు జరగలేదు.

12.10 మ. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి డిఎలు పెండింగ్‌లో ఉన్నాయి, ఐఆర్‌కి సంబంధించిన ప్రభుత్వ ప్రకటన చేస్తామని చెప్పారు. వీటన్నింటి విషయంలో సానుకూలంగా స్పందిస్తారని, ఆర్థిక మాంద్యానికి సంబంధించిన విషయంలో రెండు, మూడు మౌలిక పరమైన సందేహాలు ఉన్నాయి. కాబట్టి, వీటి విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టత ఇస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీ గండ్ర వెంకటరమణ రెడ్డి (భూపాల్‌పల్లి) :- అధ్యక్షా, శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం 2019-20 సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రతిపాదించిన సందర్భంగా మాట్లాడడానికి అనుమతించిన మీకు మరియు గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఈరోజు ఇంజనీర్ అయినటువంటి మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జన్మదినం. వారి జన్మదినాన్ని ఇంజనీర్స్ డేగా జరుపుకోవడం జరుగుతుంది. వారు దాదాపు 112, 113 సంవత్సరాల క్రితం ఈ హైదరాబాద్ నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌ని ఏర్పాటు చేశారు. ఇక్కడి మౌలిక సదుపాయాల కొరకు వారు పని చేయడం జరిగింది. దాంతో ఇన్ని సంవత్సరాలు అయినప్పటికీ కూడా వారిని మనం గుర్తు చేసుకుంటున్నాం.

గౌరవ ముఖ్యమంత్రి గారు ముఖ్యమంత్రి కాకముందు వారు శాసనసభ సభ్యత్వానికి రాజీనామ చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు ప్రయత్నం చేసి దానిని సాధించడం జరిగింది. సాధించినటువంటి తెలంగాణ రాష్ట్రంలో చాలామంది పాలకులు వస్తుంటారు, పోతుంటారు. కానీ, తెలంగాణ ప్రజల యొక్క ఆకాంక్ష ఏమిటి, వారు ఏమి కోరుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి ప్రజలకు ఏమి కావాలో తెలిసినటువంటి నాయకుడు కేసీఆర్ గారు. ఆనాడు కాకతీయ రాజులు నిర్మించినటువంటి చెరువులు తప్ప, ప్రజాస్వామ్యం వచ్చిన తరువాత కొన్ని, కొన్ని చెరువులు తప్ప, పెద్దగా ఇరిగేషన్ తెలంగాణకు ఆశించిన స్థాయిలో లేదు. కాబట్టి, దానిని దృష్టిలో పెట్టుకొని రైతులంతా వ్యవసాయం చేయాలంటే పూర్తిగా విద్యుత్తు మీదనే ఆధారపడి చేయాల్సిన పరిస్థితి. ఆనాడు ఉమ్మడి రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రంగా విడిపోయినటువంటి సందర్భంలో ఉమ్మడి రాష్ట్రానికి సంబంధించిన కొంతమంది పెద్దలు మీరు విడిపోతున్నారు, అయ్యో మీకు విద్యుత్తు ఎట్లా, మీరు ఎట్ల బ్రతుకుతారు, మీతోటి ఏమైతదని చెప్పి మామీద, ఈ రాష్ట్ర ప్రజానీకం మీద మొసలి కన్నీరు కార్చారు.

అయితే, అన్నింటికీ సమాధానం తెలంగాణ ముఖ్యమంత్రి గారైన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు చూపెట్టడం జరిగింది. భారతదేశంలో అనేక రాష్ట్రాలున్నాయి. ఈరోజు ఇరవై నాలుగు గంటలు మేలైన విద్యుత్తును సరఫరా చేస్తున్న రాష్ట్రం కేవలం తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను. అందుకు గౌరవ ముఖ్యమంత్రిగారిని నేను అభినందిస్తున్నాను. రైతులకు కావాల్సినటువంటి విద్యుత్ కనెక్షన్స్ అడిగినటువంటి మరుక్షణమే వారికి కనెక్షన్స్ ఇవ్వడం. పరకాల ప్రాంతంలో రోడ్లకి ఇరువైపులా చాలామంది కరెంట్‌కి సంబంధించిన వైండింగ్ చేసేవారు. ఈమధ్య కాలంలో వారు ఎక్కడా కూడా కనబడడం లేదు. ఏంటయ్యా ఈమధ్య మీరు కనిపించడం లేదని నేను అడిగితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మోటార్లు కాలిపోవడం లేదు, అసలు మాకు పనే లేదని చెప్పే పరిస్థితి ఉందని వారు చెప్పడం జరిగింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేశాను. ఆనాడు సమైక్య పాలనలో, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్తు సరిగ్గా సరఫరా చేయకపోవడంతో అనేక సందర్భాల్లో విదుత్తు స్టేషన్ల ముందు ధర్నాలు చేసే పరిస్థితి ఉండేది. ఈరోజు రాష్ట్రంలో ఏ సబ్‌స్టేషన్లో కూడా విద్యుత్తు కొరత లేదు. ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్యూర్ లేదు. మోటార్లు కాలిపోవడం లేదు. రైతు ఎప్పుడు తన పొలానికి నీరు పారించాలనుకుంటే అప్పుడు నీరు పారించుకుంటున్నారు. అలా ఈరోజు రైతుల విద్యుత్తు అవసరాలు తీరుతున్నాయి. గ్రామాల్లో వ్యవసాయం

J. 130-6

చేసుకునేటువంటి రైతులు ఏవిధంగా ఆనందంగా ఉన్నారంటే, చెప్పడానికి మాటలు రావడం లేదు. రైతుల విషయంలో నాకు కూడా ఒక ఆందోళన ఉండేది. రైతుల సమస్యలపై నా నియోజకవర్గంలో నేను కూడా 40 రోజులు పాదయాత్ర చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారి అమోఘమైన ఆలోచనతో వారు రైతుబంధు పథకం ప్రవేశపెట్టడం జరిగింది. రైతుబంధు పథకం ప్రవేశపెట్టిన ప్రారంభంలో టెలివిజన్ ఛానళ్లకు అప్పుడప్పుడు నేను కూడా చర్చలకు పోయేవాడిని. అక్కడ ఉండేటువంటి విశ్లేషకులు నిర్మోహమాటంగా మాట్లాడుతారు. అప్పుడు వారు ప్రభుత్వాన్ని ప్రశంసించడమే కాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం, ఇది సాధ్యం అవుతుందా? అని ప్రశ్నలు వేసినటువంటి పరిస్థితుల్లో, అటువంటి అన్ని ప్రశ్నలకు సమాధానం ఈనాడు రైతుబంధు పథకం నాలుగు వేల నుండి ఐదు వేలకు పెంచుతూ ప్రతి సంవత్సరం ఎకరానికి రూ.10,000/- ఇవ్వడం, దీనికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.12,000కోట్లు కేటాయిస్తున్నట్లుగా ప్రతిపాదన చేయడం మామూలు విషయం కాదు.

గతంలో ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటే, అతనికి దిక్కెవరు, అతని కుటుంబం పరిస్థితి ఎట్లా అనే పరిస్థితులు ఉండేవి. కానీ, ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతుబీమా పథకం భారతదేశంలోని ఇతర ఏ రాష్ట్రాల్లో ఇటువంటి మంచి పథకం లేదు అధ్యక్షా. దానికి దాదాపు రూ.1150కోట్లు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల రైతులకు బీమా కల్పించడమనేది ఒక సాహసోపేతమైన నిర్ణయమేనని తెలియజేస్తున్నాను. కాబట్టి, ఈనాడు ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల పట్ల రైతులంతా కూడా చాలా సంతోషంగా ఉంటే, ఈమధ్య కాలంలో కొంత మందికి కండ్లు కుట్టినట్లు ఉన్నాయి. ఎందుకంటే, ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వాన్ని ఎలా అప్రదిష్టపాలు చేయాలనే దురుద్దేశంతో యూరియా విషయంలో ఒక రకమైన ఆందోళనలు కలిగిస్తున్నారు. యూరియా అనేది కేంద్ర ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడుతుంది. అదే యూరియాను రైతులకు అందకుండా చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏ రకంగా ఇబ్బంది పెట్టాలా అనే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, ఆ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన చొరవ తీసుకొని యూరియాను రైతులకు సకాలంలో సరఫరా చేసే కార్యక్రమం చేపట్టడం జరిగింది.

అదేవిధంగా రైతులకు సంబంధించిన వ్యవసాయ ఋణాల విషయంలో నేను గతంలో కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా ఉన్నప్పుడు, ఆనాడు కాంగ్రెస్ పార్టీ వారు రైతులకు రెండు లక్షల రూపాయలు ఋణమాఫీ చేస్తామని చెప్పడం జరిగింది. కానీ, రైతులు కెసిఆర్ గారి మీద ఉండేటువంటి విశ్వాసంతో ప్రజలు కెసిఆర్ గారి నాయకత్వానికి పూర్తి మద్ధతు ఇచ్చి అధికారంలోకి తీసుకురావడం జరిగింది. ఆ ఋణమాఫీకి ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.6,000కోట్లు పెట్టడం జరిగింది. అదేవిధంగా రైతులకు ఇంటర్ రిలేటెడ్‌గా ఉండేటువంటి గొర్రెలు, బర్రెలు అందజేయడం జరిగింది. గ్రామాల్లో వెళుతూ ఉంటే పెద్ద సంఖ్యలో కనిపిస్తున్న గొర్రెలు ఎవరివయ్యా అని అడిగితే, ఇవి కేసీఆర్ గారు ఇచ్చిన గొర్రెలు అని తెలియజేయడం జరుగుతుంది.

గౌరవ ముఖ్యమంత్రి గారు జనవరి 1వ తేదీనాడు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చినప్పుడు ఇంకో రెండు, మూడు సంవత్సరాల్లో పూర్తవుతుందో, ఏమో అనే అనుమానం ఉండేది. నేను ప్రక్కనే ఉన్నప్పటికీ ఎప్పుడూ కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించడానికి ప్రయత్నం చేయలేదు. కానీ, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి 3 సంవత్సరాల అనతి కాలంలో అంతపెద్ద ప్రాజెక్టును పూర్తి చేసి కేసీఆర్ గారు రాష్ట్రానికి అంకితం చేయడం జరిగింది. ప్రాజెక్టు నిర్మించినప్పుడు అభినందించాల్సింది పోయి, దీనికి విద్యుత్తు ఎట్లా, దీనికి నీళ్లు ఎట్లా, నిధులు ఎట్లా, అప్పు ఎలా తెస్తారని కొంతమంది వ్యక్తులు మాట్లాడుతున్నారు. కాబట్టి, వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన 12మంది శాసనసభ్యులం రాజ్యాంగ బద్ధంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర రావు గారిని సమర్థిస్తూ ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

12.20 మ. **MR. SPEAKER**:- General Discussion on Budget is over. There is one announcement.

ANNOUNCEMENT

MR. SPEAKER: I am to announce to the House that the Books pertaining to the Demands for Grants of various Departments are made available on the Table in the inner lobby. The Members are requested to collect the same for their reference.

Now, I request the Hon'ble Chief Minister to give his reply to the Budget Discussion.

శ్రీ కె. చంద్రశేఖర రావు (గజ్వేల్) :- అధ్యక్షా, ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌కి సంబంధించి నేడు ఉన్న పరిస్థితులను ఎటువంటి భేషజాలు లేకుండా, దాపరికాలు లేకుండా, వాస్తవ స్థితిగతులన్నింటినీ నా బడ్జెట్ ప్రసంగంలో చెప్పడం జరిగింది. అందులోనే చాలా సమాధానాలు ఉన్నాయి. అయినప్పటికి కూడా కొందరు మిత్రులు కొన్ని విషయాలను లేవనెత్తారు. ఈ చర్చలో పాల్గొన్నటువంటి గౌరవనీయులు మజ్లిస్ శాసన సభా పక్ష నాయకులు శ్రీ అక్బరుద్దీన్ ఓవైసిగారు, కాంగ్రెస్ శాసన సభాపక్ష నాయకులు శ్రీ మల్లు భట్టివిక్రమార్క గారు, టిఆర్ఎస్ పక్షం నుండి శ్రీ గాదరి కిషోర్‌గారు, శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డిగారు, కాంగ్రెస్ పార్టీ నుండి శ్రీ శ్రీధర్ బాబుగారు, ఇప్పుడే చర్చను ముగించినటువంటి టిఆర్ఎస్ సభ్యులు శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డిగారు చర్చలో పాల్గొని, అనేక అంశాలు ప్రస్తావించారు. వారందరూ కూడా కొన్ని సూచనలు చెప్పారు, కొన్ని విమర్శలు చేశారు. కొన్ని నిర్మాణాత్మక సూచనలు కూడా వచ్చాయి. ఏమైనప్పటికి కూడా చర్చలో పాల్గొని, విషయాలు చెప్పినందుకు వారందరికి కూడా నేను ప్రభుత్వం పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఆర్థిక మాంద్యం అనేది ఉన్నది అని చాలా విస్పష్టంగా చెబుతూ, దాని ప్రభావం ఏ విధంగా ఉంది, ఏ ఏ రంగాల మీద ఉంది అని నేను చెప్పడం జరిగింది. నేను చెప్పడం కాదు, ప్రతి రోజూ పేపర్లలో ఈ ఆర్థిక మాంద్యం గురించి మనం చూస్తున్నాము. Each and every day, మనం బిజినెస్ పేజీ తిప్పినా, ఇంకొకటి తిరగేసినా అవే వార్తలు. రాజకీయపరమైన విమర్శలు పక్కన పెడితే, విశ్లేషకులు, అర్థగణాంక శాస్త్రవేత్తలు, జాతీయ, అంతర్జాతీయ స్థాయి శాస్త్రవేత్తలు ఈ విషయాల గురించే మాట్లాడ్డం మనం చూస్తున్నాము. ఇటీవలి కాలం వరకు ఎన్‌డిఎలో సలహాదారులుగా పనిచేసిన వారు, భారతీయ జనతా పార్టీకే చెందినటువంటి డా. సుబ్రహ్మణ్య స్వామిలాంటి ఆర్థిక శాస్త్రవేత్తలు అందరూ కూడా అనేక విషయాలు బయటకు చెబుతున్నారు. పత్రికలలో వ్యాసాలు కూడా రాస్తున్నారు.

స్కూల్స్ ఆఫ్ ఎకనామిక్స్‌లో, యూనివర్శిటీల్లో చాలా రకాలుగా చర్చలు జరుగుతున్నాయి. దానికి కారణం ఏమిటంటే– అసలు ఈ దేశం ఏమి కాబోతున్నది అనే ఆందోళన. పెట్టుబడి పెట్టేవాళ్లు కావచ్చు, వ్యాపారవేత్తలు కావచ్చు, సాధారణ ప్రజలు కావచ్చు. ఈ దేశంలో ఏం జరగబోతున్నది అనే స్పృహ ఉంటుంది. అందువల్ల దానిలోంచి ఈ చర్చలు ఉత్పన్నమవుతున్నాయి. ఇది మన కోసం, మన రాష్ట్రం కోసం, తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ కోసం కాదు. రేపు దేశ ముఖచిత్రం ఏ విధంగా ఉండబోతున్నది, ఏం జరగబోతున్నది అనే విషయాన్ని అర్థం చేసుకునే ప్రయత్నంలో భాగంగా ఈ చర్చోపచర్చలు జరుగుతూ ఉంటాయి. నిర్ణయాలు కూడా జరుగుతూ ఉంటాయి. టాటా మోటార్స్‌కి చెందిన బషీర్‌గారు, పవన్ గోయంక గారు, ఆనంద్ మహేంద్రగారు ఏం చెప్పారంటే మనం మూడేళ్ల దాకా ఈ దెబ్బ నుండి తేరుకోలేమన్నారు. ఈ మహేంద్ర కంపెనీ మన జహీరాబాద్‌లోనే ఉంది, తమకు తెలుసు. అక్కడ దాదాపు 1.50 లక్షల ట్రాక్టర్ల ఉత్పత్తి జరుగుతుంది, ఒక ఏడాదికి. మన యువతకు మంచి ఉద్యోగాలు కూడా అక్కడ దొరికాయి. నిమ్జ్ కొరకు మనం ప్రయత్నాలు చేస్తున్నాము. వారికి కావలసిన స్థలం కూడా ఏర్పాటు చేస్తున్నాము. మనకు అభివృద్ధి జరుగుతుందనే ఆశతో ఆ పనులు చేస్తాము. ఒకరోజు ఆ మహేంద్ర కంపెనీ వాళ్లు సడన్‌గా చెప్పారు– కంపెనీ విస్తరణకు రూ.1150 కోట్లు ఖర్చు చేద్దామనుకున్నాము, కాని పెట్టడం లేదు. విత్‌డ్రా చేసుకున్నామని చెప్పారు. ఎందుకు అని పేపర్ వాళ్లు అడిగితే, because of recession అని చెప్పారు. ఈ విధంగా అనేక క్వార్టర్స్ నుండి ఈ విషయాలు వస్తున్నాయి. ఇందులో దాచిపెట్టేది, ఎవరినీ మభ్య పెట్టేది లేదు.

ఈ నేపథ్యంలోనే మేము ఎటువంటి భేషజానికి పోలేదు. మేము కూడా ఓట్ ఆన్ అకౌంట్ రూ.1.80 లక్షల కోట్ల బడ్జెట్‌కి ఇంకో పదికొండో, లేక పద్నాలుగో కలిపి 1.94 లక్షల కోట్ల బడ్జెట్ అని చెప్పవచ్చు. కాని చెప్పలేదు. మన ఆర్థిక శాఖ కార్యదర్శి, మిత్రులు శ్రీ రామకృష్ణారావు గారు, వారితో పాటు అంతకుముందు ఆర్థికశాఖ కార్యదర్శిగా ఉన్న శ్రీ వి. నాగిరెడ్డిగారు,

వారితో పాటు మన ప్రొఫెసర్ శ్రీ జి.ఆర్. రెడ్డిగారు, వారు మన తెలంగాణ బిడ్డ. కరీంనగర్ వాసులు. అది మన అదృష్టం. ఎందుకంటే వారు ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియాకే సలహాదారుగా పనిచేసి ఉన్నారు. He is popularly known as G.R. among all Economists of India, వారు ఎక్కడ కనపడ్డా, how are you GR అని పలకరిస్తారు. అటువంటి గొప్ప వ్యక్తి ఉన్నాడని తెలిసి, వారిని వెదికిపట్టుకున్నాము. వారు కేంద్రంలో వేరే అసైన్‌మెంట్‌లో ఉంటే, వారిని రిక్వెస్ట్ చేశాము. అన్నా, మనది కొత్త రాష్ట్రం, మీరు ఇక్కడికి రావాలని వారిని రప్పించుకుని, వారిని మన రాష్ట్రానికి ఆర్థిక సలహాదారుగా నియమించుకుని బడ్జెట్‌కి రూపకల్పన చేశాము. మాటలు చెబితే తమాషాగానే ఉంటుంది. శ్రీ కె.ఆర్.వేణుగోపాల్‌గారు, ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కి చెందిన అధికారి. వారు ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా పని చేశారు. తరువాత వారు 14వ ఆర్థిక సంఘానికి ఛైర్మన్‌గా పని చేశారు. సాధారణంగా వాళ్లు ఏం చేస్తారంటే ఐదేళ్ల కొకసారి దేశ వ్యాప్త పర్యటనలు చేస్తుంటారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చలు జరుపుతుంటారు. వాళ్ల అధికారగణం, ముఖ్యమంత్రులు, మంత్రులు అందులో పాల్గొంటారు. ఆ సమావేశంలో రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి గురించి సమగ్రంగా చర్చ జరుగుతుంది. దాని ప్రకారం ఆర్థిక సంఘం కేంద్రానికి రికమండేషన్స్ చేయడం జరుగుతుంది. దానికి కేంద్రం కొద్దిపాటి సవరణలు చేసి, ఆమోదించడం జరుగుతుంది.

తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడిన తరువాత శ్రీ వేణుగోపాల్‌గారు చెప్పారు- నా పదవీ కాలం ముగిసిపోతున్నది, I have to submit my report అంటూ, నేను మీ రాష్ట్రానికి రావలసిన అవసరం లేదన్నారు. అప్పుడు జిఆర్ రెడ్డిగారు, రామకృష్ణారావుగారు, నాగిరెడ్డిగారితోపాటు, రాజీవ్ శర్మగారు సిఎస్‌గా ఉన్నారు. అప్పుడు మేము పడ్డ బాధ, బాధకాదు. అప్పుడు ఎలాంటి ప్రాతిపదిక మాకు లేదు. We have no basis. ఈ రోజున్న తెలంగాణ రాష్ట్రం అంతకుముందు లేదు. కొత్తగా ఏర్పడింది. సమైక్య రాష్ట్రంలో ఉన్న దానిని విడదీయడం, లెక్కలు వేయడం. మా చర్చలు ఒక్కొక్క రోజు రాత్రి రెండున్నర, మూడు వరకు కొనసాగేవి. ఆ విధంగా ఎన్నో అవస్థలు పడి, ఒక రిపోర్టు ఇచ్చాము. నిజంగా మనకు జిఆర్ రెడ్డిగారు అందించిన సేవలు మరువలేనటువంటివి. వారి యొక్క అమూల్యమైనటువంటి అనుభవం మరియు గైడెన్స్ వలన, మనం తయారుచేసిన రిపోర్టు చూసి 14వ ఆర్థిక సంఘం వారు ఆశ్చర్యానికి గురైనారు. ఎంతో అనుభవం ఉన్న, పాత రాష్ట్రం లాగా రిపోర్టు ఇచ్చారు, చాలా బాగుంది. ఈ మాత్రం ఇవ్వగలిగారంటే మీరు రాష్ట్రాన్ని బాగా నడుపుతారు అని మా లంచ్ సమావేశంలో వారు చెప్పడం జరిగింది. They have appreciated us. మన ప్రస్థానం అటువంటి సందర్భంలో మొదలైంది. ఊహించినదానికంటే, అనుకున్నదాని కంటే ఎంతో మంచి చేయగలిగాము. కొన్ని రాజకీయ దుష్టశక్తులు, ప్రగతి నిరోధక శక్తులు మన రాష్ట్రం ముందుకు వెళ్లకుండా అడ్డుపడుతూ, ప్రభుత్వానికి అప్రతిష్ట రావాలని అనేక రకాల ప్రయత్నాలు చేసినప్పటికీ, వాటినన్నిటినీ అధిగమించి, 21శాతం వృద్ధి రేటు సాధించగలిగాము. చక్రవడ్డీ, బారువడ్డీ లాగా, year over year, 2014-15 లో సాధించినదాన్ని 2015-16 లో అధిగమించడం, 2015-16 లో సాధించిన ప్రగతిని 2016-17 లో అధిగమించడం ఈ విధంగా గడిచిన ఐదు సంవత్సరాలుగా మనం చాలా బ్రహ్మాండంగా అభివృద్ధి సాధించగలిగాము.

కాని గత ఏడాదిన్నర కాలం నుండి ఏ టర్మ్‌లో, ఏ క్వార్టర్‌లో ఎంత తగ్గిందనే లెక్కలు కూడా నేను చాలా స్పష్టంగా ఇచ్చాను. గడిచిన 18 మాసాలుగా ఎంత తగ్గుతూ వచ్చింది, చివరికి ఇప్పుడు ఐదు శాతం వృద్ధి రేటు మాత్రమే కేంద్ర ప్రభుత్వం నమోదు చేసింది. అది కొంచెం భయానక పరిస్థితి. ఇక్కడ ఇంకొక మాట కూడా చాలా స్పష్టంగా చెప్పక తప్పదు. గౌరవ సభ్యులు కొత్తవాళ్లు, పాతవాళ్లు ఇక్కడ ఉన్నారు. వారికి ఎంత లోతైన అవగాహన ఉంటే అంత మంచిది.

12.30 మ. అధ్యక్షా, మన దేశంలో ఈరోజు ఉన్నటువంటి చట్టం, శాసనం ప్రకారం బ్రాడ్ ఫిస్కల్ పాలసీ అంటే, ఖజానాకు సంబంధించిన ఆర్థిక వ్యవహారం 99.9 శాతం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో చాలా తక్కువ ఉంటుంది. రాష్ట్రానికి ఉండే బడ్జెట్ మేకింగ్‌లో, రకరకాలుగా వచ్చే బడ్జెట్‌లో కొద్ది పోర్షన్‌లో మాత్రమే రాష్ట్రం తన ఇష్టం వచ్చే పథకాలను ఏర్పాటు చేసుకునే వెసులుబాటు ఉంటుంది. తప్ప ఎటు పడితే అటు డబ్బులు తేగలిగే అవకాశాలు ఈ దేశంలో లేవు. "నీతి ఆయోగ్" సమావేశంలో ప్రస్తుత ప్రధాన మంత్రి గారికి, ఆ సమావేశంలో ఉన్న మొత్తం భారత దేశ ముఖ్యమంత్రులకు కుండ బద్దలుగొట్టినట్టు నేను చెప్పాను. ఆ సమావేశంలో అప్పటి చీఫ్ సెక్రటరీగారు కూడా ఉన్నారు.

మన రాష్ట్రం నుండి ప్రభుత్వ పన్నుల రూపంలో గత ఐదు సంవత్సరాల్లో రూ.2,70,000కోట్ల పైచిలుకు కేంద్ర ప్రభుత్వానికి వెళ్లాయి. మన రాష్ట్రానికి వచ్చింది మాత్రం రూ.30,000 నుండి రూ.31,000 మాత్రమే. అది కూడా కేంద్ర ప్రభుత్వ పథకాల వాటా రూపంలో మన రాష్ట్రానికి వచ్చింది. డబ్బులు తీసుకోవడానికి, ఇవ్వడానికి ఒక పద్ధతి ఉంటుందని అక్కడ వాదించాము. తెలంగాణ పద్ధతిలో దానిని "పతార" అని అంటాము. పతార ఉన్న వాళ్లకే షావుకారు అప్పు ఇస్తాడు. దివాళ తీసే వాళ్లకు అప్పు ఎవరు ఇస్తారు. పతార అంటే prudence అని అర్థం. ఇచ్చిన మొత్తాన్ని పూర్తిగా సమయంలోపు అప్పచెప్పే వాళ్లను షావుకారు నమ్ముతాడు.

ఆ క్రమంలో భారతదేశాన్ని సాదేటటువంటి ఆరేడు రాష్ట్రాల్లో మన తెలంగాణ రాష్ట్రం ఒకటి. అది మన అదృష్టం. తెలంగాణ రాష్ట్రం రాక ముందు సమైక్యవాదులు చేసిన దుష్ప్రచారం వలన ఢిల్లీలో మమ్మల్ని లక్షల ప్రశ్నలు అడిగారు. మీరు బాగుంటారా, మీకు సముద్ర తీరం ఉందా అని ప్రశ్నించేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నక్సలైట్లు వచ్చేస్తారని అన్నారు. వాటన్నింటికీ సమాధానం చెప్పాము. ఏవైతే ఢిల్లీలో చెప్పామో, వాదించామో అవన్నీ నూటికి నూరు శాతం నిజమై అద్భుతమైన ఆర్థిక ప్రగతితో తెలంగాణ రాష్ట్రం పురోగమించింది. The State of Telangana while developing itself, it has also contributed a good lot of resources for the development of the nation. We are developing ourselves and we are also partnering in the growth and development of the nation అని కుండ బద్దలుగొట్టినట్టు నీతి ఆయోగ్ సమావేశంలో చెప్పాము. చెప్పినట్టే జరిగింది. రికార్డ్స్ కూడా ఉన్నాయి. ఇదంతా నేను చెప్పేది కాదు. ఇది కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా నిర్ధారించి తేల్చి సమర్పించిన లెక్కలనే మేము ఐదు సంవత్సరాల నుండి శాసన సభకు సమర్పించడం జరిగింది. అవన్నీ శాసన సభలో సిద్ధంగా ఉన్నాయి. ఇవన్నీ కథలు కావు. కథలు చెప్పడానికి ఆస్కారం కూడా లేదు.

విషయాన్ని అవగాహన చేసుకోవడంలో వివిధ రకాల ఆలోచనలు ఉంటాయి. కాంగ్రెస్ పార్టీ మిత్రుల అవగాహన వేరే విధంగా ఉంది. మేమింకా 1940 సంవత్సరంలోనే ఉంటాము. అధునాతనమైన పద్ధతులు మాకు నచ్చవు, మాకు గిట్టవు, అభ్యుదయ పథంలో దూసుకుపోయే ఆలోచన కూడా మాకు లేదు, మీరు చేస్తే కూడా మేము ఒప్పుకోము అంటే అది వారి విజ్ఞత. దానికి మేము చేయగలిగిందేమీ లేదు.

తల తోక లేకుండా మాట్లాడితే కొంత బాధ అనిపిస్తుంది. అంటే ఒక బాధ. అనకపోతే ఇంకొక బాధ. అనకపోతే వాళ్లు అన్నది ఒప్పుకున్నట్లు అవుతుంది. ఉన్నది ఉన్నట్టు చెబితే ఇబ్బంది. ఇంతకు ముందే మిత్రులు శ్రీధర్‌బాబుగారు మాట్లాడుతూ, పూర్తి సత్య దూరమైన విషయం చెప్పారు. (ఎఫ్.ఆర్.బి.ఎమ్.) రాష్ట్రాలకు రుణం చేసుకునే పరిమితి ఈరోజు 25శాతం ఉన్నది. కేంద్ర ప్రభుత్వం కర్ర పెత్తనం చేస్తుంది. ఈ విషయంలో కేంద్రం యొక్క వైఖరి తప్పు. అది మార్చుకోవాల్సిన అవసరం ఉంది. అదే మాట నీతి ఆయోగ్ సమావేశంలో నేను చెప్పాను. Don't curtail the growth of a growing State in the country. If you are curtailing any part of India, it is nothing but curtailing the growth of the nation. దేశంలో ఏ మూల అభివృద్ధి చెందినా దేశం అభివృద్ధి చెందినట్టే కదా! ఆ సోయి మీకు ఉండాలి. మీరు సోయి తప్పిపోతున్నారని చెప్పాను. పరిగెత్తే వాళ్ల కాళ్లలో కట్టె పెట్టకండని ప్రధానమంత్రి గారిని కూర్చోపెట్టి ఆయన ముఖం మీద చెప్పాను. నేను భయపడే రకం కాదు. కాబట్టి, నిర్మొహమాటంగా చెప్పాను.

(కొంత మంది ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వానాలు)

సభ్యులు శ్రీధర్‌బాబుగారు మాట్లాడుతూ, రికమండేషన్ ఇచ్చారని చెప్పారు. ఎవరిచ్చారండీ రికమండేషన్? శ్రీ ఎన్.కె.సింగ్ గారు 40శాతం మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు ఎంత శాతం ఇస్తారో చూద్దాము. అది చర్చలో ఉన్న అంశం. ఇంకా అది ఫైనల్ కాదు. ప్రస్తుతం 25శాతం ఉంది. అదే నిజమైతే పెద్ద ముద్దాయి కేంద్ర ప్రభుత్వమే అవుతుంది. మన రాష్ట్ర అప్పులు 21శాతం ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ అప్పులు 48శాతం ఉన్నాయి. అంటే మొట్టమొదట వాళ్ల కాళ్లు వాళ్లే నరిచేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం దేశాలకు, రాష్ట్రాలకు సమాధానం చెప్పి ఆ పరిమితి సవరణ చేయాలి. ఏం జరుగుతుందో చూద్దాం. దానిని బట్టి ముందుకు పోదాం.

రూ.3లక్షల కోట్ల రుణభారం చేశారు, రూ.6లక్షల కోట్ల రుణభారం చేశారు, దీని వలన ప్రపంచమంతా తలకిందులౌతుందని చెప్పి ప్రజలో లేని భయోత్పాతానికి గురి చేసే విధంగా చేస్తున్నారు. ఇది 1940 సంవత్సరం కాలం నాటి మాట. గుమ్మి నిండా గింజలుండాలి, గూటం వలె పిల్లలుండాలని తెలంగాణ పల్లెల్లో ఒక సామెత ఉంటుంది. అది అట్లే ఉండాలి, ఇది ఇట్లే ఉండాలంటే జరిగేది కాదు. అభివృద్ధి రావాలంటే ఎక్కడి నుండి వస్తుంది. రాష్ట్రాన్ని, దేశాన్ని నడిపే వాళ్లకు wisdom of economy ఉండాలి. సమకాలీన పరిస్థితులకు అవసరమైన

డైనమిక్స్ అర్థం కావాలి. ఉన్న పరిమితులను కూడా వాడుకోలేకపోతే దానిని తెలివితక్కువ అని, అవివేకమని అంటారు. రుణాల గురించి ఇదివరకు కూడా నేను చెప్పాను. అది చెవిటోడి ముందు శంఖం ఊదినట్లుగా ఉంది. చెప్పి చెప్పి నేనే తండ్లైతా ఉన్నాను. మేము ఎంచుకున్న బాట అభ్యదయ పథం. మాది జపాన్, అమెరికా, చైనా, యూరోపియన్ ఎకానమీస్ మోడల్. వాళ్లు ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నారో ఆ విధంగానే మేము కూడా ఉన్న పరిమితిలోనే అభివృద్ధి చెందాలని అనుకుంటున్నాము.

ప్రపంచం మొత్తంలో చూస్తే ఎక్కువ అప్పులున్న దేశం అమెరికా. కానీ వారి కంటే ఎక్కువ అప్పులు ఉండే దేశం జపాన్. ఈరోజు జపాన్ నెంబర్ వన్ పొజిషన్‌లో ఉండి మొత్తం ప్రపంచాన్నే శాసిస్తున్నారు. అంటే వాళ్లకు తెలివితేటలు లేనట్టా? ఒకానొక సమయంలో 400 శాతం జపాన్ దేశం యొక్క అప్పులు ఉండేవి. నేటికి అది 240 శాతంగా ఉంది. అమెరికాలో అధ్యక్షుల పోటీలు జరిగినప్పుడు, అమెరికా అప్పు భూమి మీద మొదలు పెడితే ఆకాశాన్నంటిందని పోటీ చేసే అభ్యర్థులు విమర్శలు చేస్తుంటారు. 16ట్రిలియన్ డాలర్స్‌కి పైగా వారి అప్పులు ఉన్నాయి. వాళ్లకు తెలివితేటలు లేనట్టా? అప్పులు తెచ్చి ఏం చేస్తారనేది ప్రశ్న. అప్పుల్లో మరో రకం కూడా ఉంటుంది. అనునిత్యం జరిగే కార్యక్రమాలు, డైనమిక్స్ మారిన కొద్దీ అప్పుల్లో ఇంకో రకం కూడా ఉంటుంది. సివిల్ సప్లైస్ కార్పోరేషన్‌కి రూ.8వేల కోట్లకు మనం గ్యారెంటీ ఇచ్చాము. అది కూడా ఈ ఖాతాలోకి వస్తుంది. మిత్రులు చెప్పే లెక్కల్లో అది కూడా ఉంది. ఇంటర్‌వెన్షన్ చేయాలి, ప్రభుత్వం ప్రొక్యూర్ చేయాలి, రైతులకు ఎమ్.ఎస్.పి రావాలని మనమే మాట్లాడుకుంటున్నాము. రూ.8వేల కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుంది. మనం చెల్లించేది కాదు. ఆ అప్పులను సంబంధిత కార్పోరేషనే చెల్లిస్తుంది.

12.40 మ. It is a mere guarantee. సివిల్ సప్లైస్ కార్పోరేషన్‌కు రెండు బాధ్యతలను ఇవ్వాలి. మొదటిది ప్రజలకు సబ్సిడీ బియ్యాన్ని సరఫరా చేయాలి. మనది మంచి బలమైన PDS సిస్టమ్. చిన్న, చిన్న అవకతవకలు, లోపాలు ఉండవచ్చు అది వేరే సంగతి కానీ, but we are a powerful PDS State. Simultaneously, ఈ మార్కెట్ ఇంటర్వెన్షన్ పూర్తి బాధ్యత వాళ్లదే కాకపోయినప్పటికి ప్రొక్యూర్‌మెంట్ ఆఫ్ ప్యాడీ ముఖ్యంగా డిమాండ్ లేనటువంటి దాని మీద తీసుకుంటారు. ఎక్కడో ఒక చోట అకాల వర్షం పడితే ధాన్యం తడిసిపోతుంది. వచ్చిన నష్టాన్ని పూడ్చాలంటే సడెన్‌గా డబ్బులు కావాలి. ప్రభుత్వం బ్యాంకు వారికి గ్యారంటీ ఉంటేనే బ్యాంకు డబ్బులు ఇస్తుంది. లేకపోతే ఇవ్వదు. మార్క్‌ఫెడ్ మూడు కోట్ల నుంచి మూడున్నర కోట్ల వరకు గ్యారంటీ ఇస్తుంది. మనకు కావల్సిన ఎరువులు వాళ్లు తేవాలి, అప్పులు కట్టాలి, ధాన్యం కొని సప్లై చేయాలి, తడిసిపోయిన, రంగువెలిసిన ధాన్యం కోనాలి. ఇవన్నీ బాధ్యతలు ప్రజలకు సంబంధించి, రైతాంగానికి సంబంధించి చేస్తుంటారు. వాళ్లకు గ్యారంటీ ఇస్తారు. MARKFED has got its own accounts. వాళ్లకు గ్యారంటీ ఉంది కానీ వాళ్ల డబ్బులు వాళ్లే కట్టుకుంటారు. మనం ఇవ్వము.

కొన్ని రాష్ట్రాలలో విద్యుత్తు పంపిణీ వ్యవస్థ దారుణంగా ఉంటే వాళ్లను ఆదుకోవడం కోసం కేంద్రప్రభుత్వం 'ఉదయ్ పథకాన్ని' దేశవ్యాప్తంగా తీసుకొని వచ్చింది. మన రాష్ట్రంలోని డిస్కామ్‌లు ఆరోగ్యంగానే ఉన్నప్పటికీ, డిస్కామ్‌లో తొమ్మిదివేల కోట్ల రూపాయలు అప్పులు ఉన్నాయి మీరు తీసుకోవాలని చెబితే తీసుకున్నాము. ఇది ప్రభుత్వం చేసిన అప్పు కాదు, కేసీఆర్ గారు చేసిన అప్పు కాదు. డిస్కమ్‌లకు పరంపరగా వచ్చిన తొమ్మిదివేల కోట్లు అప్పును కూడా మనం తీసుకున్నాము. అది కూడా మన ఖాతాలోకి వస్తుంది. వాళ్లే డెబ్బై అయిదు వేల కోట్ల రూపాయల అప్పులు ఇచ్చింది. వీళ్లు తక్కువేమి ఇవ్వలేదు. మొత్తం మేము ఉల్లిగడ్డ వేసుకొని పొట్టు తింటామా అనే విధంగా మాట్లాడుతారు. డెబ్బై అయిదు వేల కోట్ల రూపాయల అప్పులు ప్రభుత్వానికి భారంగా పెట్టారు. కొన్ని అప్పుడు కట్టాము. ఇప్పుడు కూడా అరవై తొమ్మిది వేల కోట్ల రూపాయలు వీళ్ల ద్వారా వచ్చిన అప్పు ఉన్నది. మొత్తం అప్పులో ఇవన్నీ భాగాలు. రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం అప్పులు తెచ్చింది, అది తప్పా? మిషన్ భగీరథ కోసం అప్పు తెచ్చి ప్రజలకు మంచి నీళ్లు ఇస్తున్నాము అది తప్పా? అది నేరమా? అప్పులు తెచ్చి ఏమి చేశావు? భట్టి విక్రమార్కగారిని కాదని మేము మంత్రులంతా కలిసి కూర్చోని దావత్ తిన్నామా? అప్పు ఏమి చేశాము? Yes, we have borrowed for the purpose of investment. నేను గర్వంగా ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. ముందు ముందు తమరికి వివరాలు చెబుతాను. మొత్తం వివరాలు చెబుతాను, కాళేశ్వరం ప్రాజెక్టు కథ ఏమిటో ఈరోజు తేలాల్సిందే. నల్ల ఏందో, తెల్ల ఏందో, కళ ఏందో, నిజం ఏందో ప్రజలకు తెలియాలి.

కాళేశ్వరం ప్రాజెక్టు కనిష్టంగా 40 లక్షల ఎకరాలు అయితే గ్యారంటీగా 44 నుంచి 45 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తుంది. కొద్దిగా ఫేవరబుల్ రెయిన్ సీజన్ ఉంటే రెండు పంటలకు నీళ్లు ఇస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టు మీద మేము పెట్టిన ఖర్చు just two cropsలో వెళ్లిపోతుంది. ఆ తర్వాత తెలంగాణలోని రైతులు కాలు మీద కాలు వేసుకొని రుణ విముక్తుడు అయిపోయి అంచు దోతీ కట్టుకునే పరిస్థితికి వెళుతాడు. కాళేశ్వరం మీద పెట్టిన డబ్బుల మీద అతి దుర్మార్గంగా మాట్లాడుతారు. అత్యంత బాధ్యతారహితంగా మాట్లాడుతారు. నిన్న విక్రమార్క గారు మాట్లాడిన మాటలు విని నాకు కూడా కోపం వచ్చింది. నేను కొంచెం పరుష పదజాలం వాడాను. నాకు భాష రాక కాదు, మంచిగ మాట్లడలేక కాదు. బాధ కలిగి కోపంలో కొంచెం పరుషంగా నేను మాట్లాడాను. నాకే తర్వాత బాధ కలిగింది. నేను అట్లా మాట్లాడాల్సింది కాదని అనుకున్నాను. విక్రమార్కగారు కూడా అబ్జెక్షన్ చేశారు. I agree with him. వారు మాట్లాడిన పద్ధతి బాగలేదు కాబట్టి నాకు కోపం వచ్చింది. Little bit of వక్రీకరణ ఉండి, విషయం మంచిగ ఉండి కొంచెం విమర్శిస్తే బాగుంటుంది కానీ మొత్తమే వక్రీకరిస్తే ఎలా? తమరి అనుమతితో నేను కాళేశ్వరం ప్రాజెక్టు వివరాలు ఇచ్చాను, కాళేశ్వరం చరిత్ర ఏమిటి, వృత్తాంతం ఏమిటి అనే విషయాలు ప్రతుల రూపంలో ఉన్నాయి. తమరు అనుమతిస్తే సభ్యులకు పంచుతాము. నేను పిఆర్ఓలకు కూడా చెప్పాను. మరో వంద కాపీలను జర్నలిస్టు మిత్రులకు కూడా ఇవ్వండి.

(ఈ దశలో సభలో ప్రతులను సభ్యులకు అందజేశారు)

కుండ బద్దలైనట్లు అందరికి తెలియాలి, ఉత్తుత్తి ముచ్చట్లు వద్దు. కాంగ్రెస్ మిత్రులు తమ్మిడి హట్టి దగ్గరికి నాటు పడువలో వెళ్లి మోటు మాటలన్నీ మాట్లాడారు. అది ఏమిటో ఇప్పుడు చెబుతాను. ఆ చరిత్ర అంతా తెలియాలి. మేము తప్పు చెబితే ప్రజలు మమ్మల్ని శిక్షిస్తారు. ఆ కాగితాలను సభ్యులందరూ చదవాలి. అవన్నీ వట్టి మాటలు కాదు హిస్టారికల్ డాక్యుమెంట్స్, జరిగిన కఠోరమైన వాస్తవాలు, సిడబ్ల్యూసి ఉత్తరాలు, మహారాష్ట్ర ఉత్తరాలు, ఒప్పందాలు అన్నీ కూడా అఫీషియల్ డాక్యుమెంట్లు. మేము చెప్పే కథలు కావు. అప్పుగా తెచ్చిన దాన్ని క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌గా పెడితే రీ ప్రొడక్టివ్‌గా వస్తుంది, స్టేట్ ఎకానమి పెరుగుతుంది. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ తెలంగాణ రాష్ట్రం గొప్పగా పెట్టిందని కేంద్ర ఆర్థిక శాఖ దానికి సంబంధించిన పెద్దలు అనేక పర్యాయాలు అప్రిషియేట్ చేశారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ఎంత శాతం పెట్టారో పుస్తకంలో నేను కూడా చెప్పాను. గతంలో ఎంత ఉంది, ఇప్పుడు ఎంత ఉంది అనే ప్రశ్న వచ్చింది. మిషన్‌భగీరథ కావచ్చు, ప్రాజెక్టులు కావచ్చు, కరెంట్ కావచ్చు, రహదారులు కావచ్చు, తమరే వ్యవసాయశాఖ మంత్రిగా ఉండి పంచిన మైక్రోఇరిగేషన్ కావచ్చు, వ్యవసాయోత్పత్తులను నిల్వచేసుకోవడానికి అంతకు ముందు స్థలం లేకుండా ఉండెను, నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల స్థాయి నుంచి ఇరవై మూడు లక్షల స్థాయికి తీసుకొని పోయిన గోడౌన్స్ నిర్మాణం కావచ్చు, యాదవుల కోసం గొర్రెల పంపిణి కావచ్చు ఇవన్నీ ఇచ్చాము. సివిల్ సప్లైస్, మార్క్‌ఫెడ్, ఆర్‌టిసి మునిగిపోయిందా? ఆర్‌టిసి వాళ్లకు అప్పులున్నాయి. అవి వాళ్లే కట్టుకుంటారు. మనం కూడా సపోర్ట్ చేస్తుంటాము. మొత్తం మునిగిపోకుండా ఉండటానికి మనం కూడా మూడు నుంచి నాలుగు వేల కోట్లకు గ్యారంటీ ఇస్తాము. That is also part of the whole volume. So, మీరు సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కు ఇవ్వద్దు, ఆర్‌టిసికి ఇవ్వవద్దు, మార్క్‌ఫెడ్‌కు ఇవ్వవద్దు అంటే కుదురుతుందా, వ్యవహారం జరగాలి కదా. ఇది వీటన్నింటి సమాహారంగా ఉండేటువంటి విషయం. దాన్ని ఏదో సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసి, రకరకాలుగా చెప్తుంటారు. అది సమంజసమైన మాట కాదు. ఎకానమిని ఏ విధంగా లివరేజ్ చేయాలో, ఏ విధంగా పెంచుకోవాలో ఆ ఆసక్తి, అర్థం చేసుకోవడం, అధ్యయనశీలత ప్రభుత్వాలకు ఉండాలి. మనం దేశంలో, రాష్ట్రంలో ఉన్నారు వాళ్ల పేర్లు చెప్పడం సమంజసం కాదు. గమత్తు అనిపిస్తుంది. కొన్ని రాష్ట్రాలు ఎఫ్ఆర్‌బిఎమ్ పరిమితినే వాడుకోరు. ఎందుకు వాడుకోరని అడిగితే మా రాష్ట్రంలో డిమాండ్ లేవు, కోరికలు లేవు అని చెబుతున్నారు. ఇవన్నీ వాస్తవాలు.

అప్పుల గురించి బెంబేలెత్తే అవసరం లేదు. ఒక్క రూపాయి by date and by time పే చేస్తున్నాము తప్ప we are not defaulting. డీఫాల్ట్ ప్రభుత్వం చేయడం లేదు కాబట్టి మనకు పతారా ఉంది. గవర్నమెంట్స్ బాండ్స్ ఏ విధంగా ఉంటాయంటే కేంద్రప్రభుత్వం మనకు ఇచ్చే ఎఫ్ఆర్‌బిఎమ్ సుమారు పందొమ్మిది వేల కోట్ల రూపాయలు ఇస్తే మనకు ఆర్‌బిఐ వారు వాటిని సమకూరుస్తుంది. అప్పులు ఎక్కడబడితే అక్కడ కిరాణాషాపుకి వెళ్లి తెచ్చినట్లు ఉండదు. దానికి పెద్ద పద్ధతి ఉంటుంది. అనేక వాల్యూమ్‌ల పేపర్లు అడుగుతారు. అన్నీ చూసి, ఆ తర్వాత క్వాలిఫైడ్ అవునా కాదా చెబుతారు.

భారతదేశంలోనే ఒక సైడు ఇప్పుడు కాశ్మీరు గల్లంతు అయింది. గతంలో 29రాష్ట్రాలు ఉండెను. ఆర్‌బిఐని మాకు ఈ నెల రెండు వేల కోట్ల రూపాయలు కావాలని అడుగుతాము. అంటే, తెలంగాణ బాండ్స్ ఫైర్ లాగ అమ్ముడు పోతాయి. బ్యాంకర్స్ తెలంగాణ బాండ్ ఉందా అని అడుగుతారు. ఇంకా తమాషా ఏమంటే, కొన్నిసార్లు ఏడు, ఎనిమిది సంవత్సరాలు మహా అయితే పది సంవత్సరాలకు మించి ప్రభుత్వాలకు అప్పులు ఇవ్వరు. తెలంగాణకు సంబంధించి 15 సంవత్సరాల బాండ్స్, 20 సంవత్సరాల బాండ్స్, 25 సంవత్సరాల బాండ్స్ కూడా వెళ్లాయి. 25 సంవత్సరాలకు డబ్బులు తిరిగి ఇస్తామంటే కూడా ఫైర్ లాగ అమ్ముడుపోయింది. రాష్ట్రానికి అంత డిమాండ్ ఉంటుంది. ఈ విషయం నేను చెబుతున్నది కాదు ఆర్‌బిఐకి వెళ్లి పరిశీలన చేస్తే ఎవరికైనా తెలుస్తుంది. ఇది రోజు జరిగే వ్యవహారం ఫైనాన్సియల్ మ్యాటర్స్‌లో ప్రతిరోజు జరుగుతూ ఉంటుంది. వీటి గురించి ప్రతిపక్షాల వాళ్లు ఇబ్బందిపడాల్సిన అవసరం లేదు. ప్రజలకు లేనిపోనివి చెప్పి ఆగం చేయాల్సిన అవసరం లేదు. మీరు ఆగం కాకండి. ఎవ్వరూ ఆగం కాదు అన్ని మంచిగానే ఉంటాయి. ఒక్క ఎడాది గడిచేవరకు చాలా పెద్ద పని జరుగుతుంది. రాష్ట్రం పెట్టిన అప్పు యొక్క ఫలితాలు అద్భుతంగా కనపడుతాయి. అవి ఏ విధంగా కనపడుతాయనేది ముందు ముందు వివరణ చెబుతాను.

అక్బరుద్దీన్ ఓవైసీగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ఒక మంచి మాటను కూడా చెప్పారు.

12.50 మ.

ہم تنقید کریں گے، لیکن تنقید برائے تعمیر۔ یہ بہت اچھی بات ہے۔ جمہوریت کی یہی خوبی ہوتی ہے۔ تنقید ہونا چاہئے، لیکن برائے تعمیر ہونا چاہئے۔ حکومت کو صرف تنقیدوں کا نشانہ بنادو، جو دل میں آیا کہہ دو، یہ ٹھیک بات نہیں ہے۔ ہمارے دیگر دوست ایسا کر رہے ہیں لیکن اکبرالدین اویسی صاحب نے جو بات کہی ہے، ہم اس کو مانتے ہیں۔ لیکن میں ایک بات کی تصحیح کرنا چاہتا ہوں کہ اقلیتوں کے لئے ایک پیسہ بھی خرچ نہیں ہوتا، یہ بات صحیح نہیں ہے۔ اقلیتوں کے لئے جو بجٹ دیا گیا، ٹھیک ہے دیا گیا، اس کے علاوہ بھی کئی ایسے کام حکومت کی جانب سے ہوتے ہیں جن میں اقلیتیں بھی شراکت دار ہیں، جیسا کہ صحت کا شعبہ ہے، آروگیا شری ہے، سی ایم ریلیف فنڈ ہے، ایس ای کی اور اسکیمات بھی ہیں۔ تو اس میں ناراض ہونے کی کوئی بات نہیں ہے۔ میں مانتا ہوں کہ ماضی میں ہمارے اقلیتوں کے ساتھ ناانصافی ہوئی۔ یہ ہماری حکومت جانتی ہے۔ اسی لئے آپ ایک بار دیکھ لیجئے کہ کانگریس حکومت نے پورے دس سالوں میں اقلیتوں سے بہت سارے وعدے کئے تھے، وہ بہلانے اور پھسلانے کی باتیں کرتے تھے، یہ اعداد و شمار ہیں، کوئی کہانی نہیں ہے۔ ہم اقتدار میں آنے سے پہلے دس سالوں میں متحدہ آندھراپردیش میں اقلیتوں کے لئے انہوں نے جو رقم خرچ کی وہ 925 کروڑ روپئے ہے۔ ٹی آر ایس حکومت نے صرف پانچ سالوں میں جو خرچ کیا، وہ 3,994 کروڑ روپئے ہے۔ یہ بات سچ ہے۔ کل اکبر صاحب کے کہنے کے بعد میں نے عہدیداروں سے دریافت کیا کہ ہم نے اقلیتوں کو ایس سیز اور ایس ٹیز کے برابر کا درجہ دینے کا وعدہ کیا، خاص طور پر مسلمانوں کو، کیا اس پر عمل نہیں ہو رہا ہے؟ ان لوگوں نے کہا کہ بالکل عمل ہو رہا ہے۔ اگر کسی رکن اسمبلی کو کچھ شک ہے تو وہ اشارہ کر دیتا دے، اس کو ہم سدھاریں گے اور rectify کریں گے۔ میں ہمارے ایم آئی ایم کے ممبرس سے وعدہ کرتا ہوں کہ ایسی کوئی ناانصافی نہیں ہوگی۔ اکبر صاحب نے مطالبہ کیا کہ جاریہ سال کے لئے مختص کردہ پورے کا پورا بجٹ جاری کیا جائے۔ ضرور، ہم اس کے لئے بھرپور کوشش کریں گے۔ ان شاءاللہ ساری کی ساری رقم جاری ہو جائے گی۔ میں نے کل اس تعلق سے فینانس سکریٹری صاحب سے بھی بات کی۔ آگے چل کر ہم بجٹ میں اور اضافہ کرتے جائیں گے۔ جیسے جیسے ہم آگے بڑھتے جائیں گے ویسے ویسے اقلیتوں کے لئے نئے پروگرامس لے آئیں گے۔ ہمارے لئے ایک فخر کی بات یہ ہے کہ ہمارے پاس مرکز سے جو بھی منسٹر آتا ہے، چاہے وہ اقلیتی بہبود کا ہو یا کوئی اور منسٹر، وہ ضرور ہمارے اقلیتی اقامتی اسکولس کا دورہ کرتا ہے۔ ان کا دل بھر جاتا ہے اور وہ کہتے ہیں کہ پورے ہندوستان میں کہیں بھی ایسے اسکولس نہیں ہیں جو یہاں اقلیتوں کے لئے قائم کئے گئے ہیں۔ ہمارے لاکھوں بچیاں اور بچے وہاں پڑھ رہے ہیں۔ آئندہ وہاں سے ایک انقلابی طبقہ نکل کر آئے گا۔ ہمارے اقلیتی طبقہ میں جو رونق آنی چاہئے، وہ ان شاءاللہ بالکل آجائے گی۔ اگر اللہ کا کرم رہا تو ہم اس میں مزید اضافہ کرتے جائیں گے اور بجٹ میں بھی اضافہ کرتے جائیں گے جس کا میں آپ سے وعدہ کرتا ہوں۔

అధ్యక్షా, వారు తల, తోక లేని కొన్ని విషయాలు గురించి చెప్పారు. ఇంతకు ముందు శ్రీధర్ బాబు మాట్లాడారు. ఏమి మాట్లాడారో నాకైతే అర్థం కాలేదు. ఆర్థిక మాంద్యం ఉన్నట్లు కేంద్రం చెప్పలేదట. లోకమంతా చెబుతూ ఉంది. నేను ఒక బాధ్యతగల ముఖ్యమంత్రిగా బాజప్తా బడ్జెట్‌లో చెప్పిన వివరాలన్నీ కేంద్రం చెబితే ఎవరు చెబితే ఏంటి, ఉన్న మాట ఉన్నది. PEకి, REకి మధ్య గ్యాప్ ఉన్నది అంటే ఎట్లా, గ్యారెంటీగా ఉంటుందండి. ఉండకపోతే ప్రభుత్వ బడ్జెట్ ఎట్లా అవుతుంది? నాకు అర్థం కాదు. అదో ఆర్గ్యుమెంటా అధ్యక్షా. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనైనా ఆ విధంగా ఉంటుందా? It is a common feature of Budget making. ఆ మాత్రం పరిజ్ఞానం ఉండాలి. ఇక్కడ సమస్య ఏంటంటే, ఇవి చాలామందికి తెలియవు. ఎవ్వరూ కూడా పుట్టగానే నేర్చుకొని రారు. తెలుసుకోవాలి, కానీ మా మిత్రులు ఆ ప్రయత్నం చేయడం లేదు, అదే నా బాధ. తెలియకపోతే అంగీకరించాలి. అంగీకరించి నేర్చుకోవాలి గాని, మాకు తెలిసిందే మేము మాట్లాడుతాం అంటే ఊరుకుంటారా. అది తప్పు. ఇప్పటికైనా మా మిత్రులు ఆ వైఖరిని మార్చుకుంటే మంచిదని నేను మనవి చేస్తున్నాను.

ఈ పార్టీ ఎట్లా ఉంటుందంటే, ఏ రోటి కాడ ఆ పాట. ఇందాక శ్రీధర్ బాబు మాట్లాడినప్పుడు బాధ అనిపించింది. మా మంథని నీళ్లు అని వారంటున్నారు. ప్రపంచంలో ఎక్కడైన మంథని నీళ్లు, బాన్సువాడ నీళ్లు, సిద్దిపేట నీళ్లని వేరు వేరుగా ఉంటాయా? ఇప్పుడు అదే మాట మన మీద ఉన్న మహారాష్ట్ర వాళ్లు మాట్లాడితే మన గతేమి కావాలి. ఒక బాధ్యత గల శాసనసభ్యుడు, ఒక మంత్రి అలా ఆలోచించవచ్చా? ఇదెక్కడి congestion అధ్యక్షా? సింగూరు ప్రాజెక్టులో స్టాక్ ఉన్న నీళ్లను తీసుకువచ్చి ఎస్ఆర్ఎస్పిలో పంటలు పండిస్తుంటే మా జహీరాబాద్ నీళ్లని కాంగ్రెస్ పార్టీ వారు ధర్నా చేస్తారు. ఎస్ఆర్ఎస్పి నుండి మిడ్‌మానేరుకు మంచి నీళ్లను తీసుకువస్తే మా బాల్కొండ నీళ్లని ధర్నా చేస్తారు. ఇదెక్కడి కల్చరండీ నాకు అర్థం కాదు. ఇన్నేళ్లపాటు అధికారంలో ఉన్నారు, ఇంత చీపుగా మాట్లాడుతారా? మా ఇసుక పోయింది, మేము బజారున పడ్డాం, మా వనరులు పోయాయి అంటున్నారు. మీ వనరులు ఎక్కడికి పోయినవి? ఈరోజు సముద్రం లాగా మేడిగడ్డ బ్యారేజ్ తయారైంది. మీ మంథని నియోజకవర్గం మొత్తం వందశాతం పచ్చపడుతుంది.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

చిన్న కాళేశ్వరం మీరు అడగక ముందే మేము ఇచ్చాం, మీరు ఏమేమి చేశారో కనపడుతుంది కదా. ఎందుకు చేయలేదు, మీ కాలంలో బ్రహ్మాండంగా చేశారు. పథకాలు నిల్లు, కర్ఫ్యూలు ఇలా మూడు పువ్వులు ఆరు కాయలు లాగ వర్ధిల్లింది. చేనేత కార్మికులు ఆత్మహత్యల పాలైనారు. పాలమూరు జిల్లాలో బొంబాయి బస్సులు వచ్చాయి. పెరుగన్నం తిన్న రైతులు పురుగుల మందు తాగి చనిపోయారు. ఎవరు పుట్టించ్చారు? ఉన్న అడవులన్ని నాశనమై కలప స్మగ్లర్లు భయంకరంగా తయారైనారు. ఎవరు సృష్టించారు? కరెంటు కోతలు, ధర్నాలు ఎక్కడి నుండి వచ్చినవి? ఎవరి పుణ్యం? మీ 40, 50 ఏళ్ల పుణ్యమే కదా. మీరు కట్టిన ప్రాజెక్టులతో, పారి తెలంగాణ పచ్చబడితే మేమొచ్చి ఎండగొడుతున్నామా? మీది పెద్ద చరిత్రా? తొందర ఎందుకు పడతారు, మీ జమానాలో ఏమేమి అయిందో నేను మొత్తం చెబుతాను. ఏమేమి చేశారో అది కూడా చెబుతాను. వైఖరి మంచిది కాదని నేను అప్పీల్ చేస్తున్నాను.

జహీరాబాద్ నీళ్లు, మంథని నీళ్లు, బాన్సువాడ నీళ్లని ఉండవు. నీళ్లు ఎక్కడి నుండి వచ్చినా ప్రభుత్వం ఒక సమ దృష్టితో అందరిని ఆదుకోవాలి. అందరికి ఇబ్బంది కలుగకుండా చూడాలి. ప్రయత్నం చేసి, బ్యాలెన్స్ చేస్తాం. బాన్సువాడలో పంటలు ఎండిపోతే సింగూరు నుండి నీళ్లు తీసుకువచ్చి కాపాడుకున్నాం అధ్యక్షా. ఆ పంటలు ఎండిపోనీయం కదా. విశ్వ ప్రయత్నం చేస్తం కద. హుజూరాబాద్‌లో నేను, మంత్రి ఈటల రాజేందర్ వెళుతుంటే, జనం ఏమన్నారంటే వరి కోతలు మంచిగా కోసారు, పంటలు బాగా పండాయా అంటే, ఇవి కేసిఆర్ వడ్లు అన్నారు. కేసిఆర్ వడ్లేంటయ్యా, మీదో కథ అన్నాను. దానికి వారు ఏమన్నారంటే, మీరు నీళ్లు తీసుకొచ్చినందుకు కాంగ్రెస్ వాళ్లు ధర్నా చేస్తే మేము చూశాం అందుకే పంటలు పండినవి అని చెప్పారు. అది శ్రీధర్ బాబు గారి జిల్లా. మన పరిధిలో ఉన్న నీళ్లను సర్దుబాటు చేసి, కాపాడే ప్రయత్నం చేస్తాం. మన పరిధి దాటినప్పుడు పక్క రాష్ట్రం వెళ్లైనా గడ్డం పట్టుకుంటాం. ఈ సంవత్సరం ఎండాకాలంలో జూరాలలో నీళ్లు తక్కువ పడితే కర్ణాటక వెళ్లి బ్రతిమిలాడితే వారు 3 టిఎంసిలు ఇచ్చారు. మనకు ఆల్‌మోస్ట్ 1 టిఎంసిల నీళ్లు జూరాలకు వచ్చాయి. ఎండాకాలంలో కూడా బ్రతికినాం. అది ప్రభుత్వాలు వ్యవహారం చేసే పద్ధతి. దాన్ని కూడా వారు కాలు దగ్గర కర్ర పెట్టి మాట్లాడుతారు. అది కరెక్ట్ కాదు.

అధ్యక్షా, ఇక్కడ బాధపెట్టే విషయం ఏమిటంటే, వాళ్లకు ఉన్న మానసిక వ్యవస్థే మాకు ఉందని వారు అనుకుంటున్నారు పాపం. అది వాళ్ల ప్రాబ్లమ్. వాళ్ల పరిస్థితి ఏంటంటే, 2004 వాళ్ల మేనిఫెస్టో, 2009 కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో జూన్ 1, 2009 నుంచి రాష్ట్ర ప్రజలకు నిరంతరాయంగా 24 గంటల పాటు విద్యుత్తు సరఫరా చేస్తామన్నారు. చేయలేదు. చరిత్ర. రైతులకు 9 గంటలపాటు ఉచిత విద్యుత్తు ఇస్తామన్నారు. 3,4 గంటలు కూడా ఇవ్వలేదు. నేనే రాజీవ్ రహదారి మీదకు వచ్చి ధర్నా చేశాను. ప్రతి నెల పేదలకు 6 కిలోల రేషన్ బియ్యం ఇస్తామని, 4 కిలోలు మాత్రమే ఇచ్చారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత 6 కిలోలు ఇస్తున్నాం. ఇదేనా మీ ఎన్నికల వాగ్దానం? మీరు భంగం చేశారు.

1.00 మ. ప్రతి ఇంటికి గ్యాస్ కనెక్షన్ కల్పిస్తామని చెప్పారు కల్పించలేదు. వంట గ్యాస్ ధరలు సగానికి తగ్గిస్తామని చెప్పారు. తగ్గించపోగా 2004వ సంవత్సరంలో 261రూపాయిలుగా ఉన్న సిలిండర్ ధరను 2014 వ సంవత్సరానికి వచ్చేసరికి 479 రూపాయలకు పెంచారు. అంటే 82.31 శాతానికి పెంచారు. అది 2004, 2009 వ సంవత్సరపు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో. కొత్త ఆయకట్టు నిర్మించి 25లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. అది కూడా

చేయలేదు. అందరికీ పక్కా ఇళ్లు మా లక్ష్యం గుడిసెలు లేని రాష్ట్రంగా మార్చుతాం అన్నారు. మార్చలేదు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యనందిస్తాం అన్నారు. కనీసం ఆ దిశగా ప్రయత్నం కూడా చేయలేదు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాలని గోండు, చెంచు, ఆదివాసి, కోయ, లంబాడ సోదరులు కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక దశాబ్దాల నుంచి పాదయాత్ర చేసారు, దరఖాస్తులు చేశారు, దండాలు పెట్టినా అటువంటి చర్యలు తీసుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మా ప్రభుత్వం మూడువేల తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామని సగర్వంగా తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచీల నుంచి హర్షధ్వానాలు)

నేను చెప్పేది సత్యాలు. వారిలాగా మాట తప్పడం, మభ్య పెట్టడం, ఎన్నికల సమయంలో అసత్యాలు చెప్పడం లాంటి అలవాటు మాకు ఉన్నదని వారు అనుకుంటున్నారు. మేము అలా చేయడం లేదు. ఒక రవ్వ వెనకా ముందు చెప్పింది చెప్పినట్టుగా చేస్తున్నాము.

సభ్యులు భట్టి విక్రమార్కగారు ఇళ్ల గురించి లొల్లి చేస్తున్నారు. నేను శాసన సభాముఖంగా, ఎన్నికల సభల్లోనూ చెప్పినా, మా ప్రభుత్వం నిర్మిస్తున్న ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మీరు నిర్మించిన ఏడు ఇళ్లతో సమానం. మేము రెండు లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామంటే మీరు నిర్మించిన పద్నాలుగు లక్షల ఇళ్లతో సమానం. తొందరపడి ఇళ్ల నిర్మాణాలు చేయమని స్పష్టంగా చెప్పాము. ఆ ఇళ్ల పేరు మీద మేము భోజనం చేయమని చేప్పాము. మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రితో సహా మీరు పెట్టుకున్న అధికారాలను మేము కోల్పోయాము. లబ్ధిదారులను ఎంపిక ప్రజాప్రతినిధులకు కాకుండా లాటరీ విధానం ద్వారా జిల్లా కలెక్టర్లు ఎంపిక చేస్తారని చేప్పాము. ఎల్లయ్యకు వస్తే ఏమి, పుల్లయ్యకు వస్తే ఏమని ఆత్మవంచన చేసుకున్నాము. మంత్రి జగదీశ్వర్ రెడ్డి గారి నియోజకవర్గమైన సూర్యాపేటలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ప్రారంభోత్సవం కార్యక్రమానికి వెళ్లినప్పుడు ఒక ముస్లిం సోదరుడు వచ్చి నా కాళ్లు పట్టుకొని విడవడం లేదు. కొట్టడానికి వస్తున్నాడనుకున్నా. సార్ ఈ ఇల్లు నాదే. లాటరీ విధానం ద్వారా వచ్చింది. ఇలాంటి ఇల్లు వస్తుందని నా జన్మలో కూడా నేను అనుకోలేదు. అంతకు ముందు ఇల్లు కావాలంటే పైరవీకారులను పట్టుకోవాలి, తిరగాలి, పెద్ద గందరగోళంగా ఉండేది. ఇప్పుడు నాకు తెలియకుండానే ఇల్లు వచ్చింది, సర్టిఫికేట్ ఇచ్చారు సార్ అని చెప్పాడు. మా మంత్రి జగదీశ్వర్ రెడ్డి గారిని శభాష్ అని పొగిడి వచ్చాను. మా ఎమ్మెల్యేలందరికి అదే విజ్ఞప్తి చేస్తున్నాను. నియోజకవర్గంలో ఏ మండలంలో, ఏ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించాలో ఎంపిక చేసే బాధ్యత శాసన సభ్యులకు ఉంది. లబ్ధిదారుల ఎంపిక మాత్రం మేము చేయడంలేదు.

అదేవిధంగా ప్రజలకు మేము వాగ్దానం చేసినట్లుగా పట్టణ, మండల, గ్రామాల్లో సొంత ఇంటి స్థలం కలిగి ఉన్నవారికి ఎంత డబ్బు కావాలో డబుల్ బెడ్ రూమ్ పథకంలో చేస్తామని చెప్పిన విధంగా కచ్చితంగా చేస్తామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ఒక క్రమ పద్ధతిలో నిధుల లభ్యతను అనుసరించుకొని నిర్మించుకుంటూ పోతామని తెలియ జేస్తున్నాను. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించిన దగ్గర తృప్తిగా ఉంది. పేదవారు మాకు ఇళ్లు లేదనే చింతన లేకుండా ఉండే విధంగా రెండు తరాలు అనుకునే విధంగా నిర్మిస్తున్నామని తెలుపుతున్నాను. భగవంతుని దయ వల్ల విజయవంతంగా ముందుకు సాగుతుంది.

అతి త్వరలో కొల్లూరులో 16వేల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. ఈ మధ్యనే హౌజింగ్ మినిస్టర్ ప్రశాంత్‌రెడ్డిగారు సందర్శించి వచ్చారు. వాటిని అతిత్వరలో ప్రారంభించబోతున్నాను. నాలుగువేల కోట్ల రూపాయల పాత బకాయిలను మాఫీ చేశాము. ప్రజలకు రుణ బాధ పోయింది.

సభ్యులు విక్రమార్కగారు ఉద్యోగాలు రాలేదని చేప్పారు. నాకు చాలా బాధ కలిగించింది. 1,44,382 ఉద్యోగాలకు క్యాబినెట్ అమోదిస్తే 1,17,714 ఉద్యోగాలు భర్తీ చేశారు. మిగిలిన వాటికి ప్రాసెస్ జరుగుతుంది. జూనియర్ లెక్చరర్ల నియమకాల్లో, రెగ్యులరైజేషన్ విషయంలో, సింగరేణి కారుణ్య నియామకాల్లో ఈ గొప్ప వ్యక్తులే కోర్టులో కేసులు పెడుతున్నారు. క్రింద మంట పెట్టాలి నెత్తిమీద చేయి పెట్టాలి. నేను చెబుతుంటే వారికి బాధ కల్గించవచ్చు కానీ వారికి నిజం తెలుసు. కాబట్టే ప్రజలు వారిని వ్యతిరేకించారు. వారు చెప్పిన సత్యదూరమైన విషయాలకు నేను చెప్పిన మాటలు రుజువు.

ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ఐటీ సెక్టార్‌లో, ఇండస్ట్రియల్ సెక్టార్‌లో లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చాయి. లేకపోతే ప్రజలలో చాలా అశాంతి ఉంటుంది. మీ ప్రభుత్వం హయాంలో చేసిన విధంగా కాకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్నాము. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమలలో పనిచేసే

కార్మికులే కాకుండా, ఆయా పరిశ్రమల యాజమాన్య సంఘాలైన FICCI, CII ప్రతినిధులు ఇందిరా పార్కు దగ్గర నాణ్యమైన విద్యుత్తు కోసం దర్నా చేసేవారు. పటాన్ చెరువు, సభ్యులు జగ్గారెడ్డి నియోజకవర్గం సంగారెడ్డిలో, జహీరాబాద్ ప్రాంతాల్లోని పరిశ్రమల్లో మూడు షిఫ్టుల్లో పనులు నడుస్తున్నాయి. కార్మికుల కడుపు నిండుతోంది. నేను చెప్పేది నిజం.

కాబట్టి జాబ్స్ అంటే మొత్తం గవర్నమెంట్ జాబ్స్ ఇవ్వరు. అది కూడా మేము చెబుతున్నాం. ఏందుకు ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదు. మేము బుడ్డోళ్లం. అయిదవ సంవత్సరం దాటి ఇప్పుడు అరవ సంవత్సరంలో ప్రవేశించాము. వారు ఈ దేశాన్ని ఎన్ని సంవత్సరాలు పరిపాలించారు. ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేంత ఘనులైతే మొత్తం మీరే ఇవ్వాల్సి ఉండే, ఏందుకు ఇవ్వలేదు. ఎంత శాతం జనాభాకు ఉద్యోగాలు ఇచ్చారు, ఎన్ని ఇళ్లకు ఉద్యోగాలు ఇచ్చారు? గుండె మీద చేయి పెట్టుకొని ఆత్మ విమర్శ చేసుకోవాలి.

దాదాపు రెండు దశాబ్దాలు పరిపాలించిన టీడీపీ ఎందుకు ఇవ్వలేదు. లేదా భారతదేశాన్ని పరిపాలించే మరే ఇతర ప్రభుత్వాలు ఎందుకు ఇవ్వలేదు. నిరుద్యోగులకు ఎన్ని రోజులు మభ్యపెడుతాం? రాజకీయ అవసరాల కోసం పార్టీలు నకిలీ ధర్నాలు చేసి ఎన్ని రోజులు మోసం చేస్తాం. రాజకీయ పార్టీలకు బాధ్యత ఉండాలి. సమాజాన్ని ఒక పాజిటివ్ దృక్పథంతో నడపాలి. భారతదేశంలో ఇదో పెద్ద ఫ్యాషన్ అయిపోయింది. ఉదాహరణకు ఒక ప్రభుత్వం బస్ చార్జీలను కొంత మేర పెంచగానే ఏదో అయిపోయినట్లు బస్ డిపోల దగ్గర ఉదయాన్నే వెళ్లి ధర్నా చేపడతారు. ఈ విధంగా ధర్నాలు చేసిన పార్టీలే అధికారంలోకి వచ్చిన తదనంతరం బస్ చార్జీలు ఎప్పుడైనా తగ్గించిన చరిత్ర ఉందా?

1.10 మ. ఇదొక ఫ్యాషన్ అయిపోయింది, ఇదొక అలవాటై పోయింది, అదే పద్ధతిలో వాళ్లు మాట్లాడుతున్నారు. రొటీన్ అయిపోయింది. ఉద్యోగాలు వస్తున్నాయా అన్నారు, ఎందుకు రాలేదు, మొత్తం 1.17 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఇంకొక 30 వేల మందికి సంబంధించి ప్రాసెస్ జరుగుతోంది. ఇంకా కూడా ఎక్స్‌ప్లోర్ చేస్తున్నాం. ఎ.పి. నుంచి మనకు వచ్చినవి కాకుండా50 వేల నుంచి 52 వేల కొత్త ఉద్యోగాలకు మంజూరీ ఇచ్చాం. 9వేల మందికి గ్రామ పంచాయతీ కార్యదర్శులుగా ఇచ్చాం. అధ్యక్షా, తమరు వ్యవసాయ శాఖామంత్రిగా ఉన్నపుడే మూడు, నాలుగు వేల మందికి ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌గా ఇచ్చాం. ఎక్కడెక్కడ అవసరాలున్నాయో అక్కడక్కడ ఇచ్చుకుంటూ పోతున్నాం. విద్యుత్తు బోర్డులో 22 వేల మందికి ఇచ్చాం. మీరు వాళ్లను బిక్షగాళ్ల క్రింద ఉంచారు, ఆకలితో చంపారు. కానీ మేము 22 వేల మందికి విద్యుత్తు బోర్డులో ఉద్యోగాలు ఇచ్చాం. ఆర్టీసిలో మూడు, నాలుగు వేల మందికి ఇచ్చాం. సింగరేణి కాలరీస్‌లో ఏడున్నర వేల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. ప్రభుత్వంలో దాదాపు 92 వేల మందికి ఇచ్చాం. ఇవన్నీ ఫ్యాక్ట్స్, కావాలంటే వివరాలు టేబుల్ మీద పెడతాం. ఏయే డిపార్టుమెంటులో ఎన్ని ఇచ్చామో సభ్యులు పరిశీలన చేసుకోవచ్చు. ఇవన్నీ కూడా లెక్కలు, మేము తప్పు చెప్పడానికి వీలులేదు. ఇంకా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పాటు చేశాం, పోలీసు డిపార్టుమెంటు పెరిగింది. అన్ని డిపార్టుమెంట్లు పెరుగుతున్నాయి. తప్పకుండా ఇంకా రిక్రూట్‌మెంటు చేస్తాం, ఎక్కడెక్కడ అవసరమైతే ఆమేరకు చేస్తాం. కానీ లేని భ్రమల్లో తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించడం మంచిది కాదు.

నిన్న నాకు కోపం తెప్పించిన దాంట్లో ఎస్‌సి ఫండ్స్ గురించి భట్టి విక్రమార్క చేసిన ఆరోపణ ఒకటి. ఇది కొంత పెద్ద ప్రక్రియ, laborious exercise. విక్రమార్కగారు straight away ఒక నింద పెట్టారు. It is a trash, totally false. సబ్‌ప్లాన్ నిధులను డైవర్ట్ చేశారన్నారు. ఇదొక అలవాటై పోయింది. అధ్యక్షా, తమరు మంత్రిగా ఉన్నపుడు గౌరవనీయులు మధుసూదనాచారి గారు స్పీకర్‌గా ఉండేవారు. సబ్‌ప్లానులో ఖర్చు పెట్టిన ప్రతి నయాపైసా వివరాలు పెన్‌డ్రైవ్‌లో పెట్టి మొత్తం గౌరవ సభ్యులకు ఇచ్చాం. ఎవరి నియోజకవర్గం వివరాలు వాళ్లు చెక్ చేసుకోండి, అందులో తప్పుంటే మేము సవరించుకుంటామని చెప్పాం. ఇవి కరెక్టుగా ఉన్నాయని చాలా మంది చెప్పారు, తప్పు జరిగిందని ఎక్కడి నుంచీ రాలేదు. ఎస్సీ జనాభా 15.45 శాతం ఉంటే, ఖర్చు పెట్టింది 15.91 శాతం . ఎస్టీ జనాభా 9.08 శాతం ఉంది, ప్రభుత్వం ఖర్చు పెట్టింది 9.32 శాతం. ఇది పైసా పైసా లెక్క. శాసన సభ్యులకు మళ్లీ ఈ వివరాలు ఇస్తాం. ఏ జిల్లాలో, ఏ మండలంలో, ఏ గ్రామంలో దేనికోసం ఖర్చు పెట్టామో ఒక్కొక్క రూపాయి లెక్క మాదగ్గర ఉంది. అంతులేని ఆరోపణలు చేస్తున్నారు కాబట్టి ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణారావు గారికి చెప్పాను. వారు చాలా కేర్‌ఫుల్‌గా ఆలోచించి ఒక వింగ్ పెట్టారు. ఎక్కడికక్కడ లెక్కలు తీసి పెడుతున్నారు. అణచివేయబడ్డ జాతి, బాధలో ఉన్నారు. తప్పకుండా మనందరమూ వాళ్ల గురించి

ఆలోచించవలసిందే. రాష్ట్రం బాగు పడుతుందని నేను చెబుతున్నాను. తప్పకుండా బాగుపడుతుంది. కోటి ఎకరాలకు నీళ్లు వస్తాయి. అయినా కూడా నా తరఫున, తెలంగాణ సమాజం తరఫున, భారతదేశ సమాజం తరఫున As a Chief Minister, I am confessing on behalf of the society. యస్, ఈ సంఘంలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దళితులకు అన్యాయం జరిగింది. వంద శాతం జరిగింది, అందులో డౌటే లేదు. నేను మా లెజిస్లేచర్ పార్టీ మీటింగుల్లో కూడా చెబుతున్నాను. మనం ఎంత చేసినా ఆ విషయంలో మాత్రం బాధ మిగిలే ఉంటుంది. వీళ్లు ఎందుకు పైకి రారు, ఏమి చేద్దామని ఆలోచిస్తున్నాం. రెండోసారి మనకు ప్రజలు అధికారం ఇచ్చారు. మనం సీరియస్‌గా ఆలోచించాలి. మాలో మేము దీని మీద మథన పడుతున్నాం. How to overcome this problem? అన్యాయం జరిగిన మాట వాస్తవం. వాళ్లను చాలా వేధింపులకు గురి చేశారు. మీరు ఊరి బయట ఉండమని చెప్పారు. అంటరాని వాళ్లని చెప్పారు. సోషల్ స్టిగ్మా పెట్టారు. అది చాలా దహించి వేసే బాధ. అనుభవిస్తే తప్ప అర్థం కాదు. కాబట్టి ఆ దళితులను పైకి తేవడానికి యథాశక్తి దేవుడు ఇచ్చినంతలో, నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను కాబట్టి, ఆ conscious ఉంది కాబట్టి ఆ లోపం జరగనీయడం లేదు. ఫండ్స్ డైవర్ట్ కానీయడం లేదు. ఏవైనా ప్రతిపాదనలు వస్తే ఒప్పుకోవడం లేదు, సారీ అని చెబుతున్నాం. పది రూపాయలు ఎక్కువ ఇవ్వమని చెబుతున్నాం.

మీ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ పిల్లలకు ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్ ఉండెనా? ఒక్కరికైనా ఇచ్చారా? కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, 23 మందికి మంజూరు చేస్తే ఒక రూపాయి కూడా ఇవ్వలేదు. కాగితం మీదే మంజూరు చేశారు. ఆ దరఖాస్తులు నాకు వస్తే, పది లక్షల చొప్పున నేను ఇచ్చాను. మా కార్యాలయంలో స్పెషల్ సెక్రటరీగా ఉన్న భూపాల్‌రెడ్డి గారు సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారి. ఆయన మా పాత మెదక్ జిల్లాకు చెందిన అధికారి. ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్ మీద చర్చ జరుగుతున్న సందర్భంలో ఆయన ఏమన్నారంటే, సార్, ఇది మంచి పథకం, పిల్లలు విదేశాలలో చదువుకుంటారు, కొన్ని దేశాలకు మాత్రమే ఉంది, ఇంకా కొన్ని దేశాలను పెట్టాలని కోరితే, నేను చర్చ జరిపి, చీఫ్ సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీ గార్లను రిక్వెస్టు చేసి, అడ్డంకులన్నీ తొలగించి పది లక్షలుంటే ఆ మొత్తాన్ని ఇరవై లక్షలు చేశాం. ఠంచన్‌గా ఇస్తున్నాం, దాదాపు పదకొండు వందల మందికి ఇచ్చాం. వాళ్లు ఇండియాకి వచ్చినపుడు నన్ను కలిసి పోతారు. థ్యాంక్స్ చెబుతున్నారు, సార్, మీ పుణ్యాన మేము విదేశాలలో చదువుకున్నామంటారు. ట్రైబల్ పిల్లలు కావచ్చు, ఎస్సీ పిల్లలు కావచ్చు, వాళ్లకు పైలట్ ట్రెయినింగ్ అవకాశం వస్తే ఆ ఖర్చు భరించే స్థోమత వారికి ఉండదు. క్రీడాకారులుగా పాల్గొనే అవకాశం వస్తే ఖర్చులు భరించే స్థోమత లేదు. అంతకు ముందు క్రీడల మంత్రిగా ఉన్న పద్మారావు గారు కావచ్చు, ఇప్పుడున్న మంత్రి కావచ్చు, పిల్లలకు ప్రోత్సాహకాలు ఇస్తూనే ఉన్నారు. దళితుల గురించి టిఎస్ ప్రైడ్ పెట్టి ఫండ్స్ ఇస్తున్నాం. న్యాక్‌లో శిక్షణ ఇప్పించి పరిశ్రమలు ఏర్పాటు చేసుకోమని చెబుతున్నాం. ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌లో వారికి స్థలం రిజర్వ్ చేస్తున్నాం. ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని చేస్తున్నాం, ఇంకా కూడా చేస్తాం. దళితులను ఆదుకునే విషయంలో భారతదేశంలో మనం ఛాంపియన్ కావాలని మా లెజిస్లేచర్ పార్టీ మీటింగులో చెప్పాను. మాకు కన్‌సర్న్ ఉంది. ఎందుకంటే వాళ్లు అణచివేయబడ్డారు. వివక్షతకు గురయ్యారు. వాళ్ల మనసులో బాధ ఉంది. తప్పకుండా వాళ్ల హక్కుల గురించి అడగవలసిందే, కాదని మేము అనం. సమాజం కూడా సిగ్గుతో తల దించుకోవలసిందే. వాళ్లను అలా పక్కన పెట్టి తప్పు చేశాం కాబట్టి ఆ కాస్ట్‌ను సమాజం భరించాలి. వాళ్లను మన స్థాయికి తెచ్చుకోవాలి. అది తెలివి గల సమాజం చేసే పని. మాకు ఆ సోయి ఉంది. దేవుడు ఇచ్చిన శక్తి మేరకు ఆ ప్రయత్నం తప్పకుండా చేస్తాం. మాకు సిన్సియారిటీ ఉంది. దయచేసి చేసే వాళ్ల మీద అనవసరంగా నింద పెట్టవద్దని భట్టి విక్రమార్క గారిని కోరుతున్నాను. మమ్మల్ని నెర్వస్ చేయవద్దు. ఎందుకంటే, పదేళ్లలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు పెట్టిన ఖర్చు రూ.20,653 కోట్లు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర) :- సార్, చాలా సంతోషం. ముఖ్యమంత్రి గారికి ఈ రాష్ట్రంలో ఉన్న దళితుల అభ్యున్నతి కోసం ఖర్చు పెట్టాలనే ఆలోచన ఉందని చెప్పినందుకు నేను స్వాగతిస్తున్నాను. కాకపోతే మన కంపేరిజన్ ఈ రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి చేసుకుంటే బాగుంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నపుడు చివరి సంవత్సరంలో మనం చట్టం తెచ్చుకున్నాం. అంతకు ముందు సబ్‌ప్లాన్ మాట మాత్రమే ఉంది తప్ప యాక్ట్ లేదు. దీని మీద కంపల్సరీగా ఖర్చు పెట్టాలని చెప్పే చట్టం లేదు. 2013-14 లో చట్టం తెచ్చుకున్నాం. తర్వాత రాష్ట్ర విభజన జరిగింది. విభజన జరిగిన తర్వాత మొదటి రెండు

సంవత్సరాల వరకు రాష్ట్రం కూడా ఈ చట్టాన్ని అడాప్ట్ చేసుకోలేదు. బహుశా మూడో సంవత్సరం అనుకుంటా, ఇదే సభలో గట్టిగా చర్చ జరిగిన తర్వాత మీరు పిలిచి, దాన్ని స్పెషల్ డెవలప్‌మెంటు ఫండ్‌గా మార్చి అప్పటి నుంచే మొదలు పెట్టారు. మొదలు పెట్టినప్పటి నుంచీ మేము ఫండ్స్ డైవర్ట్ చేయలేదు, తు.చ.తప్పకుండా అలాట్ చేసిన డబ్బంతా ఖర్చు పెట్టామని మీరు చెబితే, నాకు కొన్ని సందేహాలున్నాయి. మీరు మాట్లాడిన తర్వాత వాటిని మీ దృష్టికి తీసుకొస్తాను. నేను ఎల్ఓపి అయిన తర్వాత మొదటి లేఖ రాసిందే సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి. నోడల్ అధికారిగా మీరున్నారు, ఈ చట్టం వచ్చిన తర్వాత అన్ని శాఖలలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఏ రకంగా ఖర్చు పెడుతున్నారు, ఎంత డైవర్ట్ అవుతోంది, పూర్తిగా ఖర్చు పెడుతున్నారా లేదా మీ శాఖ ద్వారా తెలుసుకొని మాకు సమాచారం ఇవ్వమని అడిగాము. ఈనాటికి కూడా సమాచారం రాలేదు. ఒక వాళ్లు నిజంగా ఖర్చు చేసి ఉంటే మాకు సమాచారం వచ్చేది. మధ్యలో రెండు, మూడుసార్లు ఫోను కూడా చేసి అడిగాను. కానీ ఇంతవరకు రాలేదు. అధికారిక లెక్కలు పెట్టండి. నోడల్ ఏజన్సీ మీటింగు పెట్టండి, చర్చించండి, డైవర్ట్ చేశారా లేదా అన్నది దాని ద్వారా తెలుస్తుంది.

శ్రీ కె.చంద్రశేఖర రావు:- నేను తప్పకుండా ఈవిషయంలో సపోర్టు చేస్తాను. ఎందుకంటే మాకు కన్‌సర్న్ వుంది. పొడిపొడిగా మాటలు చెప్పి తప్పించుకునే అలవాటు మాకు లేదు. వారు లేఖ రాసినపుడు, that too LoPగా రాసినపుడు, ఆ సెక్రటరీగారు సమాచారం ఇవ్వకపోతే అది తప్పు. ఇప్పుడే నేను ఫైనాన్స్ సెక్రటరీ గారిని రిక్వెస్టు చేశాను. గౌరవ సభ్యులు ఎవరు లేఖలు రాసినా వివరాలు తప్పకుండా ఇవ్వాలి. అందులో ఒక శాసనసభా పక్ష నాయకుడు అడిగితే తప్పకుండా ఇవ్వాలి. ఇవ్వలేదు అంటున్నారు, that is a mistake. దాన్ని కరెక్టు చేస్తాం. నేను వారిని ప్రార్థిస్తున్నాను. ఈ వాదోపవాదాలు ప్రక్కన పెడదాం. మన దళితులు పైకి రావాలి. పాజిటివ్‌గా వచ్చి తీరాలి. దానికి కాంక్రీట్ మార్గాలు వేయాలి. గిరిజనుల విషయంలో కూడా మనం సిన్సియారిటీతో ఉండాలి. ఇప్పుడు ఆదివాసీలు మొత్తుకుంటున్నారు. మాకు అన్యాయం జరిగింది, సవరించాలని అక్కడక్కడ కొట్లాటలు జరుగుతున్నాయి. అది కూడా మనం నివారించాలి. భట్టి విక్రమార్క గారు సీనియర్ ఎమ్మెల్యే, వారికి ఎక్స్‌పోజర్ ఉంది. వారి బ్రదర్ అనంత రాములు దగ్గర నుంచి నాకు తెలుసు. కాజ్ మీద ఫైట్ చేసే ఫ్యామిలీ వాళ్లది. అందులో డౌటే లేదు. అధ్యక్షా, ఈరోజు తమరు కొన్ని అసెంబ్లీ కమిటీలను ప్రకటించినట్లున్నారు. మనం వివిధ రకాల కమిటీలను వేస్తుంటాం. ఎస్సీ, ఎస్టీ కమిటీలను కూడా ఏర్పాటు చేస్తుంటాం. అవి కూడా తమషాగా, రొటీన్‌గా అయిపోయాయి. నేను భట్టి విక్రమార్క గారిని కోరుతున్నాను. కాంగ్రెస్ శాసనసభా పక్ష నాయకులుగా మీరు దయచేసి ఆ మీటింగులకు హాజరుకండి. అధ్యక్షా, ఆమేరకు వారిని తమరు అనుమతించండి. విక్రమార్క గారూ, మీరొక ఒక పార్టీ శాసనసభా పక్ష నాయకులుగా ఉన్నారు కాబట్టి అందరితోబాటు మీరు కూడా కూర్చోండి, మిస్టేక్స్ ఉంటే బయటపెట్టండి. బయటకు రావాలి, ఆ తప్పులు అధికారులు చేయకుండా ఉండాలి. తప్పులు చేస్తే, వారిలో భయోత్పాతం కలిగేలా ఒకరిద్దరి మీద చర్యలు తీసుకుందాం. సమావేశాలకు ఫైనాన్స్ సెక్రటరీ, మిగతా అధికారులను రప్పించండి. నేను చీఫ్ సెక్రటరీ గారిని కూడా రిక్వెస్ట్ చేస్తాను. ఎప్పుడు ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ కమిటీల మీటింగులకు పిలిచినా, అందరు అధికారులు విధిగా హాజరు కావాలి. వాళ్లు కోరిన లెక్కలన్ని ఇవ్వాలి. ప్రతి పైసా లెక్క ఇవ్వాలి. మనం అనుకున్న లక్ష్యం చేరాలంటే కొంత చిత్తశుద్ధితో చేయాలి. వారు చెప్పిన ఇంకొక మాటతో నేను ఏకీభవిస్తున్నాను. వాస్తవానికి దళితుల విషయంలో అంతకు ముందు వాయిసే లేదు. కొంచెం చదువుకున్న వాళ్లు, కొంత మేధావి వర్గం ఏర్పడిన తర్వాత, 30 ఏళ్ల క్రితం అనుకుంటా, If I am not wrong, వాళ్లంతా ఇందిరాగాంధీ గారిని రిక్వెస్ట్ చేస్తే అప్పుడు వారు ఒక ఫార్ములా తెచ్చారు. అది 15 పాయింట్ ఫార్ములా అనుకుంటా, నాకు సరిగా జ్ఞాపకం లేదు.

1.20 మ. అందులో ఇందిరాగాంధీ గారి నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం మొత్తం దేశంలోని ఎస్.సి, ఎస్.టిల అభివృద్ధికి సంబంధించి గైడ్‌లైన్స్ ఇచ్చింది. ఆ తదనంతరం సదరు మార్గదర్శకాలను అమలు చేసిన రాష్ట్రాలు అమలు చేశాయి, చేయని రాష్ట్రాలు చేయలేదు. మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ చట్టాన్ని అమలులోకి తెచ్చినప్పటికీ ఆ చట్టం అంత క్లారిటీ లేదని భావించి, to have more clarity సబ్‌ప్లాన్ చట్టాన్ని ఇంకా పటిష్టం చేయాలని భావించి ఎలాంటి భేషజాలకు పోకుండా దళిత శాసనసభ్యులతో ప్రగతి భవన్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని చర్చించి ఒక నిర్ణయానికొచ్చి తెలంగాణ contextలో చట్టానికి సవరణలు చేసుకున్నాము. చట్టాన్ని సవరించుకున్నప్పటి నుంచి సబ్‌ప్లాన్ నిధులు ఒక్కరూపాయి కూడా డైవర్ట్ చేయలేదు.

J. 130-9

ఆ లెక్కలు కూడా మీకందరికీ అందించమని ఆదేశించాను. భట్టిగారు సబ్‌ప్లాన్ లెక్కలకు సంబంధించి లేఖ రాసినప్పటికీ సమాధానం రాలేదని చెప్పారు. సమాధానం రాకపోతే something is happening అనే అనుమానం ఎవరికైనా కలుగుతుంది. I agree with you. I go with you. భట్టి గారి లేఖకు రిప్లై పంపించమని నేను ఇప్పుడే ఫైనాన్స్ సెక్రటరీ గారికి చెప్పాను. సబ్‌ప్లాన్ నిధులు డైవర్ట్ చేయలనే ఆలోచన ఏ అధికారికి రాకుండా ఉండడానికి ఇంకా పటిష్టమైన సూచనలు చేయాలని కోరుతున్నాను. ఎస్.సి, ఎస్.టిలు ఆశించిన లక్ష్యాలు నెరవేరాలి కాబట్టి అందులో ముఖ్య పాత్ర పోషించి చేయమని కోరుతున్నాను. కానీ ఇప్పుడు నేను కంపారిజన్ చెప్పక తప్పదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మా ప్రభుత్వమే అధికారంలో ఉన్నది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ కింద రూ.20వేలా 653 కోట్లు ఖర్చు చేస్తే మా ప్రభుత్వం రూ.54వేలా 350 కోట్లు ఖర్చు చేసింది. మా ప్రభుత్వం ఖర్చు చేసిన రూ.54వేలా 350 కోట్లకు సంబంధించిన ప్రతి రూపాయి లెక్క అందరికీ ఇస్తాము. ఒకవేళ అప్పటికీ లోపముంటే I am promising to the august House and also to Sri Bhatti Vikramarka Garu - చట్టంలో మనం ఒకటి పొందుపర్చాము. ప్రభుత్వం తప్పించుకోకుండా, నెపాలు చెప్పకుండా ఈ సంవత్సరం సబ్‌ప్లాన్‌కు కేటాయించిన బడ్జెట్ ఒకవేళ పూర్తిగా ఖర్చు చేయలేకపోతే మరుసటి సంవత్సరానికి క్యారీ ఫార్వర్డ్ చేయాలని చెప్పిన విధంగా సిన్సియర్‌గా అమలు చేస్తామని నేను హామీ ఇస్తున్నాను. ఈ మాట నేను ఎందుకు చెప్పానంటే భట్టిగారు సబ్‌ప్లాన్ నిధుల గురించి చెప్పిన మాట సరిగా లేదు. ఇది అణగారిన ప్రజలకు సంబంధించిన అంశం కాబట్టి నేను విమర్శలకు పోదల్చుకోలేదు. సభ్యులందరం ఓపెన్ మైండెడ్‌గా ఉంటేనే వారి జీవితాలలో వెలుతురు వస్తుంది.

భట్టి గారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నుంచి కేవలం పది, పన్నెండు కోట్ల రూపాయలే వస్తాయి కదా ఎందుకు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని అన్నారు. ఓట్ ఆన్ అకౌంట్ అంటే సింపుల్ ఎథిక్స్ నేను కూడా మా ఫైనాన్స్ సెక్రటరీ, మా చీఫ్ సెక్రటరీని అడిగిందేమిటంటే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఎందుకు, ఫుల్ బడ్జెట్ ప్రవేశపెడితే సరిపోదా అని అడిగితే వారు చెప్పిందేమంటే అది ఒక నీతికి సంబంధించిన విషయం, ఎన్నికలకు పోతూ సాధారణంగా ఫుల్ బడ్జెట్ పెట్టరు. మన రాజ్యాంగంలో ఫుల్ బడ్జెట్ పెట్టకూడదనే నిబంధన ఎక్కడా లేదు. As a Government సంపూర్ణ అధికారాలు ఉన్నప్పటికీ ఎన్నికలకు పోతూ ఫుల్ బడ్జెట్ పెడితే ఒకవేళ ఉన్న ప్రభుత్వం ఓటమి చెంది కొత్త ప్రభుత్వం అధికారంలోకి వస్తే బాగుండదనే ఉద్దేశంతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టే ఆనవాయితీ ఉన్నదని చెప్పారు. Budget is a budget. అందులో ఎలాంటి తేడా ఉండదు. ఫుల్ బడ్జెట్ అంటే ఏమి బ్రహ్మ పదార్థం ఉండదు.

అదే విధంగా భట్టి గారు మాట్లాడుతూ 50 పడకల ఆసుపత్రులకు సరఫరా చేసే మందులే 100 పడకల ఆసుపత్రులకు సరఫరా చేస్తున్నారని చెప్పారు. నూటికి నూరు శాతం అది సత్యదూరమైన విషయం. మందుల కొనుగోలుకు సంబంధించి రూ.146 కోట్ల బడ్జెట్ ఉన్నది. టీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది రూ.440 కోట్లు. మన రాష్ట్రంలో మేం అధికారంలోకి వచ్చిన తరువాత ఆసుపత్రుల పరిస్థితి మెరుగుపడింది. ప్రతిపక్షాలు కనీ విని ఎరుగని పద్ధతిలో మేం అభివృద్ధి చేశాము. గత ప్రభుత్వాల హయాంలో ఎప్పుడూ ఎవరూ ఆసుపత్రుల అభివృద్ధి గురించి ఆలోచించలేదు. కిడ్నీ వ్యాధి గ్రస్తుల కోసం 40 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. 40 డయాగ్నస్టిక్ సెంటర్లను ఏర్పాటు చేశాము. 12 చోట్ల క్యాన్సర్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశాము. రూ.440 కోట్లు డ్రగ్స్ కోసం వెచ్చిస్తున్నాము. కేసీఆర్ కిట్స్ ఒక అద్భుతం సృష్టిస్తున్నది. ప్రభుత్వ ఆసుపత్రులలో ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు పెరిగాయి. మీ అందరి నియోజకవర్గాలకు సంబంధించిన వివరాలు నా దగ్గర ఉన్నాయి. ఐసియు వార్డుల సంఖ్యను పెంచాము. పేద మహిళలు గర్భవతులు అయితే డబ్బులు ఇవ్వాలనే ఆలోచన ఇదివరకు ఎవరూ చేయలేదు. పేదింటి మహిళలు డెలివరీ ముందు రోజు వరకు కూలీ పనులు చేస్తారు. అది ఏ రకంగా మంచిది కాదు. పేదింటి గర్భిణులకు ఆడపిల్ల పుడితే రూ.13వేలు, మగ పిల్లాడు పుడితే రూ.12వేలు ఇచ్చే కార్యక్రమం it is only to compensate the wage loss of a pregnant women. గర్భవతి అయిన మహిళ డెలివరీ వరకు కూలీ పని చేసినట్లైతే తల్లికి, పుట్టే పిల్లకు మరియు సమాజానికి కూడా మంచిది కాదని భావించి వారు నష్టపోయే wageను భర్తీ చేయడానికి ప్రభుత్వం డబ్బులు ఇస్తున్నది. గర్భవతి తొమ్మిది మాసాలు ఇంట్లో ఉండి పోషకాహారం తినడానికి ఇస్తున్నాము.

"కంటి వెలుగు" ప్రోగ్రాం గురించి ఎప్పుడైనా గత ప్రభుత్వాలు ఆలోచించాయా అని అడుగుతున్నాను. ఇండియాలో ఎక్కడైనా ఇలాంటి పథకాన్ని అమలు చేశారా? నా నియోజకవర్గంలోని ఒక చిన్న గ్రామంలో "ఐ" క్యాంపు పెడితే అక్కడ గ్రహించిన నాలెడ్జ్‌తో రాష్ట్రమంతా అమలు చేయాలని చేశాము. "కంటి వెలుగు" ద్వారా 30, 40 లక్షల మందికి కళ్లజోళ్లు అందించాము. లబ్ధిదారులందరూ భట్టి విక్రమార్క గారి మాటలు విని ఏమనుకుంటారు. ప్రతి గ్రామానికి కంటి డాక్టర్లు వెళ్లి ప్రభుత్వం తరపున క్యాంపులు ఏర్పాటుచేసి లక్షల మంది కళ్లజోళ్లు అందజేసి వచ్చారు. కంటి ఆపరేషన్‌లకు సంబంధించి వివిధ పత్రికలు వివిధ రకాలుగా అక్కసు వెల్లబోసుకున్నాయి. "కంటి వెలుగు" ప్రోగ్రాంలో అసలు ఆపరేషన్‌లు చేయకుండానే ఆపరేషన్‌లు చేసినట్లు, కొంత మందికి కళ్లు పోయినట్లు రాశారు. ఈ వైఖరిని చూసి అసలు ఆపరేషన్‌లు మొదలు పెట్టకముందే ఈ కథ ఉంటే ఆపరేషన్‌లు చేస్తే ఎలా ఉంటుంది, అందుకని అసలు ఆపరేషన్‌లు చేయొద్దని చెప్పాను. నిజంగానే పదివేల మందికి కంటి ఆపరేషన్‌లు చేస్తే అందులో ఒకరికి ఆపరేషన్ సక్సెస్ కాకపోవచ్చు. కొన్ని క్యాజువాలిటీస్ ఉంటాయి. అందువల్ల ఆపరేషన్ అవసరమైన వారికి డబ్బులు ఇస్తాం, వారు గ్యారంటీ తీసుకొని ఆపరేషన్ చేయించుకోవచ్చు. ఆరోగ్యానికి సంబంధించి పాజిటివ్‌గా ఇంప్రూవ్‌మెంటు ఉన్నప్పటికీ ఇంకా చాలా చేయాల్సింది ఉన్నది. ఆరోగ్య శాఖ ఇంకా బలోపేతం కావాలి.

పారిశుధ్యం మీద పంచాయతీరాజ్ శాఖ మంత్రి, మునిసిపల్ శాఖ మంత్రి ఇంకా బాగా పనిచేయాలి. పంచాయతీలలో 30 రోజుల కార్యాచరణ పెట్టాం, అది నడుస్తున్నది. ముఖ్యంగా గ్రామాలలో పార్టిసిపేటెడ్ డెవలప్‌మెంట్ రావాలి. ప్రజల భాగస్వామ్యం పెరగాలి. ఇప్పటివరకు నడిచిన స్టైల్ నడవదని చెప్పాము. గతంలో సర్పంచులుగా ఉన్నవారు మరలా చాలా మంది మళ్లీ గెలిచినప్పటికీ వారికి కూడా వివరంగా చెప్పిందేమంటే గతంలో చేసినట్లుగా ఇప్పుడు నడవదు, జాయింట్ రెస్పాన్సిబిలిటీతో పనిచేయాలని చెప్పాము. గ్రామాలలో స్టాండింగ్ కమిటీలు వేశాము. ప్రతి గ్రామంలో 60 నుంచి 150 మంది వరకు భాగస్వామ్యం వస్తున్నది. ముగ్గురు కో ఆప్షన్ మెంబర్లను పెట్టాము. ఇటువంటివన్నీ గ్రామాలలో ఇంకా చాలా జరగాల్సి ఉన్నాయి.

1.30 మ. ఆరోగ్య శాఖ ఇంకా ఇంప్రూవ్ కావాలి, తప్పకుండా అది కూడా చేస్తాం. ఎన్నికల హామీలు ఒక్కటి కూడా తప్పకుండా అన్నీ ఇంప్లిమెంట్ చేశాం. వారు రెసిడెన్షియల్ స్కూల్స్ మండలానికి మూడు పెడతామన్నారు. కానీ, ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 906 ఉన్నాయి. యావరేజ్‌గా ఇంచు మించు మండలానికో రెండు వచ్చాయి. We are in that process. బీసీల కొరకు 119 గురుకుల పాఠశాలలు పెడతామన్నాం, పెట్టాం. ఎవ్వరూ ఈ సాహసం చేయలేదు. అసలు ఆ రెసిడెన్షియల్ స్కూల్స్ ఆషామాషీగా లేవు. అందులో సీటు ఇప్పించమని మా ఎమ్మెల్యేలందరినీ చావకొడుతున్నారు. అందులో మీరు కల్పించుకోవద్దని మా వారికి నేను చెప్పాను. వాటికి ఎంట్రెన్స్ టెస్ట్ ఉంది, వాటి క్వాలిటీ దెబ్బ తినవద్దు, మంచిగ ఉంది కాబట్టే వచ్చి మీమీద పడుతున్నారు కాబట్టి, దయచేసి వాటిని దెబ్బకొట్టవద్దని చెప్పాం. ఆర్థిక పరిమితులు అనుకూలించిన దానినిబట్టి పెట్టుకుంటూ పోతున్నాం. పక్షపాత వైఖరి లేకుండా ఏ నియోజకవర్గంలో అయినా ఏ పార్టీ ఎమ్మెల్యే ఉన్నారని చూడకుండా 119 నియోజకవర్గాలుంటే 119 రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేశాము. వాటిలో మంచి హై స్టాండర్డ్స్ మెయింటెయిన్ చేస్తున్నాము. భవిష్యత్తులో ఇంకా పెంచుతాము.

ఏదేమైనా ఆర్థిక ఇబ్బందులున్నా, ఆర్థిక మాంద్యమున్నా ప్రజలకు ఇచ్చినటువంటి మాట నెరవేర్చాలనే ఉద్దేశ్యంతోని ఆసరా పింఛన్లను రూ.1,000/- నుండి రూ.2,016/- పెంచుతామని చెప్పాము, చేశాం. వృద్ధాప్య పింఛను వయోపరిమితి 57 ఏళ్లకు తగ్గిస్తామని చెప్పాం, తగ్గించాం. ఆర్డర్స్ ఇచ్చాం. ఆ లెక్కలు తేల్చుతున్నారు, బహుశా తక్కువ కాలంలోనే తేలుస్తాం. ఇప్పటికే నా దగ్గరకు ఒక లిస్టు వచ్చింది, ఇంకొక ఆరేడు లక్షల మందికి అదనంగా పెంచవలసి వస్తుంది. ఇంకో లక్ష పెరిగినా కూడా ఇస్తాం. ఒకసారి మాట అన్నామంటే అమలు కావాలి కాబట్టి, ఆ వయోపరిమితి వయస్సు సడలింపు అర్హత వచ్చిన వాళ్లందరికీ కూడా త్వరలోనే అందిస్తాం.

రైతుబంధు పథకం తీసుకుంటే, ఇటువంటి పథకం గురించి గతంలో ప్రపంచంలోనే ఎవరూ ఆలోచన చేయలేదు. మొసలి కన్నీరు కార్చాం, పెదవుల చప్పరించాం, సానుభూతి వచనాలు చెప్పాం, శవ యాత్రలు చేశాం గానీ, ఈ ఆత్మహత్యలు చేసుకునే రైతును ఎట్లా ఆదుకోవాలి, ఎట్ల బాగుపరచాలని ఎవ్వరూ ఆలోచన చేయలేదు. For the first time in India

and in the world also నేరుగా రైతుకు ఆర్థిక సాయం చేయాలని ఎవరూ ఆలోచించలేదు. నేను శ్రీ ఎం.ఎస్. స్వామినాథన్ గారితో, శ్రీ సుబ్రహ్మణ్యం గారితో, ఇతరత్రా పెద్దలతో మాట్లాడితే ఏ రూపకంగా ఇచ్చినా అది కరెక్ట్ కాదు, తమరి జిల్లా ఆర్మూర్ రైతులతో కూడా ఒక వర్క్‌షాప్ లాగా పెట్టి, వారితో కూడా మాట్లాడి, చర్చ చేసి ఆ ఇచ్చేదేదో రైతుకు ఫ్రీడం ఉండాలని చెప్పి, వారు ఎరువు కొనుక్కుంటారా, విత్తనం కొనుక్కుంటారా ఏదైనా కొనుక్కోవడానికి వెసులుబాటు ఉండాలని చెప్పి రైతుబంధు పథకం తెచ్చాం. దానిని ఐక్యరాజ్య సమితి కూడా ప్రశంసించింది. ప్రపంచమంతా కొనియాడింది, కేంద్ర ప్రభుత్వం కొనియాడింది. బీజెపి పార్టీ వారు ఇష్టం వచ్చినట్లు బయటకు తిడుతున్నారు కానీ, వారి కేంద్ర మంత్రులంతా వచ్చి మెచ్చుకున్నారు. అనేక రాష్ట్ర ముఖ్యమంత్రులు వచ్చారు. ఒరిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ గారు నన్ను పక్కకు పెట్టుకొని జాతీయ మీడియా ముందు మేము తెలంగాణ మోడల్‌ని తీసుకున్నామని దానికి "కాలీ" అనే పేరు పెట్టుకొని ఇంప్లిమెంట్ చేస్తామని స్పష్టంగా చెప్పారు. అది మంచి ఫలితం ఇవ్వడంతో రైతులు కొద్దిగా కుదుటపడ్డారు. కాబట్టి, వారికి ఎకరానికి రూ.8,000/- నుండి రూ.10,000/-లు చేస్తామని చెప్పాము. మాట తప్పకుండా ఫైనాన్షియల్ క్రంచ్ ఉన్నా, ఆర్థిక మాంద్యం ఉన్నా రూ.10,000/-లు ఇంప్లిమెంట్ చేసి ఒక విడత ఇచ్చేశాం. ఎందుకంటే ఉద్యమ కారులుగా తెలంగాణ రైతులు అనుభవించిన బాధలు మాకు బాగా తెలుసు. వారితోపాటు మేము కూడా ఏడ్చాము, శవాలు మోశాం. పైకి కొంచెం అట్ల ఉన్నా, తెలంగాణలో ప్రతి రైతుకు అప్పులే ఉన్నాయి, అప్పు లేదనే రైతే లేడు. ఒకాయనకు ఐదు లక్షలు ఉండవచ్చు, ఒకాయనకు మూడు లక్షలు ఉండవచ్చు, ఒకాయనకు లక్ష రూపాయలు ఉండవచ్చు. ఎంతో కొంత అప్పు అయితే ఉంది. దీని ద్వారా జరుగుతుంది ఏమంటే, పెట్టుబడి లేకపోవడం వల్ల అప్పుతేవడం. పంట పండుతుందో, పండదో తెలియదు. పండితే సంతోషం, ఎందుకంటే అప్పులనుండి బయట పడుతారు. ఒకవేళ పండకపోతే దానిమీద వడ్డీ ఆగదు. అప్పు ఇచ్చినోడు ఎందుకు ఊరుకుంటాడు, వాడు ఊరుకోడు. ఆ ట్రాప్‌లో పడ్డాడంటే బయటకు రాడు. కాబట్టి, కునారిల్లి పోయి, దెబ్బతినిపోయి, అనేక విధ్వంసానికి లోనైన తెలంగాణ రైతాంగం బాగుపడాలంటే, మేము నిర్దిష్టమైన అభిప్రాయంతో చెప్పాం. కచ్చితంగా ఉచిత కరెంట్ ఇస్తాం, ఋణమాఫీ చేస్తాం. రైతుబంధు, రైతు బీమా ఇస్తాం అని చెప్పినాము. ఆరు నూరైనా సరే అవి ఇచ్చి తీరుతాం. టిఆర్ఎస్ ప్రభుత్వం ఆశించేదేమంటే రైతుల అప్పులు తీరిపోవాలి, వారి సొంత పెట్టుబడి వారికి సమకూరాలి. అప్పులు తీరిపోయి రెండు లక్షలో, మూడు లక్షలో, నాలుగు లక్షలో వారి దగ్గర నిల్వలు వచ్చి వారి పెట్టుబడి వారు పెట్టుకునేదాకా ఈ పథకాన్ని కొనసాగిస్తాం. అది ఎంతైనా పరవాలేదు, ఏమైనా పరవాలేదు.

ఎత్తిపోతల పథకం అమలుకు సంబంధించిన కరెంట్ బిల్లు విషయంలో కూడా మమ్మల్ని ఎత్తి పొడిచారు. డబ్బులు ఎవరికిస్తున్నామనే విషయం నేను చెప్పాను, లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ. ఆయన ఏదో కథ పెట్టి, ఏదో స్టేట్‌మెంట్ ఇచ్చాడు. ఆయనకు ఏమి అవసరం?

بیگانہ کی شادی میں عبداللہ دیوانہ۔

ఆయనది మన రాష్ట్రం కాదు, మన్ను కాదు. ఇప్పుడు బాధ కలుగుతుంది అధ్యక్షా, ఇదంతా వృథా అని ఆయన అంటాడు. ప్రక్క రాష్ట్రంలో రూ.53వేల కోట్లు పెట్టి అమరావతి కడుతామంటేనేమో ఆహా, ఓహో అని దానికి డప్పు కొడతాడు. అమరావతి కట్టవచ్చా అధ్యక్షా? అది డెడ్ ఇన్వెస్ట్‌మెంట్. నేను చంద్రబాబు నాయుడు గారికి కూడా చెప్పాను, కట్టకయ్యా వేస్ట్, ఆ రాయలసీమకు నీళ్లు తీసుకునిపొమ్మని చెప్పాను. సరే కట్టిండు, ఆయింత ఇప్పుడు ఎల్లెల్కల పడిన తర్వాత దాని పరిణామమేమిటో తెలిసింది. రైతులకు ఆ డబ్బు వెచ్చించడం వేస్ట్, ఈ ఎత్తిపోతల పథకం వేస్ట్ అని అంటాడు. ఆయనకు తెలుస్తుందా, తెలియదా నాకు అర్థం కాలేదు. నీళ్లు వస్తే ఎన్ని లాభాలు, ఎంత పెద్ద మార్పు. ఎండిపోయిన తెలంగాణ, బొంబాయి బస్సులకు నిలయమైన తెలంగాణ, వలసలకు నిలయమైన తెలంగాణ, ఆగమాగమైపోయిన తెలంగాణ. పాలమూరు జిల్లాకు పోతే సంతోషం అవుతుంది, అక్కడ చెరువులు నిండుతున్నాయి. అక్కడి ప్రజలు వాటిలో దూకి ఎమ్మెల్యేలను లేవట్టి వాటిలో ఎత్తేస్తున్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ ఆళ్ల వెంకటేశ్వర రెడ్డిని ప్రజలు గుంజుడు గుంజితే అందులోపడి ఆయన కూడా ఆ ప్రజలతో కలిసి ఈత కొట్టారు. అవన్నీ పేపర్లల్లో, టీవీలల్లో వచ్చాయి. అంటే, ఒక్క చెక్‌డ్యాం కడితే ప్రజలు పులకిస్తున్నారు. నాలుగు చెరువులు నింపితే వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి గారిని, నీళ్ల నిరంజన్ రెడ్డి అని పిలుస్తున్నారు. ఆయన పేరు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని పోయి, నీళ్ల నిరంజన్ రెడ్డి అని పేరు వచ్చింది. అంటే అంత కరువుకు గుర్తైనటువంటి వారికి నీళ్లు రావాలంటే, ఆ నీళ్ల ద్వారా

వారు బ్రతకాలంటే, బిల్లు అయితే అయితది, ఏమైతది అధ్యక్షా, ఆరేడు వేల మెగావాట్లు విద్యుత్తు వినియోగం అవుతుంది. అయితే పదివేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. మన రైతులకంటే ఎక్కువగా మనకు ఎవరున్నారండీ? మాకు కమిట్‌మెంట్ ఉంది. మా కమిట్‌మెంట్ ఊరికే అసెంబ్లీలో డైలాగులు కొట్టడానికో, మాటలు చెప్పడానికో కాదు.

రెండు సందర్భాల్లో నీళ్లు వదిలాము , నీళ్లు ముందుకు పోతలేవు. ఎవ్వైందయ్యా అని ఇక్కడే కూర్చున్న మా ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు గారిని ఎందుకు ముందుకు పోతలేవని అడిగితే కాకతీయ వరద కాలువ మీద మొత్తం పదిహేను వేల మోటార్లు ఉన్నాయని చెబుతూ, అవన్నీ పీకేయాలని చెప్పారు. అలా చేస్తే చంపేస్తా అని నేను అన్నాను. ఎందుకంటే వారు రైతులయ్యా పాపం అర ఎకరమో, ఎకరమో పండించుకొని బ్రతుకుతారని చెప్పాను. వాటిని పీకేయని చెప్పి, వారిమీద పోలీస్ కేసు పెట్టి వారిని అరెస్ట్ చేయమని చెప్పడం కరెక్ట్ కాదు. మీరు టెక్నికల్‌గా ఆలోచించి ఇంకో ఐదువందల క్యూసెక్కుల నీటిని ఎక్కువ విడుదల చేస్తారా, ఏమి చేస్తారో చేయండి. విద్యుత్తు శాఖ వారితో మాట్లాడండి, నాలుగు గంటలు కరెంట్ బంద్ చేయించి ఆ టైమ్‌లో ముందుకు పోయేటట్లు చేయమని చెప్పి చెప్పాను. కాకతీయ వరద కాలువల్లోకి ఆ విధంగా నీళ్లు పంపించాము. కానీ, రైతుల మోటార్లు గుంజుకోలేదు, వారిమీద పోలీస్ కేసులు పెట్టలేదు. వారిదేమైనా పాకిస్తానా అని నేను మాట్లాడాను. వారు మన రైతులే కదా, మన బిడ్డలే కదా. ఉన్న ఎకరం పండించుకొని వారు బ్రతుకుతున్నారు, వారిని ఇబ్బంది పెట్టకూడదని చెప్పాను. This is our commitment. ఖచ్చితంగా మాకు ఆ కమిట్‌మెంట్, కన్‌సర్న్ ఉంది. ఆ బాధ తెలుసు కాబట్టి ఆ విధంగా ప్రభుత్వం ముందుకు పోతుంది. ఎత్తిపోతలకు కూడా ఎన్ని నిధులు ఖర్చయినా సరే ఖచ్చితంగా ప్రభుత్వమే భరించి వంద శాతం రైతులకు సాగునీరు అందిస్తాం.

రైతు బీమా పథకం మాకు అత్యంత తృప్తి ఉన్నటువంటి పథకం. వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడే తమరు (గౌరవ సభాపతి గారిని ఉద్దేశించి) దానిని ప్రారంభించారు. ఈరోజు బడ్జెట్‌లో దానికి రూ.1137కోట్లు కేటాయించుకున్నాం. కారణం ఏమిటంటే అది అద్భుతమైన పథకం. రైతుకు ఒక్క గుంట భూమి ఉన్నా, ఐదు గుంటల భూమి ఉన్నా వారికి రైతు బీమా అందించాలని చెప్పాం. గతంలో రైతు చనిపోతే వారి కుటుంబం బజారున పడేది, వారు పూర్తిగా దిక్కు లేకుండా ఉండేవారు. కానీ ఇప్పుడు దరఖాస్తు లేదు, దఫ్తరుకు పోయే అవసరం లేకుండా, ఎక్కడా పైస ఇచ్చే అవసరం లేదు. పది రోజుల లోపల వారి బ్యాంకుల్లో ఐదు లక్షల రూపాయలు వచ్చి జమ అవుతున్నాయి. ఇప్పటికే దాదాపు ఆరేడు వేల కుటుంబాలకు ఆ సహాయం అందింది. కాబట్టి, ఆ పథకం ద్వారా రైతులకు ఒక ధీమా ఉండాలని బీమా కూడా పెట్టాం. డబ్బులు పెంచాం, దాంతో ఎల్ఐసి వాళ్లు డిమాండ్ ఎక్కువ చేశారు. వేరే సంస్థకు ఇవ్వమంటే ఇవ్వద్దని అనుకున్నాం. ఎల్ఐసి చాలా ప్రముఖ సంస్థ కాబట్టి, కాస్ట్ ఎక్కువైనా సరే ఈ పథకం ఎల్ఐసి వద్దనే ఉండాలని చెప్పి నిర్ణయించుకున్నాం. రెండు, మూడు వందల కోట్లు ఎక్కువైనా సరే భరియించి వారి ద్వారా బీమా పథకాన్ని అమలు చేస్తున్నాం.

అధ్యక్షా, కొన్ని ఛాలెంజింగ్ పథకాలు ఉన్నాయి, అందులో ఒకటి మిషన్ భగీరథ. మేము కమిట్‌మెంట్ తీసుకున్నాం. ఈ పథకాన్ని మళ్లీ ఎన్నికల లోపు పూర్తి చేస్తాం, చేయకపోతే ఓట్లు అడగమని ఈ దేశంలో ఎవరూ చెప్పలేదు. మేము అదే విషయాన్ని ఇదే అసెంబ్లీలో చెప్పాం. దాని ప్రకారం నిబాయించినం, అందుకే ప్రజలు మమ్మల్ని మళ్లీ గెలిపించారు. ఈరోజు 54లక్షల పైచిలుకు ఇళ్లలో ప్రతిరోజు నీరు వస్తుంది. I say this with proud.

1.40 మ. జుబ్లీహిల్స్‌లో, బంజారా హిల్స్‌లో ఉండే ధనికులు ఏ ట్రీటెడ్ వాటర్ తాగుతారో, ఆదిలాబాద్ గోండుగూడెంలో, నల్గొండ లంబాడితండాల్లో, ఖమ్మం కోయగూడెంలోని ప్రజలు కూడా అవే నీళ్లు తాగుతున్నారు. కేవలం 120 గ్రామాలలో సమస్య ఉంది. నిన్ననే ఇఎన్సిగారితో సమీక్షించాను. 121 గ్రామాలు గుట్టల మీద ఉన్నాయి. గువ్వల బాలరాజు గారి నియోజకవర్గంలో అమ్రాబాద్, మున్ననూర్ గుట్టల ప్రాంతంలో, ఆదిలాబాద్‌లో కొన్ని గుట్టల మీద ఉన్న ప్రాంతాల కొరకు ప్రత్యేకమైన పథకాలను తయారుచేస్తున్నాము. అవి తప్ప, అన్ని ఆవాసాలకు నీళ్లు అందుతున్నాయి. కొన్ని ట్యాంక్స్ పూర్తి కావలసి ఉంది. మేము మంచి, మంచి పనులు చేశాము. అంతకుముందు 17 వేల ట్యాంకులు ఉండేవి. శ్రీధర్‌బాబుగారు గత సెషన్‌లో మాట్లాడుతూ, మిషన్ భగీరథ గురించి మీరు మంచిగా చెబుతున్నారు, అంతకు ముందు ప్రజలు నీళ్లే తాగనట్లు, అసలు స్కీమే లేనట్లు చెబుతున్నారని అన్నారు. అలా మేము చెప్పామా. అంతకుముందు తాగలేదా? ఎందుకు

J-130-10

తాగలేదు? వారి హయాంలో నల్గొండలో బ్రహ్మాండంగా ఫ్లోరైడ్ వాటర్ తాగారు, లక్షా యాభై వేల మంది నాశనమైపోయారు. ఇది వాస్తవం కాదా? చరిత్ర కాదా? వారి కాలంలో ఇచ్చిన నీళ్లు 76 కోట్ల లీటర్లు. ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ కూడా 800 ఎమ్.ఎల్. ఉండేది. మీరు మొత్తమే చేయలేదని నేను అనటం లేదు. మీరు చేసింది తక్కువ, చెప్పింది ఎక్కువ. కాని మేము చేసింది ఎక్కువ, చెప్పుకుంటున్నది తక్కువ. మీ కాలంలో నీళ్లు లేవా అంటే ఉన్నాయి. కానీ, ఉప్పు నీళ్లు, ఫ్లోరైడ్ నీళ్లు ఉన్నాయి. ఇప్పుడు మంచి నీళ్లున్నాయి.

ఈ రోజు మొత్తం 35 వేల పైచిలుకు ఓహెచ్ ట్యాంకులు ఉంటే, వారి ప్రభుత్వంలో కట్టినవి 17 వేలు, మేము కట్టినవి 19 వేలు. అన్ని దశాబ్దాలలో వారు ఎన్ని కట్టారో, గత మూడేళ్లలో మేము అన్ని కట్టినాము. కొన్ని ట్యాంకుల నిర్మాణం చివరి దశల్లో ఉన్నాయి. వాటి సంఖ్య దాదాపు 1600 వరకు ఉంటుంది. అది కూడా త్వరలో పూర్తవుతుంది. ఆ రోజుల్లో వారు 76 కోట్ల లీటర్ల నీళ్లు సరఫరా చేశారు. అందులో హుస్నాబాద్ వంటి కొన్ని చోట్ల ఫలితాలు కూడా రాలేదు. ఈ రోజు 411 కోట్ల లీటర్ల మంచి నీటి సరఫరా ప్రతిరోజు ఈ ప్రభుత్వం సరఫరా చేస్తున్నది. అంతకుముందు 4035 ఆవాసాలకు సరఫరా జరిగితే, ఈ రోజు 23,968 ఆవాసాలకు సరఫరా జరుగుతున్నది. అంతకుముందు రాష్ట్రంలో ఎక్కడా 40 ఎమ్ఎల్‌పిడికి మించి లేదు. ఈ రోజు గ్రామంలో అయితే 100, మున్సిపాలిటీలో అయితే 135, కార్పొరేషన్‌లో అయితే 150 లీటర్ల చొప్పున పంపిణి జరుగుతున్నది. ఇది మిషన్ భగీరథ పథకం. ORR హాబిటేషన్‌లో ఉన్న ఇళ్లు తప్ప, మొత్తం రాష్ట్రంలో ఉన్న గ్రామాలు కావచ్చు, మున్సిపాలిటీలు కావచ్చు, 2050 వరకు ఎటువంటి ఢోకా లేకుండా, అనునిత్యం ప్రజలకు పరిశుభ్రమైన మంచినీళ్లు సరఫరా చేసే పథకం సఫలమైంది. ఇది గొప్ప విజయం. దీనిని చూసే కేంద్రం జల్‌శక్తి అభియాన్ అనే పథకం ప్రవేశపెట్టింది. అక్కడి అధికారులు మన దగ్గరకు వచ్చి, అధ్యాయనం చేస్తున్నారు. అలాగే 11 రాష్ట్రాల వాళ్లు కూడా మన దగ్గర కొచ్చి అధ్యయనం చేసి పోయినారు. ఈ పథకం మేము కూడా ప్రవేశ పెడతాము, మీ ఇంజనీర్లను మాకు అరువు ఇస్తారా అని కూడా అడిగినారు. తప్పకుండా తీసుకోండని చెప్పాము. ఈ విధంగా మేము రియలిస్టిక్‌గా పోయాము. ఛాలెంజ్ చేశాము. దానినొక సవాలుగా స్వీకరించాము. సమస్య పరిష్కారం చేశాము. ఈ రోజు 54 లక్షల ఇళ్లకు మంచి నీళ్లు పోతున్నాయి. అయినప్పటికీ మేము ఏమీ చేయలేదని వాళ్లాడితే అందరూ ఏమనుకుంటారు? ఇబ్బంది జరుగుతుంది. మేము చెప్పిన అన్ని పథకాలు అమలు చేశాము. చెప్పింది చెప్పినట్లు చేశాము. ఎవరినీ మభ్య పెట్టలేదు. పెట్టవలసిన ఖర్మ మాకు లేదు. అబద్ధాలు చెప్పం. చెప్పవలసిన అవసరం కూడా మాకు లేదు. ఉన్నది ఉన్నట్లు చెబుతాము.

ఆరోగ్యశ్రీ పథకం గురించి ఆ రోజే నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఆ పథకం తెచ్చింది మేము కాదండి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆయన దీనిని ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ పార్టీనే పెట్టింది. వాస్తవాలు చెప్పడానికి ధైర్యం కావాలి. ఈ స్కీం ఆయన పెట్టిందే. చాలా మంచి పథకం. ఆయన తెలంగాణ వ్యతిరేకి అయినప్పటికి కూడా మేము వారిని మెచ్చుకున్నాము. ఈ పథకాన్ని కొనసాగిస్తామని కూడా చెప్పాను. అందులో అవయవ మార్పిడికి సంబంధించి 10,15 వ్యాధులు లేకపోతే, మేము ఆ పథకంలో వాటిని చేర్చి అమలు చేస్తున్నాము. అది చాలామంచి పథకం. వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రారంభించిన ప్పటికీ, దాన్ని మరింత మెరుగుపరచి, మేము అమలు పరుస్తున్నాము.

ఇక విద్యుత్తు విషయానికి వస్తే, వారి కాలంలో ఏమి కరెంటు ఉండేదో చెబితే విమర్శల్లోకి పోతుంది. బిజెపి వాళ్లు కూడా ఒకటే లొల్లి. ఉన్న ఒక్క ఎమ్మెల్యే కూడా ఈ రోజు సభలో లేడు. ఉంటే ఏమన్నా మాట్లాడతాడేమో అనుకున్నాను. వాళ్ల లొల్లి అసలే అర్థం కావడం లేదు. 2023లో అద్భుతాలు జరిగి మేము అధికారంలోకి వస్తామంటున్నారు. ఒక సామెత ఉంది కొత్తగా మతం పుచ్చుకున్నవాడికి నామాలెక్కువ అని. ఉన్నది మునుగుతుందో, ఏం జరుగుతుందో తెలియదు. కాని, నేను అడుగుతున్నా కాంగ్రెస్ పార్టీని గాని, బిజెపి పార్టీని గాని. ఇండియాలో ఒక్క తెలంగాణ తప్ప, 24 గంటలు కరెంటు ఇచ్చే రాష్ట్రం ఏదైనా ఉందా? మీరు పరిపాలించే రాష్ట్రాల్లో ఒక్క రాష్ట్రంలోనన్నా, whether it is BJP or Congress, రైతులకు మీరు ఎక్కడైనా ఉచిత విద్యుత్తు ఇస్తున్నారా? ఈ రోజు ఎక్కడైనా బల్బు మాడిపోతున్నదా, ట్యూబ్‌లైటు కాలిపోతున్నదా, మోటార్లు కాలిపోతున్నాయా? ఆ రోజులు పోయినయి. అవి మీ కాలంలో ఉండేవి. ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, జనరేటర్లు అనేవి ఇప్పుడు లేవు. సభ్యులు శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డిగారు చెప్పినట్లు ఆ దుకాణాలన్నీ దివాళా తీశాయి. ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్ సెంటర్లు మునిగిపోయాయి. ఎందుకంటే ఈ రోజు high-quality power

ఇస్తున్నాము. పరిస్థితి మొత్తం కింద, మీద చేసి, అద్భుతంగా తీర్చిదిద్దాము. ఏది చేసినా కుంభకోణం అంటారు. ఇదెక్కడి అన్యాయం? మేము చెయ్యలేదు. మీరు చేస్తే మేము కుంభకోణం అంటాము, మీరు ఏం చెయ్యొద్దు, ఇంట్లో పడుకోవాలంటే, మేము గెలిచింది ఇంట్లో పడుకోవడానికా అధ్యక్షా?

మిషన్ భగీరథ అంటే అందులో మీకు అవినీతి, మిషన్ కాకతీయ అంటే అవినీతి, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే అవినీతి అంటారు. అంటే మరి ప్రభుత్వం ఏం చేయాలి? గౌరవ శాసన సభ్యులందరికి తెలుసు, వేలాది డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, వందలాది సబ్‌స్టేషన్లు కట్టుకుంటూ వచ్చాము. ఒక్క మాటలో చెప్పాలంటే అంత కువయుందు అంతా చిన్నాభిన్నమై, పూర్తి స్థాయి పొంతనలేనటువంటి డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ఉండేది. అందుకే తెలంగాణ చాలా కష్టాలు అనుభవించింది. దాన్ని చక్కదిద్దడానికి మొత్తం 25-26 వేల కోట్ల రూపాయల పైచిలుకు పెట్టుబడి పెట్టి, ఎంతో కష్టం చేస్తే, ఆనాడు ఉన్న 14,973 మెగావాట్ల స్థాపిత సామర్ధ్యాన్ని నేడు ఈ ఐదేళ్ల కృషితో దాన్ని 33,210 మెగావాట్ల స్థాయికి తీసుకువెళ్లాము.

అందుకే ఈ రోజు ధైర్యంగా పంపులు నడుప గలుగుతున్నాము. అటు కల్వకుర్తిలో నడుపుతున్నాము, ఇటు నెట్టెంపాడులో, భీమాలో పంపులు నడుస్తున్నాయి, కోయిల్‌సాగర్, కాళేశ్వరం, దేవాదులతోపాటు, భగీరథ పంపులు నడుస్తున్నాయి. అయినా కూడా ఎక్కడా కరెంటుకు ఇబ్బంది లేదు. ఈ విధంగా ట్రాన్స్‌మిషన్ కెపాసిటి పెరిగింది కాబట్టి, కరెంటు ఆగమాగం అయితలేదు. రాష్ట్రంలో నాలుగు మూలల లిఫ్ట్ ఇరిగేషన్లు నడుస్తున్నా, అనేక పథకాలు నడుస్తున్నా, పరిశ్రమలు నడుస్తున్నా, ప్రజలు ఎవరికి కావలసిన కరెంటు వాళ్లు వాడుకుంటున్నా, ఎక్కడా ఇబ్బంది ఎదురు కావడం లేదంటే కారణం ఇంత అభివృద్ధి జరిగింది కాబట్టి. విమర్శ కోసం విమర్శ చేసి మీరు అభాసుపాలు కాకండి. పాజిటివ్‌గా ఉన్నదానిని పాజిటివ్‌గా చెప్పాలి.

అధ్యక్షా, నేను ఒక్క మాట అడుగుతున్నాను. ఐదేళ్లలో మేము ఒక్క మంచి పని చెయ్యలేదా? భట్టి విక్రమార్కగారి నోటినుంచి ఒక మంచి పొగడ్తకి మేము నోచుకోలేదా? ఏం భయ్యా భట్టిగారూ, మీ ముల్లె పోయిందా? ఒకటన్నా మంచిగా చేశారని అంటే ఏం పోయింది? ఇప్పుడు మేము అనడం లేదా? మీ హయాంలోనే ఆరోగ్యశ్రీ ప్రారంభమయిందని చెప్పాము. భేషజాలు అవసరం లేదు. తప్పు చేస్తే, దానిని ఒప్పుకోవడానికి మేము ఏమాత్రం సంకోచించం.

ఎస్సీ సబ్‌ప్లాన్‌కి సంబంధించి తప్పు ఉంటే చెప్పండి మేము సరిచేసుకుంటాము. మేము తప్పులు ఉంటే ఒప్పుకుని సవరణలు చేసుకుంటాం. మాకు హ్యూమిలిటీ ఉంది. కాని చెయ్యని దానికి కూడా అంటే ఇబ్బందనిపిస్తుంది. అది వద్దని చెప్పి నేను కోరుతున్నాను. ప్రజలకు అన్ని విషయాలు తెలుసు. మేము మంచి చేసి ఉండకపోతే గతంలో 63 సీట్లు గెలిచాము, తరువాత 88 సీట్లు గెలిచాము. ఇంకో 25 సీట్లు మావి పెరిగాయి. కోవా లక్ష్మిగారు కేవలం 170 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇంకో ఐదారు సీట్లు స్వల్ప ఓట్లతో మా పార్టీ ఓడిపోయింది. ప్రజలు ఊరికే ఓట్లు వేసే కాలమేనా ఇది?

1.50 మ. వేస్తారా, అంత సులభమా? కొన్ని కోపాలు మా వల్ల జరిగి ఉండవచ్చు. మేమేమీ దేవుని బిడ్డలమని అనడంలేదు. దానిని తప్పకుండా విపక్షాలు తెలియపరచాల్సిందే. The beauty of democracy is dissent. తప్పకుండా మీరు చెప్పాల్సిందే, మేము సవరించుకోవాల్సిందే. దానికి మేము కూడా సిద్ధంగా ఉన్నాము. నిన్న వారం కొంచెం పరుషంగా మాట్లాడినందుకు నేను విచారం వ్యక్తం చేశాను. అడ్డగోలు విమర్శ అసమంజసంగా చేసేటప్పటికీ నాకు కొంచెం కోపం వచ్చింది. Most of the innovative schemes received applause from many quarters. భారతదేశం మొత్తం మీద ఏ రాష్ట్రంలోనైనా కళ్యాణలక్ష్మి పథకం ఉందా? కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లు రాజ్యం చేసి, ఒంటరి మహిళలు, బీడీ కార్మికుల కడగండ్లు, ఘోష ఎప్పుడైన పట్టించుకున్నారా? వాళ్లందరికీ ఈరోజు రూ.2016 పింఛన్లు ఇస్తున్నాము. ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌ల గురించి ఇంతకుముందు చెప్పాను. వంద శాతం సబ్సిడీతో చేపలను పెంచుతున్నందున మత్స్య కార్మికులు సంతోషంగా ఉన్నారు. మంత్రి శ్రీనివాస్ యాదవ్ గారి ఆధ్వర్యంలో రూ.3వేల కోట్లు ఖర్చు పెట్టి గొర్రెల పంపిణీ చేశాము. కోటి యాభై లక్షల గొర్రెల అదనపు ఉత్పత్తి జరిగింది. ఇవన్నీ నిజాలు. గొర్రెల, చేపల దిగుమతి తగ్గిపోయింది. ఆల్ మోస్ట్ జీరో అవుతోంది. ఇవన్నీ ఘన కార్యాలు. నేను తప్పు చెప్తే మత్స్యకారులు, యాదవ సోదరులు ఊరుకుంటారా? టి.అర్.ఎస్. ప్రభుత్వం వచ్చే నాటికి హైదరాబాదు నగరానికి రోజుకి 12వేల గొర్రెలు దిగుమతి అయ్యేవి. మనకు 30లక్షల మంది యాదవులు ఉన్నారు. ఆ దుస్థితి పోవాలని గొర్రెల పంపకాన్ని ప్రారంభించావము. ఇటువంటివి ఎన్నో చేశాము. ఇప్పుడు చదివితే రెండు గంటల

సమయం పడుతుంది. సమయం వృథా చేయదలచుకోలేదు. ఈ విధంగా అనేక కార్యక్రమాలు చేశాము, చేయబోతున్నాము.

ఎవరి పరిపాలనలో భూరికార్డులు అధ్వానంగా తయారయ్యాయో అందరికీ తెలుసు. భూ రికార్డుల ప్రక్షాళన చేశాము. కొత్త రెవెన్యూ చట్టం తీసుకురాబోతున్నాము. మేము ఎవరికీ భయపడము. ప్రతిదానికీ భయపడితే పని కాదు. అవకతవకలు ఉన్నాయి కాబట్టి, కొత్త రెవెన్యూ చట్టాన్ని ప్రస్తుత సభలోనే ప్రవేశపెడదామని అనుకున్నాము. మొన్న బి.ఎ.సి. సమావేశంలో కూడా చెప్పాము. మీరు మధ్యపెట్టి చేతులెత్తేశారని వారు అన్నారు. మేము చేతులెత్తేయము. మాకు చేతులెత్తేసే అవసరమే లేదు. మీరు చేతులెత్తేశారు. మేము ఎన్నికల సమయంలో నిజాయితీగా లక్ష రూపాయల రుణమాఫీ కిస్తీలలో (దశల వారీగా లేదా విడతల వారీగా) చేస్తామని చెప్పాము. కాంగ్రెస్ పార్టీ వారు రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఒకే కిస్తీలో చేస్తామని చెప్పారు. ఈ విషయాన్ని చిన్న చిన్న వాళ్లు చెప్పలేదు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ గారే చెప్పారు. కానీ, ఆ మాటలను ప్రజలు నమ్మలేదు. అయితే, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, పంజాబ్ రాష్ట్రాల ప్రజలు మాత్రం నమ్మి ఓట్లు వేశారు.

ఈనాటికి 110శాతం కూడా రుణమాఫీ చేయలేదు. కావాలంటే, స్పెషల్ ఫ్లైట్ నేనే ఏర్పాటు చేస్తాను. మజ్లీస్, బి.జె.పి., టి.ఆర్.ఎస్., ఇంకా వేర్వేరు పార్టీవారందరం కలిసి పది–పన్నెండు మంది పోదాము. సంపూర్ణ రుణమాఫీ ఏ రాష్ట్రంలో కూడా చేయలేదు. కొన్ని చోట్లైతే అనేక ఆంక్షలు విధించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో రూ.50,000కోట్ల రూపాయలు ఉంటే రూ.10,000 కోట్లు మాత్రమే చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో కోఆపరేటివ్‌కి పరిమితం చేశారు. ఒక్క రాష్ట్రంలో కూడా రుణమాఫీ చేయలేదు. ఇంకా జోక్ ఏమంటే, నెల లోపల ఒకే కిస్తీ క్రింద రుణమాఫీ చేయకపోతే మా ముఖ్యమంత్రిని మార్చేస్తామని మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ గారు చెప్పారు.

ఎనిమిది నెలలు గడిచిపోయింది. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ శివరాజ్‌సింగ్ చౌహాన్ గారు మూడు రోజుల క్రిందట స్టేట్‌మెంట్ ఇచ్చారు. రాహుల్ గాంధీ గారు మీరు ఎక్కడ ఉన్నారు, మీరు ఇచ్చిన హామీ ప్రకారం మా రాష్ట్రంలో ఎనిమిది మంది ముఖ్యమంత్రులు మారాలి, ఎనిమిది నెలలు గడిచిపోయిందని అడిగారు. ఈ పని మీరు చేశారు. కానీ, మేము చేయలేదు. మీరు ఈ విషయాన్ని దయచేసి గమనించుకోవాలి. ఏది పడితే అది చెప్తే ప్రజలు నమ్మరు. మేము లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పాము. Yes, we stand by it. విడతలవారీగా రుణమాఫీ చేస్తామని చెప్పాము. మనకు ఉన్న పరిమితిలో రూ.6,000కోట్లు మూడు నాలుగు విడతలలో రుణమాఫీ జరిగిపోతుంది. నేను తెలంగాణ రైతు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి మీ అప్పులను మీరు రెన్యువల్ చేసుకోండి. కొద్ది రోజుల్లో ప్రతి రైతుకు ప్రభుత్వం నుండి లేఖ వస్తుంది. మీ రుణం ఎంతో, ప్రభుత్వం ఎంత మొత్తం అందిస్తుందో స్పష్టంగా తెలియజేస్తుంది. మీకున్న రైతుబంధు పథకాన్ని వాడుకోండి, మీకున్న అప్పులను కూడా తీర్చుకోండి. మీకు ఎంత మొత్తం ప్రభుత్వం చెల్లిస్తుందని చెబుతుందో అంత మొత్తాన్ని బ్యాంకులకు కాకుండా నేరుగా రైతుకే పంపిద్దామనే ఆలోచన చేస్తున్నాము. వ్యవసాయ శాఖ మంత్రి గారు అందరూ కలిసి ఆ విషయంలో చర్చ చేస్తున్నారు. పది నుండి పదిహేను రోజుల్లో ఓ కొలిక్కి వచ్చి రైతులకు లేఖలు కూడా వెళతాయి. చెప్పిన ప్రకారం యధాతథంగా లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసి తీరుతాం. ఈ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తాము.

ఏదో చెప్పి గోల్‌మాల్ చేసే ఆలోచన మాకు లేదు. మరో రెండు విషయాలను చెప్పాలని అనుకుంటున్నాను. తద్వారా ప్రజలు కూడా తెలుసుకుంటారు. యురేనియం తవ్వకాల గురించి నిన్న సభ్యులు శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ గారు ప్రస్తావించారు. ఈరోజు మండలిలో మంత్రిగారు కూడా ఈ విషయంలో క్లారిఫై చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత యురేనియం తవ్వకాలకు సంబంధించి ఎవరికీ ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. భవిష్యత్తులో ఇచ్చే ఆలోచన కూడా లేదు. ఈ విషయంలో ఎవ్వరూ ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎట్టి పరిస్థితుల్లోను నల్లమల అడవులను నాశనం కానివ్వం. 2009 సంవత్సరంలో వద్దని చెప్తే కూడా కాంగ్రెస్ పార్టీ వారు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అనుమతులు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా తవ్వుతున్నారు. వాతావరణం కలుషితమైపోయిందని ముందు పేజీలో వార్తలు కూడా వస్తున్నాయి.

రైతాంగానికి అన్నం పెట్టే ప్రధానమైన కృష్ణా నది మీద ఉన్న శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, డెల్టా అన్నీ మొత్తం కలుషితమై నాశనమయ్యే పరిస్థితి వస్తుంది. కోటానుకోట్లు

దెబ్బతినే పరిస్థితి వస్తుంది. నాగార్జునసాగర్ నుండి హైదరాబాదు నగరానికి మంచినీటి సరఫరా కూడా ఉంది. ఆ విధంగా రాజధాని నగరం కూడా దెబ్బ తినే పరిస్థితి కూడా వస్తుంది. వీటన్నింటి దృష్ట్యా ఎట్టి పరిస్థితుల్లో యురేనియం తవ్వకాలకు అనుమతులు ఇవ్వం. ఇది ప్రభుత్వం యొక్క స్పష్టమైన నిర్ణయం. కాబట్టి, ఈ విషయంలో ఎవ్వరూ ఆందోళన చెందవద్దని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకుంటే అందరం కలిసి కొట్లాడుదాం, పోరాటం చేద్దామని మనవి చేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, సింగిల్ లైన్ విధానాన్ని సభ పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే మంచిదని మా అభిప్రాయం.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు ఇచ్చిన సలహాను మేము అంగీకరిస్తున్నాను. ప్రభుత్వం రిజల్యూషన్ తీసుకొచ్చి రేపటి సభలో let us pass it unanimously in both the Houses of Legislature and send it to Government of India. We accept the proposal of Bhatti garu. దానిలో భేషజాలు ఉండాల్సిన అవసరం లేదు. రేపటికి రిజల్యూషన్‌కి సంబంధించిన ఏర్పాట్లు చేయమని చీఫ్ సెక్రటరీ గారిని కూడా కోరుతున్నాను.

మరొక విషయం కూడా నేను క్లారిఫై చేయాలి. ఇంతకు ముందు నేను మనవి చేసినట్టు కొత్తగా మతం పుచ్చుకున్నోడికి నామాలెక్కువని సెప్టెంబర్ 17వ తేదీ నాడు ఏదో ప్రైమ్ బద్ధలైపోయినట్టు కొంత మంది చెప్తున్నారు. సెప్టెంబర్ 17వ తేదీ నాడు కన్‌సిస్టెంట్‌గా టి.ఆర్.ఎస్. భవనం మీద మేము కూడా జాతీయ జెండా ఎగురవేస్తున్నాము. ఈరోజు వరకూ ఎగరేస్తూనే ఉన్నాము, ఉంటాము. ఈ విధంగా చాలా మంది చేస్తూనే ఉంటారు. సెప్టెంబర్ 17వ తేదీ నాడు మేము ఎవరినీ అణచివేయము. ఎవరు ఏమి చేయదలచుకుంటే అది చేసుకోవచ్చు. పిల్లి మొగ్గలు వేసేవాడు పిల్లి మొగ్గలు వేసుకోవచ్చు, పది అంతస్తుల మీద జెండాను ఎగరేసుకోవచ్చు, ఊరేగించే వారు ఊరేగించుకోవచ్చు. ఊరేగిస్తామంటే కూడా అనుమతి ఇస్తాము.

2.00 మ. ఎందుకు ఆపుతాము నాకు అర్థం కాదు. It was a transformation - transformation from autocracy to democracy. వల్లభాయి పటేల్ గురించి, నిజాం గురించి కూడా చాలా మంది నిందించి మాట్లాడుతున్నారు. వల్లభాయి పటేల్ గారు హోం మినిస్టర్‌గా ఉన్నందున నిజాంకు "రాజ్‌ప్రముఖ్" అనే బిరుదు ఇచ్చి గవర్నర్ పోస్టు ఇచ్చారు. అది ఎట్లా సమంజసం అవుతుంది? అందులో డిఫరెన్స్ ఉంది. 17th September 1948 - it was a transformation and simultaneously it was also a black period. వేల మంది అమాయకులను ఊచ కోత కోశారు. కమ్యూనిస్టు పోరాట యోధులను పట్టపగలే కాల్చి చంపేశారు. మాజీ హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డిగారి తండ్రిని వాళ్ల ఊరిలో11గంటలకు మామూలు కానిస్టేబుల్ తుపాకి పెట్టి చంపివెళ్లాడు. ఎవరు ఎక్కడ పోయారో తెలియదు. చాలా మందిని ఊచ కోతకు గురిచేశారు. ఆ తర్వాత నాలుగేండ్లు తెలంగాణ భయంకరమైన నరకం అనుభవించింది. రెండేళ్లు అయితే ఇంకా భయంకరంగా ఉండేది. నల్గొండ, వరంగల్, అనేక జిల్లాల్లో దండుబాటలు అని ఉండేవి. దండు అంటే సైన్యం, సైన్యం పోవడానికి నిర్మించిన బాటలు అంటారు. అక్కడ అవి ఉన్నాయి, కనపడుతాయి. General J.N. Chowdhary ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల పాటు చాలా క్రూరాతిక్రూరమైన మిలిటరీ పరిపాలన జరిగింది. Those two years were black years for Telangana. వేలాది మందిని ఊచకోత కోశారు. కమ్యూనిస్టు పార్టీ అంటేనే చంపేశారు. ఇవన్నీ కూడా జరిగాయి. అందులో మిక్స్‌డ్ ఉంది కాబట్టి అది హిందువులదో, ముస్లీమ్‌లతో కాదు యావత్ తెలంగాణ సమాజమే ఒక traumaకు గురైంది. దానికి ఒకరు విమోచన అని, మరొకరు విముక్తి అని లెఫ్టిస్ట్ ఒక రకంగా, రైటిస్ట్ ఒక రకంగా అనేకమైన పేర్లు పెట్టి దాన్ని రకరకాలుగా వాడుకోవాలి, దాన్ని ఒక సెంటిమెంట్ క్రింద చిత్రీకరించాలని చూస్తుంటారు. During the course of Telangana agitation and as a leader నేను కూడా డిమాండ్ చేశాను. రాష్ట్రం వచ్చిన తర్వాత దాని గురించి సమగ్రంగా పరిశీలన జరిపితే దానిలో ఉన్న సంక్లిష్టతలు మన మేధావులు, కవులు, బుద్ధిజీవులు నాకు చెప్పారు. ఇది పాత గాయాలను ప్రేరేపించడమో, లేకపోతే ఒక రకమైన సమాజాన్ని డివైడ్ చేయడమో ఇంకోకటో జరుగుతుంది. అంతా సబబుగా ఉండదండీ. మీరు డిమాండ్ చేశారు కరెక్టే కానీ, ఇప్పటి సమాజానికి ఇది రెలవెంటా, కాదా ఆలోచించుకోవాలని చెప్పారు. అందరితో మాట్లాడినప్పుడు ప్రతివాళ్లు ఇచ్చిన సలహా ఏమంటే Don't rake up the old issues. అది పనికొచ్చేదికాదు. చరిత్ర, కాలగమనంలో పోయింది. We are part of Indian Union. We are a State. ఇండియన్ యూనియన్‌లో ఉన్న దానికి సెల్యూట్ చేస్తున్నాము, సెలబ్రేట్ చేస్తున్నాము. We are helping the Nation's growth. రాష్ట్రంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

జరుపుకుంటున్నాము. ఏది ఏమైనా తెలంగాణకు జరిగిన నిజమైన విముక్తి in a sentence 1948లో జరిగింది గొప్పవిషయం ఏమీ కాదు. ఆ తర్వాత తెలంగాణ గతి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు అయింది. నిజాం కాలం నుంచి 50,60 సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వచ్చింది. మళ్లీ మరో 60 సంవత్సరాల యాతన పడ్డారు. అనేక పోరాటాలు, అనేక చావులు, బలిదానాలు, జైళ్లు , లాఠీలు, తూటాలు తర్వాత, 2014 జూన్ 2 నిజమైన విముక్తి తెలంగాణకు లభించింది. ఇందులో ఎవ్వరికి ఎటువంటి సందేహం లేదు. నిజమైన విముక్తి, నిజమైన విమోచన ఎవ్వరు ఇష్టమున్న పదాలను వాళ్లు పెట్టుకోవచ్చు. అది నిజంగా తెలంగాణకు జరిగిన విముక్తి. అప్పటి నుంచి తెలంగాణ సమాజం శాంతిగా ఉన్నది. Single incident of మతకల్లోలం లేదు, శక్తులు గోతిగాడి నక్కల్లాగ కాచుకొని ఉండేవి. వాళ్లకు చాలా కఠినంగా చెప్పాము. ఇటువంటి అశాంతిని ప్రబలింపచేసే ప్రయత్నాలు ఎవ్వరు చేసినా నిర్దాక్షిణ్యంగా IRON hand తో అణచివేస్తాము. At any cost తెలంగాణలో ఉన్న శాంతిని చెడిపోనివ్వము. At whatever cost it is, అక్కడ కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదు. తెలంగాణ రాష్ట్రం సంతోషంగా కంటి నిండా నిద్రపోతూ ఉన్నది. మునుపు ఉన్నంత పరిస్థితి లేదు. పేదలు పప్పో, పులుసో తిని బ్రతికే పరిస్థితి ఉన్నది. ఆగ మాగం లేదు. గర్వపడుతున్నాము, వలసలు బంద్ అయ్యాయి. రివర్స్ మైగ్రేషన్ స్టార్ట్ అయింది. పాలమూరు జిల్లాలోని కొన్ని గ్రామాల్లో ప్రజలు వెళ్లి మాకు హైదరాబాద్ కార్డులు అవసరం లేదు వాటిని ప్రభుత్వం తీసుకొని ఇక్కడే మా ఊరిలో ఇవ్వండని అడుగుతున్నారు. మెదక్ జిల్లాలోని నారాయణ్‌ఖేడ్‌లో కూడా అడుగుతున్నారు. కష్టంతో తెచ్చుకున్న తెలంగాణ కాబట్టి ఏ విషయంలో కూడా కాంప్రమైజ్ కాము. ఇంకా చాలా మెటీరియల్ ఉంది నేను చెప్పదలచుకోలేదు.

భట్టి విక్రమార్క గారికి ఒక మనవి చేస్తున్నాను. ఏది పడితే అది మా మీద విమర్శలు చేస్తే మంచిది కాదు. సబబుగా ఉన్నది చేయండి మేము స్వీకరిస్తాము. We are ready. Once again, I am reiterating నిన్న వారు కొంచెం సత్యదూరమైన విషయాలు చెబుతుంటే నాకు కోపం వచ్చింది నేను పరుషంగా మాట్లాడాను. నాకు ఆ విషయంలో బాధకలిగిందని విచారం కూడా వ్యక్తం చేస్తున్నాను. కాళేశ్వరం విషయంలో మాత్రం ఒక విషయం తేలాలి. సత్యాలు ప్రజలకు తెలియాలి. దాని మీద దుష్ప్రచారం మంచిది కాదు మానుకోమని నేను చెబుతున్నాను. మీకు చెడ్డపేరు వస్తుంది. నా ఐప్యాడ్‌లో యాప్ ఉంటుంది ఏ బ్యారేజిలో, ఏపంప్ హౌస్ వద్ద నీళ్లు పోస్తుందా లేదా అనేది ఎలక్ట్రానిక్ సదుపాయం ఉంది కాబట్టి అన్నీ తెలుస్తాయి. ఈరోజు ఆదివారం. కావున ఈ రోజు పొద్దున కూడా నేను మేడిగడ్డ బ్యారేజీని ఓపెన్ చేసి చూశాను. ఆ బ్యారేజీ మీద వేలాది మంది ప్రజలు ఉన్నారు. అంబటిపల్లి విలేజ్ అక్కడ ఉన్నదని ప్రపంచంలో ఎవ్వరికి తెలియదు. బాగా అడవి ప్రాంతం, ఈ మధ్య శని, ఆదివారాల్లో 25వేల మంది సందర్శకులు అక్కడకు వెళుతున్నారు. మీరు అనవసరంగా దానిపై వ్యతిరేకంగా మాట్లాడే ప్రయత్నాలు చేయకండి. నేను ఎక్కువగా చెప్పను, సింపుల్‌గా చెబుతాను. నిజామాబాద్ జిల్లా జెడ్‌పిటిసిలు మొత్తం అక్కడకు వెళ్లారు. అందులో కాంగ్రెస్ వాళ్లు కూడా right now బ్యారేజి మీద ఉన్నారు. ఈ విధంగా అనేకమంది వెళ్లారు. సబ్జెక్ట్ ఏమంటే వాళ్లు నమ్మింది కరెక్ట్ కాదు. ఇక్కడ మరో విషయాన్ని కూడా నేను క్లారిఫై చేయాలి.

గతంలో సమైక్య రాష్ట్రం ఉన్నప్పుడు మంత్రి నిరంజన్‌రెడ్డిగారు కూర్చున్న కుర్చీలో నేను కూర్చునేవాడిని. అప్పుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. I think it was in the year 2002 or 2003. సెక్రటరీ గారిని అడిగితే ఆ రికార్డు కూడా ఇస్తారు. ఎవరైనా తీసుకోవచ్చు. టిఆర్ఎస్ పార్టీ ఏకైక ఎమ్ఎల్ఏగా ఇప్పుడు మంత్రి నిరంజన్‌రెడ్డిగారు కూర్చున్న కుర్చీలో కూర్చొని నేను మాట్లాడాను. ఈ రాష్ట్రానికి నీళ్లు ఉన్నాయి. కానీ, ఎందుకో సమైక్య పాలకులు ఒక్కటే విధానంలో పోయారు they have failed. తెలంగాణను మభ్యపుచ్చి, మోసపుచ్చి, ప్రాజెక్టులు ఇచ్చినట్లు నటించి ఆంధ్రకు నీళ్లు తీసుకెళ్లే దుష్టప్రయత్నాలు చేశారు తప్ప ఎందుకో వాళ్లకు ఆ సమదృష్టి లోపించింది. రాష్ట్ర విభజనకు కేసీఆర్ కారకులు అంటున్నారు అది కాదు. మీరే కారకులు. నేను సినిమా యాక్టర్‌ను కాదు. నేను మాజీ ముఖ్యమంత్రిని కాదు, మాజీ ప్రధానమంత్రిని కాదు, పెద్ద డబ్బు ఉన్న వాడిని కాదు, నేను చెబితే తెలంగాణ సమాజం కోసం పాటుపడతారా? 58 సంవత్సరాల తర్వాత నాలాంటి వాళ్లు వెళ్లి పిలిస్తే లక్షల మంది ప్రజలు తెలంగాణ కోసం పాటుపడ్డారంటే ఎందుకు పడ్డారో అర్థం చేసుకోమని చెప్పాము. వినలేదు, గోల్‌మాల్ చేసే కార్యక్రమాలు చేశారు. వాళ్ల ప్రయోజనాల కోసం నీళ్లు పెట్టారు. ఎవరూ పెట్టినా దానికి అతీతం ఎవరూ కాదు. పలానవాళ్లు అతీతం అని కాదు.

చంద్రబాబునాయుడు గారు, వైయస్ రాజశేఖర్‌రెడ్డిగారు, కిరణ్‌కుమార్ రెడ్డిగారు, రోశయ్యగారు ఉన్నా కూడా అదే ప్రయత్నం చేశారు. ఏవిధంగా మోసం జరిగిందో తమరికి కూడా తెలుసు. చంద్రబాబునాయుడు గారు పడమరకు బాబ్లీ అని పడమరకు చూపించారు. ఏముందంటే అందులో ఏమి లేదు. మన్ను, రాదు మశానం రాదు. రాజశేఖర్ రెడ్డిగారు తమ్మిడి హట్టి చూపించారు. ఈయన ఉత్తరాన చూపించారు, ఆయన పడమర చూపించారు. అసలు నీళ్లు ఉన్న మేడిగడ్డను చూపించింది ఒక్క టిఆర్‌ఎస్‌పార్టీ మాత్రమే.

2.10 మ. అవును ఇది చరిత్ర. బాబ్లీ ప్రాజెక్టు గురించి లొల్లి పెడుతుంటే దయాకర్ రావు గారు కూడా వెళ్లారు. వీళ్లను మాములుగా కొట్టలేదు. ఆ విషయం నాకు తెలియదు వారే చెప్పారు. తెలంగాణ ప్రజలను గోల్‌మాల్‌లో దింపాలి. ఈ గోల్‌మాల్‌లో దింపే కార్యక్రమం నీళ్ల విషయంలోనే కాదు ప్రతి దానికి ఉండేది. ప్రస్తుతం వారు ఉన్న సీట్లో ఆనాడు నేనున్నాను, ఇక్కడ చంద్రబాబు నాయుడుగారు ఉన్నారు. లోకల్, నాన్‌లోకల్ ఇష్యూ మీద పెద్ద గడబిడ జరుగుతోంది. తెలంగాణ ఆక్రమణలో మా ఉద్యోగాలు పోయాయి. వాళ్లంతా ఆలోచన చేసి 'గిర్‌గ్లాని' కమిటీ వేశారు. నేను అదే సీట్లో ఉండి అన్నాను. అయ్యా! చంద్రబాబు నాయుడు గారూ, చిత్తశుద్ధి ఉంటే ఇన్ని లెక్కలు, ఇంత ఇస్తున్నాం దీనికి కమిటీ ఎందుకయ్యా? వీటన్నింటికంటే ఎక్కువగా సెక్రటేరియట్ గేట్ దగ్గరకు వెళ్లి ఇద్దరం కలిసి నిలబడదాం. ఒక ఆనపకాయ పట్టుకొని బయటికి వెళ్లే వాళ్లను ఇది ఏందిరా భాయి అని అడుగుదాం. సొరకాయ అని చెబితే మావాడు, ఆనపకాయ అని చెబితే మీ వాడు. ఒక్క దెబ్బతో తేలిపోతుందని ఆనాడు ఈ సభలో నేను మాట్లాడాను. ఇట్లా ఏ ఇష్యూ వచ్చినా గోల్‌మాల్‌లో దింపడం తప్పా, సమైక్య పాలకులు ధర్మంగా ఏమీ చేయలేదు.

అక్కడ నేను నిలబడి చెప్పాను. ఆరోజు కృష్ణా డెల్టా పంటలు ఎండిపోయాయి. Academic interestతో చూడాలనుకుంటే సభ్యులు తీసుకొని చూడొచ్చు. ప్రతిభా భారతిగారు స్పీకర్‌గా ఉన్నప్పుడు నేను 40 నిమిషాలు మాట్లాడాను. అమ్మా! ఇది ఉభయ రాష్ట్రాలకు పనికి వచ్చేదని చెబితే, అందుకు వారు అనుమతి ఇచ్చారు. I was on record of this House. సెక్రటరీ గారిని అడిగి ఎవరైన వీడియో, డిబేట్ బుక్స్ తీసుకోవచ్చు. అప్పడున్న ప్రధానమంత్రి గారికి అసెంబ్లీ తీర్మానాన్ని జతపరుస్తూ ఆయనకు ఉత్తరం రాశాను. నువ్వు చేసేది తప్పు, కృష్ణా డెల్టా ప్రజలను కూడా మోసం చేస్తున్నావు, మా తెలంగాణను ఎట్లాగూ ముంచుతున్నారు, వాళ్లను కూడా ముంచుతున్నావని నేను చెప్పాను.

ఈరోజు ఉత్పన్నమైన పరిస్థితికి అనుకూలంగా, ఈ రోజు ఉన్న డైనమిక్స్‌కు అనుకూలంగా ఇంజనీర్లను పిలిచి, మాట్లాడి, ఆ విధంగా చెయ్యాలి, కానీ అలా చేయడం లేదని చెప్పాను. ఆయన వినలేదు. మంచిగా మాట్లాడావని, ఆరోజు కృష్ణా డెల్టా రైతుల నుంచి ఫోన్‌లు కూడా వచ్చాయి. ఆ విధంగా నీళ్ల విషయం గురించి మేము చెప్పడం జరిగింది. మేము 47 రోజులు జలసాధన పోరాటం చేశాం. విడమర్చి చెప్పాం. అయ్యా! నీళ్లు ఉన్నాయని చెబితే ఇవ్వలేదు. వివక్ష వద్దని చెబితే వినలేదు. ఎడమ కాలువకు కరెంటు బిల్లు పెట్టారు, కుడి కాలువకు ఫ్రీగా ఇచ్చారు. మేము కొట్లాడిన తరువాత బంద్ చేశారు.

జూరాల ప్రాజెక్టును గులాబి జెండా ఎగిరేవరకూ నింపలేదు, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించలేదు. ఇలా చెప్పాలంటే గంట, రెండు గంటల సమయం పడుతుంది. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు కూడా దీనికి అతీతం కాదు. ఆయన కూడా మోసమే చేశారు. ఈరోజు నేను స్పష్టంగా చెబుతున్నాను. ఇటీవల కాలంలో ఆంధ్ర ముఖ్యమంత్రి గారు వచ్చారు. మేమిద్దరం సమావేశాలు జరిపాం. మేము తెలంగాణ వచ్చిన తరువాత ఏవిధంగా మహారాష్ట్రతో ఒప్పందం చేసుకున్నాం, కష్టపడి ఏ విధంగా నీళ్లు తెచ్చుకున్నామో, మీరు కూడా అలా తెచ్చుకోని, బాగుపడమని చెప్పాను. నేనే స్వయంగా మాట్లాడిన మాట గురించి తెల్లారి పేపర్లో వచ్చింది. మాకు భేషజాలు లేవు. రెండు రాష్ట్రాలలో ఉన్న తెలుగు రైతులు బాగుపడాలి. అందుకు మేము సహకరిస్తాం. మాకు ఆ ధర్మం ఉందని నేను చెప్పాను.

ఇదంతా ఎందుకు చెప్పవలసి వస్తుందంటే అధ్యక్షా, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు రైతు పక్షపాతి. కాకపోతే ఆంధ్ర రైతు పక్షపాతి. ఆ ప్రాంతం వారు కాబట్టి ఆయనది తప్పు లేదు. ఆయన పులిచింతల, పోలవరం ప్రాజెక్టులు కట్టుకోవాలి, శ్రీశైలానికి గండి పెట్టి, పోతిరెడ్డి పాడుకు నీళ్లు ఎక్కువగా తీసుకెళ్లాలి. ఇది ఆయన ఎజెండా. మరి తెలంగాణకి ఎట్లా? మేము ఇక్కడ లొల్లి పెడుతున్నాం కదా. మాది పెద్ద గోల. మామూలు గోల కాదు. ఒక దశలో తమరు కూడా దాంట్లో జాయిన్ అయ్యారు. ఏదో ఒకటి చేయాలి. వారివల్ల అవుతుందా, పోతుందా, ఇవి అవుతాయా, చస్తాయా? అనే పద్ధతిలో పెట్టింది.

2007వ సంవత్సరంలో గులాబి జెండా ఎగరగానే చంద్రబాబు నాయుడు గారు తాపిమేస్త్రీని హెలికాప్టర్‌లో తీసుకువెళ్లి, గోదావరి ఒడ్డులో పునాది వేశారు. ఆ సమయంలో నేను సిద్ధిపేట ఎంఎల్ఏగా ఉన్నాను. నా పేరు చెప్పగానే సిద్ధిపేట కోమటి చెరువులో నీళ్లు దూకినట్లు, తెల్లారి పత్రికలో మొదటి పేజీలో కలర్ ఫోటోతో వచ్చింది. ఆరోజు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయడుగారు, దేవాదుల ప్రాజెక్టును 18 నెలల్లో పూర్తి చేసి, 50 టిఎంసీలు కేటాయించి, 5 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పారు. ఇప్పటికి ఎన్ని నెలలు అయ్యింది అధ్యక్షా. అట్లా ఇరుకున పెడతారు. పర్యావరణం అంటారు, కథ అంటారు. ఎస్ఎల్‌బిసి గతి ఏమైంది. దానిని తీసుకెళ్లి సొరంగంలో పెట్టారు. ఇప్పటికి వెళ్లే దిక్కులేదు. త్రవ్వుతూనే ఉన్నారు, నడుస్తూనే ఉంది. ఆ ప్రాజెక్టు రెండేళ్లకు పూర్తవుతుందో, మూడేళ్లకు పూర్తవుతుందో ఆ భగవంతుడికే ఎరుక. దానిని వెనుకకు తీయరాదు, ముందుకు తీసుకెళ్లరాదు. తెలంగాణ ప్రాజెక్టులన్నీ ఇదే విధంగా ఉన్నాయి. దానికి సంబంధించిన సమాచారం కూడా ఇచ్చాం, చదవండి. నేను ఈ మాట సిన్సియర్‌గా చెబుతున్నాను. అంతకు ముందు నాకు కూడా తెలియదు. నేను గోదావరి ప్రాంతం మనిషిని కాదు. మాది సిద్ధిపేట. తరువాత చూశాను కాని నాకు పూర్తి వివరాలు తెలియదు. ఉద్యమంలో ఉన్నాను కాబట్టి, రోజు వాదన కాబట్టి, జరిగిన అన్యాయాన్ని ప్రపంచానికి చెప్పాలి కాబట్టి నేర్చుకున్నాను. ఒక రోజు ఖమ్మం పట్టణంలో ఉండి, మరుసటి రోజు కొత్తగూడెం సభలో మాట్లాడవలసి ఉండగా, ఒక్క తప్పు మాట్లాడినా నన్ను బ్లాస్ట్ చేస్తారనే పరిస్థితులలో, నీటిపారుదల నిపుణులైన ఆర్. విద్యాసాగర్ రావు గారిని (వారు ఇప్పుడు లేరు, చనిపోయారు), అడిగి, బ్రతిమాలి వివరాలు తీసుకొని మాట్లాడాను. ఖమ్మం నుంచి రాత్రి 11.00 గంటలకు ఫోన్ చేస్తే శ్రీ విద్యాసాగర్ రావు గారు ఫైల్ చూసి చెబితే తెల్లారి అదే మాట నేను కొత్తగూడెం సభలో మాట్లాడాను. తప్పులను తెలుసుకోవాలి. నేను నేర్చుకున్నాను అధ్యక్షా, నాకు కూడా తెలియదు. ఇది మన సొంత రాష్ట్రం. Let us not curse our own State for the sake of silly politics. Please, for God's sake don't do it. తెలంగాణకు నీళ్లు రావాలి. మనకు నీళ్లు కావాలి. చాలా బాధలు, దుఃఖాలు పడ్డాం. మన రైతులు నాశనమయ్యారు. వాగులన్నీ దుమ్ములేచి పోయాయి. మంజీర నది ఎండిపోయింది. పాలమూరులో దుందుభి నది కూడా ఎండిపోయింది. పెద్దవాగు ఎండిపోయింది. అవి రిస్టోర్ కావాలి. ఆ ఫ్లోరా, ఫానా వంల్లీ రావాలి. ఆ బయో డైవర్సిటీ పెరగాలి. తెలంగాణలో తేమ శాతం పెరగాలి. అందుకే మొండిగా మేము పని చేస్తున్నాం. కరెంటు విషయంలో అనేక భయాలుండేవి. నేను చాలా మొండిగా లేకపోతే ఈ వెలుగు రాకపోయేది. నేను గొప్పగా చేశానని అనడం లేదు. కొన్ని సందర్భాలలో కొంత మొండితనం అవసరం. గట్టిగా లేకపోతే పని జరగదు. జరగనివ్వరు. ఆ విధంగా పూర్తి స్థాయిలో మేము అధ్యయనం చేశాం. ఇది మేము చెబుతున్న స్టోరీ కాదు.

చేవెళ్ల దగ్గర కొండా వెంకట రంగారెడ్డి గారి విగ్రహం పెడితే అక్కడ సభలో చెప్పాను. ఎక్కడ ప్రాణహిత, ఎక్కడ తమ్మిడిహట్టి, ఎక్కడ చేవెళ్ల? అక్కడ నీళ్లే లేవని చెప్పాను. అదొక పెద్ద ఇష్యూ అయింది. రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో తెలంగాణలో ఇంజనీర్‌లకు నోరు లేదు. ఏమి చేయాలి. రెహమాన్ గారనే ఒక ఇన్‌చార్జ్ ఈఎన్‌సి ఉండేవారు. ఆయన చెప్పిందే రాజ్యం. తమ్మిడిహట్టిలో నీళ్లు లేవు. అవును. 152 మీటర్ల ఎత్తు కడితే, మహారాష్ట్రలో కొంత ముంపుకు గురవుతూ, అక్కడ నిల్వ ఉండే నీరు 6 టిఎంసీలు మాత్రమే. ప్రాణహిత-చేవెళ్ల క్రింద ప్రతిపాదించిన ఆయకట్టు 16 లక్షల ఎకరాలు. మొత్తం స్టోరేజి కలిపి 16 టిఎంసిలు. మిగిలిన 11 టిఎంసిలతో చెరువులలో నీళ్లను నింపడం వలన 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందా?

త్రాగునీటి కోసం 15 టిఎంసిలు, మిగిలిన అవసరాలకు 25 టిఎంసిలు, మొత్తం 40 టిఎంసిలు సరిపోతాయి. నిజానికి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సిడబ్ల్యుసి అనుమతి ఇవ్వలేదు. Hydraulogical Clearance is the basic requirement. అది లేకపోతే ప్రపంచంలో ఎవ్వరూ రూపాయి అప్పు ఇవ్వరు. ఏ అనుమతి రాదు. ప్రాణహిత-చేవెళ్ల అనే ప్రాజెక్టుకు అనుమతే రాలేదు. దానిమీద correspondence జరిగింది. ఆ వివరాలు వారికి ఇచ్చిన నోటులో ఉంది. మీరు రూ.25 వేల కోట్ల ఖర్చులు ప్రతిపాదించారు. Cost benefit ratioలో రావడం లేదని చాలా స్పష్టంగా చెప్పారు. దీనిలో తప్పు ఉన్నది. ఆన్‌లైన్ రిజర్వాయర్‌లు లేవు. సాధారణంగా ఆర్టిఫిషియల్ రిజర్వాయర్‌లను నదుల మీద కడతారు. ఆ అవకాశం లేదు కాబట్టి మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, సిద్ధిపేటలోని రంగనాయక్ సాగర్, అనంతగిరి లాగా రిజర్వాయర్‌లను కట్టాలని చెప్పారు. కానీ వాళ్లు కట్టలేదు.

2.20 మ. ప్రతిపాదనలు కూడా పెట్టలేదు. చివరికి మీరు మొదలు పెట్టి పనులు చేశారు. 7,8వేల కోట్లు రూపాయలు ఖర్చు చేశారు. అదంతా అవినీతిమయం. అవన్నీ మాదగ్గర ఉన్నాయి. అడ్వాన్స్ మొబిలైజేషన్, ఈపీసీ కాంట్రాక్టులు మొద లైన పనులు చేశారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత అడిగాము. నీళ్లు లేవు అని సిడబ్ల్యూసి వారు హైడ్రోలాజికల్ క్లియరెన్స్ ఇవ్వలేదు, రిజెక్ట్ చేశారు. మీకు ఇచ్చిన డాక్యుమెంట్స్‌లో దానికి సంబంధించిన వివరాలు ఉన్నాయి. దయచేసి చదవండి. అప్పటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి పృథీరాజ్ చౌహాన్‌గారు నాకు మంచి మిత్రుడు, మన్మోహన్‌సింగ్ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు He was my Cabinet colleague. అతనిని మీరు ఎందుకు ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నారని అడిగితే, మా రాష్ట్రానికి సంబంధించిన రైతుల భూములు ముంపుకు గురవుతున్నందున ఒప్పుకోమని వారు సీరియస్‌గా చెప్పారు. తదనంతరం వారు బ్యారేజీ కట్టనివ్వలేదు. 5టీయంసీల నీళ్ల కోసం 152మీటర్లు ఎత్తు కట్టాలి. డైవర్టేబుల్ వాటర్ లేదు, 75శాతం డిపెండబుల్ తీసుకున్నా, 148 మీటర్లు ఎత్తు కట్టినట్లైతే 40, 42 టీయంసీల కన్నా ఎక్కువ నీళ్లు రావు అని వారు స్పష్టంగా చెప్పారు. పైన ఉన్న రాష్ట్రాలకు 63, 65 టీయంసీలు ఆల్‌రెడి కమిటెడ్ ప్రాజెక్టులు ఉన్నవి. వచ్చే వాటిలో మీరు మంచి నీళ్లకు పెట్టారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ప్రాజెక్టుపై మాకు serious conviction ఉంది కాబట్టి మేము స్టడీ చేశాము. రీ-డిజైన్‌కు ప్రవోకేట్ చేసింది మేము కాదు. ఆ ప్రాజెక్టులను రీ-డిజైన్ చేయడానికి కారణం సెంట్రల్ వాటర్ కమీషన్ ఆఫ్ ఇండియా. సభ్యులు దయచేసి అర్థం చేసుకోవాలి. మీకు ఇచ్చిన డాక్యుమెంట్లలో సిడబ్ల్యూసీ లెటర్ ఉంది చదవండి. మంత్రి హరీష్‌రావు గారు నాలుగు సార్లు వెళ్లి సంబంధిత కేంద్ర మంత్రిగారిని గోదావరి నీళ్లలో మాకు కూడా హక్కు ఉంది ఇస్తారా, ఇవ్వరా? అని అడిగారు. గోదావరి నీళ్లలో 950 టీయంసీల కేటాయింపులు ఉన్నాయని మేము వారికి స్పష్టంగా చెప్పాం. We take water now ఇవ్వవు అని 2015వ సంవత్సరంలో అంటే తిరస్కరించారు. సిడబ్ల్యూసీ హైడ్రోలాజికల్ క్లియరెన్స్‌కు పర్మిషన్ ఇవ్వమని చెప్పారు. ఏం చేయాలని వారిని అడిగితే, ప్రత్యామ్నాయ ప్రతిపాదన కోసం వెళ్లమని సూచించారు. అప్పుడు రీ-డిజైన్ చేశామనే విషయాన్ని సభ్యులు దయచేసి అర్థం చేసుకోవాలి. సమైక్యవాదులు అవలంబించిన పక్షపాత వైఖరి ఏ విధంగా ఉందంటే, తమ్మిడిహట్టి ప్రాజెక్టు దగ్గర మనకు కావలసినంత నీళ్లు లేవు. అది కూడా ఎల్లంపల్లికి డైరెక్టుగా వస్తుందని గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు. అలా రాదు. అది తప్పు. అందులో కూడా 40 మీటర్ల లిఫ్ట్ ఉంది. లిఫ్ట్ లేకుండా నీళ్లు రావు.

ఆ విధంగా పనికిరాదని సిడబ్ల్యూసి చెప్పిన తరువాత, then we resorted to re-designing the Project. అప్పుడు మేము లైడార్ సర్వేలు, ఫిజికల్ సర్వేలు చేశాము. అధ్యక్షా, అంతకు ముందు హెలికాప్టర్లలో ముఖ్యమంత్రులు తిరిగేవారు. మంత్రులను కూడా తిప్పకపోయేది. మేము ఆ స్టైల్ మార్చి తెలంగాణలో ఉన్న 35మంది రిటైర్డ్ ఇంజనీరింగ్ ఉద్యోగులను నాలుగు హెలికాప్టర్లలో ప్రతి సైట్‌లో తిప్పాము. ఈ రోజు మేము చేపట్టిన తుపాకులగూడెం, మేడిగడ్డ బ్యారేజ్, పాలమూరు ప్రాజెక్టుల వద్ద వారం రోజుల పాటు తిరిగాం. వారందరు నా మాట వింటున్నారు. 35మంది రిటైర్డ్ ఇంజనీర్లను హెలికాప్టర్ల ద్వారా సర్వే చేయించి సాంకేతికపరమైన అంశాలు తెప్పించుకొని , దానిని ప్రైవేటు సంస్థలకు కాకుండా 16,17 దేశాల్లో పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న వ్యాప్కోస్ సంస్థకు అప్పగించాము. నిజాయితీగా తెలంగాణకు నీళ్లు వచ్చి తీరాలి కాబట్టి, అ తపనతో మేము పనిచేశాము. వ్యాప్కోస్ సంస్థ వారు సర్వే తేల్చి మేడిగడ్డ సైట్‌ను నిర్ధారణ చేశారు. కొద్దిగా అటో ఇటో గోదావరి మీద కట్టుకోవాలని వారు చెప్పారు. సమైక్య వాదుల కుట్ర ఏమంటే, తమ్మిడి హట్టిని చూసి ప్రాజెక్టును అటుపోవాలి. అక్కడ 40,50 టీయంసీల కంటే ఎక్కువ రాదు. పైనుంచి వచ్చే గోదావరి కానీ, మానేరు కానీ, క్రింద తమ్మిడిహట్టి నుంచి కాళేశ్వరం దాకా వచ్చే 90 నుంచి 100 కిలోమీటర్ల దూరంనుండి వచ్చే నీళ్లన్నీ డైరెక్ట్‌గా ధవళేశ్వరం పోవాలి. ఇది జరుగుతున్న కుట్ర. దీన్ని గమనించి ఇది పాయింట్ కాదని, మేడిగడ్డ దగ్గర వ్యాప్కోస్ సంస్థ ఇచ్చిన సర్వే రిపోర్టు ప్రకారం, ఇంజనీర్లు ఇచ్చిన డిజైన్ ప్రకారం ఒకటికి పదిసార్లు, వందసార్లు, ఒక్కో రోజు రాత్రి మూడు గంటల వరకు ఇక్కడున్న విధంగా స్క్రీన్ పెట్టుకొని, అప్పుడప్పుడు మా ఎమ్మెల్యేలు నన్ను కలవడానికి వచ్చినప్పుడు సార్, స్క్రీన్ మీద ఉన్నాడంటే మనతో మాట్లాడరని భావించి, వారు కలవకుండానే పోయేది. పాలమూరు జిల్లా, అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించిన లోకేష్ రెడ్డి అనే వ్యక్తి కంప్యూటర్ మీద పని చేసేవాడు. కరువు జిల్లా నుంచి వచ్చాడు కాబట్టి తపన పడేది. దాదాపు 7,8 మాసాలు

J.130-12

రాత్రింబవళ్లు కష్టపడి పెట్టాము. దాని ఫలితం ఏమంటే, మీరు వ్యాప్కోస్ సంస్థ వారి రిపోర్టు ప్రకారం ప్రతిపాదిస్తున్న మేడిగడ్డ ప్రాజెక్టు దగ్గర 284 టీయంసీల నీటి లభ్యత ఉందని, CWC gave a report. మీకు ఇచ్చిన బుక్‌లో ఉంది దయచేసి చూడండి. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఒక తెలంగాణ ఉద్యమకారునిగా 40 టీయంసీల నీటి లభ్యత ఉన్న దగ్గర ప్రాజెక్టు కట్టాలా? 284 టీయంసీల నీటి లభ్యత ఉన్న దగ్గర ప్రాజెక్టు కట్టాలా? ఏది న్యాయం? తిమ్మిని బమ్మిచేసి మాట్లాడుతామంటే, ఎట్లా చెప్పాలి? దయచేసి అపోహకు పోవద్దు. మేము కడుపు, నోరు కట్టుకొని పని చేశాము. రాబడి పెరుగుతుందని, పెంచారని చాలా దుర్మార్గమైన మాట మాట్లాడారు. దానికి మేము చాలా చింతిస్తున్నాము. వంద శాతం బాధ కలిగింది. మేము అలాంటి పని చేయలేదు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారు వయస్సులో నాకంటే చిన్నవారైనప్పటికీ, అహం పక్కన పెట్టి ప్రాజెక్టు విషయమై అయిదు సార్లు వారి దగ్గరికి వెళ్లాను. ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు గారు ఒక 20 సార్లు వెళ్లారు. ప్రాజెక్టు గురించి నాగ్‌పూర్‌లో సమావేశం ఏర్పాటు చేశాము. చర్చకు రమ్మంటే, నేను హరీష్‌రావు గారిని, ఇంజనీర్లను లైఫ్ రిస్కు తీసుకొని పంపితే వారు మాట్లాడి వచ్చారు. అనేక పర్యాయాలు తిరిగిన తరువాత చివరగా నేను వెళ్లి అప్పటి మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్న మన తెలంగాణ బిడ్డ విద్యాసాగర్ రావుగారి సహకారం తీసుకొని సమావేశానికి వెళ్లాను. మొదటిసారి సమావేశానికి వెళ్లినప్పుడు అక్కడ రాజ్‌భవన్‌లోని ఒక హాలులో సమావేశం ఏర్పాటు చేశారు. అప్పుడు వారు మేమేదో యుద్ధానికి వెళ్లినట్లుగా చూస్తున్నారు. అయితే, నేను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేశాను. అయ్యా! మీరు పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తే స్వాగతిస్తారు. కానీ ఇక్కడ పరిస్థితి తెలుసు కాబట్టి, నాకు ముందుగా మాట్లాడే అవకాశం కల్పించండి. నేను మాట్లాడిన తరువాత స్వాగతించండి అంటే, అతను అంగీకరించాడు. మాది Live and let live policy. And Andhra Pradesh is not your neighbour. రవాణా పర్మిట్‌లు, నీళ్లు, రోడ్లు వంటి అనేక అంశాలలో మన ఇరు రాష్ట్రాలకు ఎన్నో లింకులు ఉన్నాయి. మీకు, మాకు పరస్పర సహకారం అవసరం. పాత వైఖరి లేదు. మేము స్నేహ హస్తం కోరి బ్రతుకుదామని వచ్చాము. ఎక్కడైతే మేము ప్రపోజ్ చేస్తున్నామో అక్కడ మీరు శిరవంచ తాలుకాకు నీళ్లు తీసుకోవచ్చు. మీరు కూడా బ్రతుకొచ్చని చెప్పాను. ఈ మిషన్ మీద వచ్చాము తప్ప, యుద్ధానికి రాలేదని చెబితే, ఒక్కసారిగా హాల్ అంతా ease out అయ్యింది. అప్పుడు చర్చలు ప్రారంభమైనవి. అలా ఐదు చర్చల అనంతరం ఫైనల్ అగ్రిమెంట్ చేసుకొని 284 టీయంసీలకు సీడబ్ల్యూసీ పర్మిషన్ తీసుకున్నాము. ఫైనల్ అగ్రిమెంట్ చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా మహారాష్ట్రతో ఒప్పందం చేసుకున్నాం. లెండి కాలువలు, లోయర్ పెన్‌గంగా, తమ్మిడి హట్టి ప్రాజెక్టులకు ఫైనల్ అగ్రిమెంట్ జరగలేదు. వారిని బ్రతిమిలాడి, సముదాయించి, ఒప్పించి, తెచ్చిన తరువాత ఈరోజు చనాకా- కొరాట ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది.

2.30 మ. త్వరలో రిజల్టు వస్తుంది. ఆల్‌మోస్ట్ 60, 70 శాతం పని అయిపోయింది. ఈవిధంగా సిస్సియర్‌గా తీసుకువచ్చి పూర్తి చేశాం. దయచేసి విక్రమార్క గారు అన్యథా భావించకండి. నేను వేరే ఉద్దేశ్యంతో చెప్పడం లేదు. ఇది మన రాష్ట్ర భవిష్యత్తు. గోదావరి మీరు చెప్పిన రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టులను కట్టారు, కాదనడం లేదు. అయితే ఒక దాని హెడ్‌వర్క్స్ మునిగిపోయాయి. ఇంకా మేలైన పద్ధతిలో తీసుకోవాలి. ఖమ్మం జిల్లాకు ఎంతంటే అంత తీసుకునే అవకాశం ఉంది. ఐదు వేల క్యూసెక్కులు చాలని ఇయన్‌సి గారు నాతో కొట్లాడారు. కాదయ్యా బాబూ అని చెప్పి, రోజుకి 9 వేల క్యూసెక్కుల చొప్పున, exclusively dedicated for Khammam district, ఒక్క చుక్క కూడా బయటకు పోదు, purely for Khammam district, రోజుకి 9 వేల క్యూసెక్కుల చొప్పున సంవత్సరానికి 240 టిఎంసిల నీటిని వినియోగించుకునే విధంగా, గతంలో టేకప్ చేసిన ప్రాజెక్టులను రద్దు చేసి, మేము సీతారామసాగర్ ప్రాజెక్టును తీసుకున్నాం. దానికి రూ.13 వేల కోట్ల అప్పు తెచ్చాం. మా ఇంటికి, మేము తినడానికి కాదు. అది కేపిటల్ ఎక్స్‌పెండిచర్. ఖమ్మం జిల్లాలో రేపు 12 లక్షల ఎకరాలలో పంటలు పండితే అక్కడ ఉండే పేద రైతులు, గిరిజన రైతులు బతుకుతారు. అది మేము కల కంటున్నది. మాకు వేరే ఉద్దేశ్యం లేదు. దుమ్ముగూడెం టెయిల్‌పాండ్‌ను రద్దు చేశాం. అది మనకు ఉద్దేశించింది కాదు. ఈరోజు కూడా స్పష్టంగా చెబుతున్నాను. గోదావరి మీద ఈరోజు సీతారామసాగర్ ప్రాజెక్టు ద్వారా ఎంతంటే అంత నీరు తీసుకోవచ్చు. దేవాదుల మీద 75 టిఎంసిలు, ఇప్పుడు కడుతున్న కాళేశ్వరం ద్వారా 400 టిఎంసిలు, మొత్తం 575 టిఎంసిలు తీసుకునే అవకాశం మనకు స్పష్టంగా

వచ్చింది. దానికి నేను తెలివిగా, ఇంటెలిజెంట్‌గా ఏమి చేశానంటే to establish the right of the Telangana State what I did was కాళేశ్వరం ఇనాగురేషన్ ఏదో సోకుల కోసం పెట్టలేదు. అప్పటి వరకు రెండు తెలుగు రాష్ట్రాలకు గవర్నర్‌గా ఉన్న నరసింహన్ గారిని ఇన్వాల్వ్ చేసి, ఉభయ రాష్ట్రాల (మహారాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్) ముఖ్యమంత్రులను ఆహ్వానించి, ఒకాయన ఎగువ, ఇంకొకాయన దిగువ, వాళ్లను కూడా రప్పించి, ఇండియాలో ఫస్ట్ టైమ్, ముగ్గురం ముఖ్యమంత్రులం కలిసి దాన్ని ఇనాగురేట్ చేశాం. అంటే మన రైట్ ఎస్టాబ్లిష్ అయిపోయింది. ఇప్పుడు ఎవ్వరూ ఆబ్జక్షన్ చెప్పలేరు. దేశమంతా సర్‌ప్రైజ్ అవుతోంది. నీటి యుద్ధాలు జరిగే ఈ కాలంలో ఇదెలా సాధ్యమైంది కెసిఆర్ అని అడుగుతున్నారు. అది కూడా మేము డబ్బా కొట్టుకోలేదు. నీళ్లు వచ్చుడు ముఖ్యం కానీ దాని గురించి డబ్బా కొట్టుకోలేదు. This is a fact. నిన్న నాకు దుఃఖం కలిగింది ఇక్కడే. అహోరాత్రులు కష్టపడి కట్టాము. గతంలో ఒక 400 కెవి సబ్‌స్టేషన్‌ను కట్టాలంటే నాలుగేళ్లు, ఐదేళ్లు, ఆరేళ్లు పట్టేది, నేనే దానికి సాక్షిని. 400కెవి సబ్‌స్టేషన్స్ 14 కట్టాం, they are built for Kaleswaram Project. గాయత్రీ పంప్‌హౌస్ కావచ్చు, నంది పంప్‌హౌస్ కావచ్చు, 3140 క్యూసెక్స్ అంటే మూడు లక్షల ఎకరాలకు సరిపోయే నీటిని ఒక్కొక్క పంపు డెలివరీ చేస్తుంది. ఒక్కొక్క పంపుకి 139 మెగావాట్ల పవర్ కావాలి, అంటే ఒక జిల్లా వాడేంత కరెంటు. అదేమైనా ఆషామాషీ ప్రాజెక్టా ఏది పడితే అది మాట్లాడడానికి? ఇదేమైనా నోటి మాటతో అయ్యే ప్రాజెక్టా? అందరినీ సమన్వయం చేసి రాత్రి పగలు చెమటోడ్చితే అయింది. దీంట్లో పంచాయతీలు పెడతారు. ఇదే శ్రీధర్‌బాబు గారు గోలివాడ అనే ఊరు దగ్గరకు పోయి పంచాయితీ పెట్టారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో పబ్లిక్ హియరింగ్ జరుగుతుంటే అక్కడ దౌర్జన్యం చేశారు. కానీ మేము ఆయన్ని గౌరవించాం. ఆయన ప్రాజెక్టును వ్యతిరేకించినా, చీకటి కేసులు వేయించినా, ప్రత్యక్షంగా పాల్గొని పెద్దపల్లి జిల్లా కలెక్టరేటులో దౌర్జన్యం చేసినా ప్రాజెక్టు ఇనాగురేషన్ నాడు లోకల్ శాసనసభ్యులను గౌరవించి శిలాఫలకాల మీద పేరు పెట్టాం. మా పేర్లే కాదు, శాసన సభ్యుడని గౌరవించి ఆయన పేరు కూడా పెట్టాం. మాకు ఆ సంస్కారం ఉంది. This is a fact. ఫోటోలు, వీడియోలు అన్నీ ఉన్నాయి. లైట్లు బంద్ చేసి మీటింగు పెట్టింది మాకు తెలుసు. మీరు ఏమేమి చేశారో మాకు తెలియదా? అయినా కూడా మేము ఆ కుసంస్కారానికి పోలేదు. 400 టిఎంసిలు అద్భుతంగా తీసుకుంటున్నాం.

ఇంకొక దౌర్భాగ్యకరమైన విషయం ఏమంటే, జీవన్‌రెడ్డి గారు అనే ఎమ్మెల్సీ కౌన్సిల్‌లో మాట్లాడుతుంటారు. అసలు వీళ్లకు మినిమమ్ నాలెడ్జ్ అయినా ఉందా? అక్కడ ఏమి జరుగుతోందో వీళ్లకు తెలుసా? లక్ష్మీ, పార్వతి, సరస్వతి అని మూడు బ్యారేజీలుంటాయి. దాని తర్వాత నంది పంపుహౌస్, గాయత్రి పంపుహౌస్ అని రెండు పంపు హౌసులుంటాయి. త్వరగా పూర్తి కావాలని బ్యారేజీల మాదిరిగా పంపుహౌస్‌లకు కూడా దేవుళ్ల పేర్లే పెట్టుకున్నాం. ఈ పంపుహౌసుల్లో 42 మోటర్లు పని చేస్తాయి. స్టార్టింగ్ పంపుహౌసులో 11, తర్వాత 8, తర్వాత 9, తర్వాత 7, 7 మొత్తం కలిపి 42 మోటర్లు పని చేస్తాయి. ఒక్కొక్క పంపు మన అసెంబ్లీ హాలంత ఉంటుంది. చాలా మంది చూశారు, చూసిన వాళ్లకు తెలుసు. అద్భుతంగా ఉంటుంది ప్రాజెక్టు. అటువంటి పనులను కూడా అడ్డగోలుగా విమర్శిస్తామంటే బాధ కలుగుతుంది. గతంలో తమ్మిడిహట్టి దగ్గర ప్రతిపాదించిన ప్రాజెక్టు ఒట్టి ప్రాజెక్టు, గోల్‌మాల్ ప్రాజెక్టు. మేము గెలిచిన తర్వాత సిన్సియర్‌గా, హుమిలిటీతో పోయి వ్యవహారం చేసి, డిప్లొమసీ చేసి, మహారాష్ట్రతో ఒప్పందం చేసుకొని రావడం వల్ల రైట్ ట్రయల్‌గా ఈరోజు 570 టిఎంసిలు డ్రా చేసుకునే పరిస్థితి వచ్చింది. ఇంకా కూడా మాకు అవసరాలున్నాయి. కృష్ణా కూడా ఎండిపోవద్దు. పాలమూరు బతకాలి, నల్గొండ బతకాలి. రంగారెడ్డి, వికారాబాదు జిల్లాల ప్రజలు ఎదురు చూస్తున్నారు. అక్కడ నీళ్లు రావాలి. కాళేశ్వరం నుంచి తీసుకునే అవకాశం ఉంది కానీ కాస్ట్‌లీ అవుతుంది. మేడ్చల్ నియోజకవర్గానికి ఇస్తున్నాం. అదే పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష్మారెడ్డిగారి నియోజకవర్గమైన జడ్చర్ల దగ్గర ఉద్దండాపురం రిజర్వాయర్ వరకు నీళ్లు తీసుకొస్తే, అక్కడి నుంచి కొద్ది డబ్బుతో వికారాబాదు, రంగారెడ్డి జిల్లాలకు వస్తాయి. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గారు ఒకరోజు నాదగ్గరకు వచ్చి పంచాయతీ పెట్టారు. అన్నా, మా కథ ఏమిటి, మాకు కూడా నీళ్లు రావాలన్నారు. మహేశ్వరం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించే సబితా ఇంద్రారెడ్డి గారు కాంగ్రెస్‌లో ఉన్నప్పుడే అడిగారు. అన్నా, మా నియోజకవర్గం ఎత్తయిన ప్రాంతం, మాకు కూడా నీళ్లు కావాలన్నారు. అమ్మా, నూటికి నూరు శాతం మీ ప్రాంతానికి నీళ్లు ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతాయని చెప్పాను. అందులో భాగంగా చంద్రబాబు నాయుడి గారికి వారింట్లో, అమరావతిలో చెప్పాను. నీళ్లు వేస్టుగా సముద్రంలోకి పోతున్నాయి, ఏమి పంచాయతీ పెడతావు పొద్దాక, ఈ దిక్కుమాలిన పంచాయతీలు మానేయండి, నీళ్లు

వాడుకుందామన్నాను. సమైక్య రాష్ట్రంలో అలాగే చేశారు, రాష్ట్ర విభజనకు దోహదం అయ్యారు, ఇప్పటికైనా మీ వైఖరి మార్చుకోండని చెబితే, ఆయన వినలేదు. ఎన్నో కేసులు పెట్టి సతాయించాడు. మామీద సుప్రీంకోర్టులో కూడా ఎన్నో కేసులు వేశారు. అవన్నీ తట్టుకున్నాం. ఫైనల్‌గా ఈ కొత్త ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి గారు వచ్చిన తర్వాత, ఒక సుహృద్భావ వాతావరణంలో వాళ్లు అడిగితే, యస్ వెల్‌కమ్ అని చెప్పాను. వాళ్లు చర్చలకు వచ్చారు. చర్చలు జరిగాయి. నేను భగవంతుణ్ణి నమ్మే వాడిని. మంచి ఆలోచన చేస్తే ఫలవంతం అవుతుంది. మాకు భేషజాలు లేవు. మేము కూడా బతకాలి, పాలమూరు, నల్గొండ, వికారాబాదు జిల్లాలకు నీళ్ల అవసరం ఉందని చెప్పాను. కృష్ణాలో నీళ్లు వస్తే వస్తాయి, లేకపోతే లేదు. అసలు నమ్మకమే లేదు. మొన్న ఒక్కసారిగా ఉధృతంగా వరద వచ్చింది, 400 టిఎంసిలు సముద్రానికి వెళ్లిపోయాయి. రెండు విడతలు వచ్చింది, మళ్లీ మూడోసారి అక్టోబర్ మొదటి వారంలో రావచ్చని చెబుతున్నారు. కానీ అదృష్టం అన్నిసార్లు రాదు. ఒక్కొక్కసారి ఐదేళ్ల వరకు కూడా చుక్క రాదు. చాలా ఘోరమైన పరిస్థితి. పాత పాలమూరు జిల్లా చాలా పెద్ద జిల్లా, ఇప్పుడు ఐదు జిల్లాలు అయింది. నీళ్లు నల్గొండకు పోవాలి, డిండికి పోవాలి. ఆంధ్రావాళ్ల ప్రయోజనం ఉంది, మన ప్రయోజనం ఉంది. కానీ సముద్రంలోకి నీళ్లు వృధాగా పోతున్నాయి. యస్, పాత పంచాయతీలు బంద్ చేసి ముందుకు పోదామన్నాను. ఆంధ్ర ప్రజలకు, తెలంగాణ ప్రజలకు ఈ శాసనసభ ద్వారా నేను స్పష్టంగా కుండ బద్దలు కొట్టినట్లుగా చెబుతున్నాను. ఉభయ రాష్ట్రాల రైతాంగ ప్రయోజనాలు కోరి, విశాల దృక్పథంతో, కాళేశ్వరం ప్రాజెక్టును విజయవంతంగా నిర్మించుకున్నటువంటి అనుభవసారం నుంచి నేను జగన్మోహన్‌రెడ్డి గారికి చెప్పాను. ఆయన యువకుడైనా నిజాయితీ ఉంది, నేను రాష్ట్రానికి మేలు చేసుకోవాలనే తపన ఉంది.

2.40 మ. జగన్‌మోహన్ రెడ్డి గారికి నేను చెప్పిందేమంటే నూటికి నూరు శాతం మా సహకారం ఉంటుంది. ఒకరికొకరు సహకరించుకుంటే మా బాధ తీరుతుంది, మీ బాధ తీరుతుంది, రాయలసీమ ప్రాంత ప్రజల బ్రతుకులు బాగుపడతాయి, నెల్లూరు అప్ ల్యాండ్స్ ఉన్నాయి, ప్రకాశం అప్ ల్యాండ్స్ ఉన్నాయి కాబట్టి నీళ్లు తీసుకోమని చెప్పాను. వాటర్ సముద్రంలో కలిసే దానికంటే కూడా ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రజలకు ఉపయోగపడితే మంచిది కదా అని నేనే చెప్పాను. మంచి సహృదయంతో ఇద్దరు ముఖ్యమంత్రులం పనిచేస్తున్నాము. అతి త్వరలోనే మరలా నీటి సమస్య గురించి చర్చలు జరుగుతాయి. ఉభయ రాష్ట్రాల ఇఎన్‌సిలు, చీఫ్ సెక్రటరీలు చర్చలు జరిపారు. మన చీఫ్ సెక్రటరీ గారు స్వయంగా ఇరిగేషన్ సెక్రటరీ అయినందున వారికి మంచి అనుభవం ఉంది. మన చీఫ్ సెక్రటరీ గారికి నేను రిక్వెస్ట్ చేసిందేమంటే వారికి ఓవర్‌లోడ్ ఉన్నప్పటికీ సదరు పనిని పరిశీలించాలని చెప్పినందున సక్సెస్ అయ్యాము. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ సమయంలో నిర్మించగలిగాము. వీటన్నింటి దృష్ట్యా అప్పులు తెచ్చి ప్రాజెక్టు పూర్తి చేశాము. దయచేసి దీని గురించి అపోహలు సృష్టించొద్దని ప్రతిపక్ష సభ్యులు మీ ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు చెప్పండి. ఇష్టమొచ్చినట్లు మాట్లాడి పరువు పోగొట్టుకోవద్దని చెప్పండి. మేడిగడ్డ దగ్గర గోదావరి డెడ్ స్టోరేజ్ లెవల్ 88 ఒక స్టేజ్‌లో ఎల్లంపల్లి 140 లెవల్‌కి రావాలి. వారిచ్చిన ప్రకారమే కట్టాము. సుమారు వంద కిలోమీటర్లు రావాలి. సర్వేల మీద ఆధారపడి కట్టిన బ్యారేజీ లెవల్ ఫిక్స్ అయింది. కట్టిన బ్యారేజీ కట్టినట్లు రియాక్ట్ అవుతున్నదా అని మేం ట్రయల్ చేస్తున్నాము. బ్యారేజీ అంబటిపల్లి దగ్గర ఉంటుంది కానీ పంప్‌హౌస్ మాత్రం కాళేశ్వరం దగ్గర అంటే 24 కిలోమీటర్ల దగ్గర ఉంటుంది. సర్వే ప్రకారం వాటర్ లెవల్స్ ఇలా ఉంటాయని 23 కిలోమీటర్ల దూరంలో కన్నెపల్లి దగ్గర పంప్‌హౌస్ ఉంటుంది. అది అలా జరుగుతుందా లేదా, లెవల్ సరిపోతుందా లేదా, మోటార్లు ఎలా పనిచేస్తున్నాయి, 400 కె.వి సబ్‌స్టేషన్ ఎలా పని చేస్తున్నది, దాంట్లో బిగించిన ట్రాన్స్‌ఫార్మర్లు ఎలా పనిచేస్తున్నాయనేది it is a big process. ఇలా స్విచ్ వేయగానే అలా మోటార్లు ఆన్ కావు. స్విచ్ ఆన్ చేస్తే 22, 23 స్టేజీలు దాటి 15, 20 నిమిషాల టైం తీసుకొని నీళ్లు పోస్తాయి. ఒకసారి మోటారు ఆన్ చేస్తే ఆరు మాసాల వరకు ఆపకుండా నీళ్లు పోసే స్టడీ మోటార్లు. ఈ మోటార్లు ఒక దేశంలో దొరకవు. ఒక కంపెనీకి సామర్థ్యం లేదు. మన దగ్గర బిహెచ్‌ఇఎల్, ఆస్ట్రియా, చైనా వంటివన్నీ ఉన్నాయి. సదరు మోటార్ల గురించి అహోరాత్రులు ఆలోచించి సదరు కంపెనీ యాజమాన్యాలను పిలిచి మాట్లాడి అగ్రిమెంట్ చేసుకొని, ఇన్‌టైంలో సరఫరా చేయాలనే కండిషన్‌లు పెట్టి చేసినందున కాళేశ్వరం ప్రాజెక్టు విజయవంతమైంది. మోటార్లు బ్రహ్మాండంగా నీళ్లను ఎత్తిపోస్తున్నాయి. మిడ్‌మానేరుకు నీళ్లు వచ్చాయి. మిడ్‌మానేరుకు ప్రోటోకాల్ ఉంటుంది. అది కాంగ్రెస్ ప్రభుత్వ

హయాంలో 12 సంవత్సరాలు పెండింగు పెట్టారు. కొత్త ప్రాజెక్టులు కట్టినప్పుడు ఊజింగ్ వస్తుంది. అదంతా గ్రౌటింగ్, అరెస్ట్ చేసిన తరువాతనే వాటర్ నింపుతారు. ఎస్సారెస్పీ, సింగూర్‌లో కూడా ఊజింగ్ వచ్చింది. 15 టిఎంసిలు నింపిన తరువాత ప్రోటోకాల్ ఉంటుంది. డ్యాం సేఫ్టీ కమిటీ ఉంటుంది. డ్యాం సేఫ్టీ కమిటీ సభ్యులు మొత్తం నీటిని ఖాళీ చేసి చేయాల్సిన పనులు చేసిన తరువాతనే ఫుల్ కెపాసిటీ నింపుతారు. ఈ ప్రాసెస్ తెలియక సభ్యులు మాట్లాడటం మంచిది కాదు.

భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఇప్పటివరకు ఒక్క ఎకరం కూడా పారలేదని అన్నారు. ఎలా పారుతుందండీ. మేమేమైనా మాయా మచ్ఛింద్రా? 400 టిఎంసిల నీటిని కవర్ చేసే ప్రాజెక్టు తెలంగాణ చరిత్రలోనే మొదటిది. ప్రాజెక్టు కేవలం రెండున్నర సంవత్సరాలలో పూర్తయి నీరు పొలాలకు పారుతుందా అని అడుగుతున్నాను. వచ్చే జూన్ నాటికి 40 లక్షల ఎకరాలకు తప్పనిసరిగా పారించి చూపిస్తాము. ఇప్పుడు కూడా చెరువులను నింపుతున్నాము. ఇప్పుడు జరిగేది జరుగుతున్నది. సభ్యులకు ఆ ప్రాజెక్టు గురించి అసలు అవగాహన లేదు. It is a beautiful project. ఖర్చు తగ్గించడం కోసం, రాష్ట్రం మీద భారం పడకుండా ఉండడానికి very well conceived project, multiple strategy. అదృష్టం బాగుండి పైన మంచి వర్షాలు కురిస్తే మనకు ఎస్సారెస్పీలో, గోదావరిలో హక్కు ఉండనే ఉంది. ఇప్పుడు నీళ్లు రాకుండా వారు బంద్ చేసినప్పటికీ అధిక వర్షపాతం వచ్చిన సంవత్సరంలో ఇప్పుడు కూడా once in five years or four years పూర్తి సామర్థ్యం రాకుండా కేవలం 30 టిఎంసి వాటర్ వచ్చింది. ఒకొక్కసారి శ్రీరాంసాగర్ కూడా సర్‌ప్లస్ అవుతుంది. శ్రీరాంసాగర్ సర్‌ప్లస్ అయి నీళ్లు వస్తే మేడిగడ్డ బ్యారేజీ దగ్గర ఉండే మోటార్లు ముట్టుకోము. ఎందుకంటే ఎస్సారెస్పీ నుంచి మిడ్‌మానేరుకు లింక్ ఉన్నది. మీద నుంచి నీళ్లు వస్తే స్ట్రాటజీ అలా ఉంటుంది. మన ఎల్లంపల్లి కూడా చిన్న ప్రాజెక్టు కాదు. సిడబ్ల్యూసి రిపోర్టు ప్రకారం దానికి కూడా 60, 65 టిఎంసిల సామర్థ్యం ఉన్నది. మానేరు నది కూడా తక్కువ లేదు. 40, 50 టిఎంసిల సామర్థ్యం ఉన్నది. అదృష్టం బాగుండి లోకల్ రెయిన్‌ఫాల్ అయితే గోదావరి మీద ఉన్న మూడు బ్యారేజీలను నడపాల్సిన అవసరం లేదు, ఎల్లంపల్లి నుంచే నడుపుకుంటాము. ఎస్సారెస్పీకి నీళ్లు వస్తే మిడ్‌మానేరు నుంచి నడుపుకుంటాము లేదంటే మేడిగడ్డ బ్యారేజీకి పోవడం వలన కరెంటు బిల్లుల భారం కూడా ఉండదు. మేడిగడ్డలో ఉండే బ్యూటీ ఏమిటంటే 1740 టిఎంసిల యావరేజ్ లభ్యత ఉన్నది. Richest tributary of Godavari is Pranahitha. సెంట్రల్ ఇండియాలో ఎక్కడ వర్షం కురిసినా నీరు వస్తుంది. పెన్ గంగ, వార్ధా అండ్ పెన్ గంగలు మూడు నదుల సంగమం. పెన్ గంగా పశ్చిమం నుంచి అంటే 700 కిలోమీటర్ల నుంచి నీళ్లు తెస్తుంది. వార్ధా నార్త్‌వెస్ట్ అంటే వాయువ్య దిశ నుంచి (నాగ్‌పూర్ టౌన్ పక్క నుంచి) నీళ్లు తెస్తుంది. పెన్ గంగా మధ్య ప్రదేశ్‌లోని జబల్‌పూర్ నుంచి నీళ్లు తెస్తుంది. వింధ్య పర్వతాలకు దక్షిణ భూభాగంలో ఇంద్రావతి బేసిన్ తప్ప ఎక్కడ వర్షం కురిసినా ప్రాణహితలోకి రావాల్సిందే. మూడు కలిసి ఆదిలాబాద్ టచ్ అయిన తరువాత ప్రాణహిత రూపం సంతరించుకున్న తరువాత అక్కడి నుంచి మరొక 250 టిఎంసిల ఈల్డ్ ఉన్నది. గడ్చిరోలి వర్షాలు, ఆదిలాబాద్ వర్షాలు, కరీంనగర్ జిల్లాలో కురిసే వర్షాలు, నిజాంబాద్‌లో కురిసే వర్షాలు అన్ని కలిపి మరలా ఈల్డ్ ఉంది. ఏ ఒక్క డ్రాప్ కూడా వృథా కాకుండా మెయిన్ గోదావరి మీద కట్టడమే కరెక్టని భావించి చేస్తే, దానికి సిడబ్ల్యూసి 284 టిఎంసిల క్లియరెన్స్ ఇస్తే then we have started to spend money. వేం అంత ఆషామాషీగా ఎవరో ఎల్లయ్య చెబితే చేయలేదు. ఈ రాష్ట్రానికి శాశ్వత ప్రయోజనాలను ఆశించి చేశాము.

ఇప్పుడు మేం సుమారు 70 శాతం ట్రయల్ రన్ పూర్తి చేశాము. నీళ్లు అనుకున్నట్లుగానే రియాక్ట్ అయ్యాయి. బ్యారేజీలు కూడా అలాగే రియాక్ట్ అయ్యాయి. గోదావరిలో నీళ్లు ఎదురు నడిచాయి. మేడిగడ్డ బ్యారేజీ నుంచి శ్రీరాంసాగర్‌తో 200 కిలోమీటర్ల పైచిలుకు నీళ్లు ఎదురు నడిచి వరద కాలువను ఒక వనరుగా వాడుకొని దానిని రిజర్వాయర్ చేశాము. శ్రీరాంసాగర్ ఆయకట్టుకు ఇక ఢోకా లేదు. మిడ్‌మానేరు ప్రాజెక్టుకు నీళ్లు వచ్చాయంటే పాత ఎస్సారెస్పీ ఆయకట్టు కొత్తగా ఏర్పడిన గౌరవెల్లి, గండిపల్లి, కొత్తగా ఉన్నటువంటి అప్పర్ మానేరు, సిరిసిల్ల వేములవాడ తాలూకాలో ఉన్నటువంటి మల్కపేట రిజర్వాయర్ ఇంకా అనేకమైన ఇతర తోటపల్లి రిజర్వాయర్ ఎన్‌రూట్ టు గౌరవెల్లి 80వేల ఎకరాలు అదనంగా వస్తున్న ఇంకా అనేక ఇతర రకాలు కలిపి ఇరవై నాలుగున్నర, ఇరవై అయిదు లక్షల ఎకరాలు రెండు పంటలు సుభిక్షంగా పండుతాయి. ఇది శాసనసభ రికార్డులలో ఉండాలని నేను చెబుతున్నాను. ఇది శిలాక్షరం. అక్టోబర్ మాసం తరువాత కూడా నీళ్లు దొరుకుతాయి. నవంబర్ మాసం వరకు ఎంత

అంటే అన్ని నీళ్లు తీసుకోవచ్చు. నవంబర్ మాసం నుంచి జూన్ మాసం వరకు 50, 60 టిఎంసిల నీళ్లు ఉన్నాయి. ఆ నీటిని కూడా మనం వాడుకోవచ్చు. ఈ లభ్యత తెలంగాణలో ఎక్కడా లేదు. No South Indian River has this facility other than Godavari. ఇన్ని రకాల బహుళార్థక ప్రయోజనాలు ఉన్నందున, చాలా మందికి శాశ్వత లబ్ధి చేకూరుతుంది. ఒకవైపు తాగునీటి సమస్య పోతుంది, పరిశ్రమలకు నీటి కొరత తీరుతుంది.

కృష్ణా బేసిన్‌లో కృష్ణా నది నీళ్లు పడుతున్నాయి. గోదావరి బేసిన్‌లో పైన నీళ్లు తక్కువ ఉన్నప్పటికీ కింద పడుతున్నాయి. కానీ మధ్యలో మంజీరా బేసిన్ మాత్రం నిండడం లేదు. సింగూరుకు ఒక్క డ్రాప్ నీరు కూడా రావడం లేదు. సంగారెడ్డి, నారాయణ్‌ఖేడ్, జహీరాబాద్, మెదక్, నర్సాపూర్, పటాన్‌చెరు, బాన్సువాడ, ఎల్లారెడ్డి కొంత భాగం నియోజకవర్గాలు మిషన్ భగీరథ నీటి మీద ఆధారపడి ఉన్నాయి. సదరు నియోజకవర్గాలకు ఏం చేద్దామనే దాని గురించి నిన్ననే సమావేశం ఏర్పాటు చేసుకున్నాము. రెండు వేల పైచిలుకు గ్రామాలు, ఏడెనిమిది నియోజకవర్గాలకు నీటిని సరఫరా చేయడానికి ఎక్కడి నుంచి నీళ్లు తెచ్చి సింగూరు నింపుదామనే చర్చ జరిగింది. సింగూరు నింపడానికి యాభై, వంద కోట్ల రూపాయలు ఖర్చయినా సింగూరును నింపాలని నిన్నటి సమావేశంలో కృపాకర్‌రెడ్డి గారు, మురళీధర్ గారు, ఇఎన్‌సి గారు కూర్చొని మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో కూడా నీళ్లు లేవు. బీదర్ పక్కన కరంజాన్ ప్రాజెక్టు ఉంటుంది. అందులో కూడా నీళ్లు లేవు. ఎందుకో ఏమో ఆ బెల్టులో నీళ్లు రావడం లేదు.

2.50 మ. అధ్యక్షా, రేపు పొద్దున మల్లన్నసాగర్ నుండి సింగూర్ లింక్ అవుతుంది. దాంతో శాశ్వతంగా ఆ పీడ పోతుంది. అది పూర్తవడానికి సంవత్సరం గానీ, సంవత్సరంన్నర గానీ పడుతుంది. మేము అబద్ధం చెప్పదలచుకోలేదు, మాకు ఆ అవసరం లేదు. అధ్యక్షా, ఇటువంటిదానితో తెచ్చిందే తప్ప, వేరే కాదు. అసత్య ప్రచారాల వల్ల బాధ కలుగుతుంది. గౌరవ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఒక కరపత్రం వేశారు, వేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ప్రతిపక్షాల వారు తమ్మిడిహట్టి వద్దకు పోయి ఉన్నది, లేనిదంత మాట్లాడి, ప్రజలను చిందరవందరకు గురిచేస్తే ఏమి చేయాలి? ఎక్కడికక్కడ జిల్లాల్లో ఇట్లాంటి కరపత్రాలు వేసి అక్కడి ప్రజలకు పంచిపెట్టాల్సి వస్తుంది.

అధ్యక్షా, ఈరోజు నేనం చాలా గర్వంగా మనవి చేస్తున్నాను. వంద కిలోమీటర్ల గోదావరి సజీవంగా ఉంది. చరిత్రలో ఎప్పుడూ లేదు. గతంలో కూడా చెప్పాను, మళ్లీ కూడా చెబుతున్నాను. గోదావరిలో నేను వేసినన్ని పైసలు ఎవరూ వేయలేదు. ఉద్యమానికి ముందు గానీ, ఉద్యమానికి తరువాత గానీ, పెద్దలు నేర్పిన బుద్ధి ఏమిటంటే మనం ఎప్పుడైనా నదికి పోతే రాగిపైస కాని లోహం పైస కాని వేయాలని చెబుతారు. రామగుండం – మంచిర్యాల బ్రిడ్జిమీద నుండి దిగి పాయ ఎక్కడున్నదిరా అని పావుగంట తిప్పలపడి ఎక్కడో గింతంత పాయ దొరికితే దాంట్లో పైసలు వేసి వచ్చాం. ట్యాంక్‌బండ్‌లో పెట్టే రెగట్టా పోటీలు, గోదావరిఖనిలో పెట్టే సన్నాహాలు అక్కడి ఎమ్మెల్యే శ్రీ కోరుకంటి చందర్ గారు ఇప్పుడు చేస్తున్నారు. With full of water ఆ వంద కిలోమీటర్ల గోదావరి 365రోజులు సజీవంగా ఉంటుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు అక్కడ జైనత్ దాకా, ధర్మపురి దాకా సజీవంగా ఉంటుంది. అంటే దాదాపు 140 కిలోమీటర్ల గోదావరి సజీవంగా ఉంటుంది. మత్స్యకారులకు ఎన్నో చేపలు మరియు రొయ్యల పంట చేతికి వస్తుంది. మనమందరం ఇష్టపడే ఆదిలాబాద్ గంగ రొయ్యలు ఎన్ని పెరుగుతాయి. ఎంతమంది మత్స్యకారులు వాటిపై ఆధారపడి బ్రతుకుతారు. ఎంత తేమ శాతం పెరుగుతుంది. ఎంత బయో డైవర్సిటీ పెరుగుతుందనేది గమనించకుండా దానిని నిందిస్తామంటే ఏం చేయాలి. వారు అలా మాట్లాడితే బాధ కలుగుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కలిసివస్తే మనం కూడా మాట్లాడి, మన ప్రయోజనం మరియు వారి ప్రయోజనం కోసం గోదావరి–కృష్ణా ప్రాజెక్టుల అనుసంధానం గురించి ప్రయత్నం చేస్తున్నాం.

దుమ్ముగూడెం వద్ద బ్యారేజ్ ప్రపోజ్ చేస్తున్నాం. నాకు సంపూర్ణమైన నమ్మకం ఉంది. ఊరికే కాకుండా ఖమ్మం జిల్లా ప్రజల శాశ్వత ప్రయోజనాలు కాపాడాలని అక్కడ దాదాపు 35 నుండి 40టిఎంసిల నీరు ఆగే పరిస్థితి ఉంది. త్వరలోనే ఖమ్మం జిల్లా శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులందరం కలిసి కూర్చుందాం. శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారిని కూడా నేను ఆహ్వానిస్తున్నాను. ముంపు లేకుండా 40 టిఎంసీలతో దాదాపు 60 కిలో మీటర్ల గోదావరి సజీవంగా ఉంటుంది. నాగార్జునసాగర్ ఆయకట్టు గానీ, అటు నల్లగొండ దక్షిణ ప్రాంతమైన దిండి, మునుగోడు, దేవరకొండ గానీ, ఇటు పాలమూరు కొత్త ఐదు జిల్లాలు, పాత పాలమూరు జిల్లా గానీ, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలు సస్యశ్యామలంగా సుభిక్షంగా ఉంటాయి. కాళేశ్వరం

ప్రాజెక్టు ద్వారా ఉత్తర తెలంగాణ ఎట్లయితే గర్వపడుతున్నదో, దానిని ఏవిధంగా తండోపతండాలుగా ప్రజలు చూస్తున్నారో ఒక్కసారి గోదావరి-కృష్ణా అనుసంధానమై నాగార్జున సాగర్‌ను, శ్రీశైలాన్ని నింపేస్తే బ్రహ్మాండంగా రెండు వైపులా కూడా దుఃఖపడ్డటువంటి ఆంధ్ర బాగుపడుతుంది, దుఃఖపడి ఏడ్చిన మనం బాగుపడుతాము. ఒకప్రక్క గోదావరి అయిపోయింది, కృష్ణా మిగిలి ఉంది. ఆ ముఖ్యమంత్రి గారికి తపన ఉంది, చేయాలనే దృక్పథం ఉంది. వారు అధికారుల ముందే నాతో స్పష్టంగా చెప్పారు. కంబైన్డ్‌గా మాట్లాడాము, తప్పకుండా అది జరగాలని కోరుకుంటున్నాం. రైతులు ఎవరైనా రైతులే, మాకు ఆ పిచ్చి ఆలోచన లేదు. కాబట్టి, దయచేసి అనవసరమైనటువంటి పనులు, ఆరోపణలు చేయవద్దు.

జరిగిన పనులమీద అసూయపడితే కాదు. వ్యక్తులమీద శాపాలు పెడితే కాదు. అధ్యక్షా, నాకు కొంతమంది మిత్రులున్నారు. 20 ఏండ్ల నుంచి చెబుతున్నారు నాగురించి, కేసీఆర్ ఆరోగ్యం ఖతం అయిందంట కదా, అమెరికాకు పోతడంటా కదా. ఇప్పుడు నేను చచ్చిపోబట్టి ఇరవై ఏండ్లు అవుతుంది, ఇరవై ఏండ్లు అయింది గానీ, నేను చావలేదు. అవే నాకు దీవెనలు. నాకు చాలామంది మిత్రులున్నారు. ఇప్పుడు కూడా నాకు ఏమైంది అధ్యక్షా, దుక్కలాగా ఉన్నా. కేసీఆర్ దిగిపోయి కెటిఆర్ గారిని ముఖ్యమంత్రి చేస్తున్నారని ఇప్పుడు కూడా చెబుతున్నారు. ఇది పక్కానేనా? నేనెందుకు చస్తా అధ్యక్షా, నాకు అర్థం కాదు. నాకు పాణం వాటం లేదా, ఏమైందని? నేను చెబుతున్నాను అధ్యక్షా, నేను చెప్పినవన్నీ జరిగాయి, ఇది కూడా జరుగుతుంది. మంచి పనులు చేస్తున్నాము కాబట్టి, వంద శాతం ప్రజల కొరకు తిప్పల పడుతున్నాము కాబట్టి, ఇంకా పడతం కాబట్టి, వందకు-వంద శాతం టిఆర్ఎస్ పార్టీ ఈ రాష్ట్రంలో గ్యారంటీగా కనిష్టం ఇంకా మూడు టర్మ్‌లు ఉంటుంది. ఇప్పుడు నడిచే ఈ టర్మ్, దాని ఆవల కూడా ఇంకా రెండు టర్మ్‌లు ఉంటుంది. ఇది ఎవ్వరూ ఆపలేరు. ఇప్పుడు నాకు 66 ఏండ్లు. ఇంకో పదేండ్లయినా చేయనా. ఇంకో పదేండ్లదాకా చేయనా సార్ నేను? ఈ టర్మ్ నేనే ఉంటా, వచ్చే టర్మ్ కూడా నేనే ఉంటా అధ్యక్షా. యాడికి పోను, వారెన్ని శాపాలు పెట్టినా నేను గట్టిగానే ఉంటా, పని చేస్తూనే ఉంటా. ప్రజల దీవెన, దేవుని దయ.

తప్పకుండా ఒక మాట చెబుతా, భట్టి విక్రమార్క గారు దయచేసి అన్యథా భావించవద్దు. మీరు ఇంతకుముందు ఎస్సీల విషయంలో చెప్పారు, I have agreed. ఇంకో విషయం చెప్పారు, I agreed. నీళ్ల విషయానికి వచ్చినప్పుడు అక్కడ పాలమూరు జిల్లా కృష్ణా నదీ కావచ్చు, ఇక్కడ గోదావరి కావచ్చు, Let us all be united. ఇంటిగుట్టు బయట పెట్టుకోవద్దు, రాష్ట్రంగా మనం కొన్ని మనం మాట్లాడాల్సినవి ఉంటాయి. కొన్ని మాట్లాడలేనటువంటివి ఉంటవి. పోయిన టర్మ్‌లో కూడా మీరు నాకు కొద్దిగా ఇబ్బంది పెట్టినారు. అప్పుడు నేను కొన్ని చెప్పలేకపోయాను. అధ్యక్షా, నేను ఇప్పుడు ధైర్యంగా చెబుతున్నాను. సీతారామ, కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ 570టిఎంసిల నీటిని తీసుకుంటుంది. ఉన్నవి గాక, తమ నిజాంసాగర్, శ్రీరాంసాగర్, సింగూరు, ఇతరత్రా గోదావరి బేసిన్‌లో ఉన్నటువంటి మీడియం, మైనర్ ఇవన్నీ కాక, ఇప్పుడు తీసుకుంటాం. గ్యారంటీగా తీసుకుంటాం, తీసుకొని తీరుతాము. ఎప్పుడో కాదు, within a span of next June ఈ సంవత్సరమే నింపి చూపిస్తాం. అక్టోబరులో తీసుకుంటాం నీళ్లు, గోదావరి మొత్తం సజీవంగా ఉంటుంది. ఇచ్చుకుంటాం నీళ్లు. బాధంతా నిజాంసాగర్-సింగూర్‌తో ఉంది. తెస్తున్నాం, కాలువలు వస్తున్నాయి. దేవుడు మన్నిస్తే ఒక ఐదారు మాసాల్లో మల్లన్నసాగర్ పూర్తయితే నిజాంసాగర్ కూడా సుభిక్షంగా ఉంటుంది. ఇవన్నీ కూడా జరుగుతాయి. కాబట్టి అనవసరమైన రాద్ధాంతాలకు పోయి, దీర్ఘకాలవైనటువంటి, శాశ్వతమైనటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను మనం తాకట్టు పెట్టవద్దు, please, my humble submission. మీరు ఇతరత్రా తప్పులేమైనా ఉంటే చెప్పండి, we are ready. మేము దేవుని కొడుకులం, మేము చెపిందే కరెక్టని మేము అంటలేము. మీరు కూడా ఉత్తమమైన, గొప్ప సలహాలు ఇవ్వవచ్చు. we are here to think. మాకు ఆ యూనిటీ ఉంది. మొత్తం మాకే తెలుస్తుందని మేము అంటలేము.

اس لئے میں کہہ رہا تھا کہ تنقید برائے تعمیر ہو۔

అంటే, constructive criticism. నిర్మాణాత్మకమైన విమర్శ, advice. సలహాతో కూడిన విమర్శ ఉంటే, తప్పకుండా స్వీకరిస్తాం, పొరపాట్లు ఉంటే సవరించుకుంటాం. మేము తయారుగా ఉన్నాం, మాకు ఆ భేషజాలు లేవు. ఆవిధంగా జరుగుతున్న కార్యక్రమాన్ని దయచేసి కానివ్వండి.

హరితహారం కార్యక్రమాన్ని కూడా అపహాస్యం చేసి మాట్లాడుతారు. కొన్ని చెబితే బాగుండదు, ఆంధ్రప్రదేశ్ పుట్టినప్పటినుండి అడవులు మొత్తం నాశనమయ్యాయంటే,

ఎవరి సాక్షిగా అయ్యాయి. Social forestry, వగైరా, వగైరా పెట్టిన మొత్తం చెట్లు టిఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు కేవలం 35లక్షల చెట్లు పెట్టారంటే నమ్ముతారా? మొత్తం 60 ఏండ్లల్లో ఇది record. మేము హరితహారం తయారు చేసి inspire చేసి, 175 కోట్ల మొక్కలు పెట్టాం, including forest rejuvenation. నా నియోజకవర్గంలోనే నాశనమై పోయినటువంటి అడవిని rejuvenate చేసినాము. అసలు వచ్చే సంవత్సరం అందులోకి పోవాలంటే భయం అవుతది, అంత బాగా పెరుగుతుంది. మొన్న 33 జిల్లాల కలెక్టర్లు వచ్చి చూసినారు. ఆ ఫోటోలు వార్తా పత్రికల్లో, టి.విలలో వచ్చాయి. దయచేసి, శాసనసభ్యులందరికి నేను మనవి చేస్తున్నాను. ఇప్పుడు గ్రామ, గ్రామానికి పెట్టించిన నర్సరీ గానీ, గ్రామాల్లో జరుగుతున్న పల్లె ప్రగతి కార్యక్రమాల్లో గానీ ముమ్మరంగా పాల్గొనండి, దానిని విజయవంతం చేయండి. పచ్చదనం పెంచడం మన బాధ్యత, నీళ్లు కూడా మనకు పుష్కలంగా వస్తున్నాయి. మనకు కరెంట్ బాధ తీరిపోయింది, మంచినీళ్ల బాధ తీరిపోయింది, సాగునీళ్ల బాధ కూడా తీరి పోబోతోంది. కాబట్టి, పచ్చదనం కూడా పెరిగితే మనం కలలు కన్నటువంటి ఒక అద్భుతమైన తెలంగాణ, ఉపాధి అవకాశాలుండే తెలంగాణ, multiple opportunities ఉండే తెలంగాణ తయారవుతుంది. కాబట్టి, ఆ రకంగా చేయాలని నేను కోరుతున్నాను.

అదేరకంగా ప్రతిపక్ష నాయకులు చేసే విమర్శలతోపాటు వారిచ్చే సూచనలు, సలహాలను కూడా స్వీకరిస్తాం. మళ్లీ ఒకసారి నేను reiterate చేస్తున్నాను. దయచేసి ఎస్సీ నిధులకు సంబంధించి మాత్రం with conviction we are telling, we are submitting that, మేము సిద్ధంగా ఉన్నాం.

3.00 మ. భట్టి విక్రమార్కగారిని పాల్గొనమని నేను కోరుతున్నాను. ప్రస్తుత సమావేశాలు ముగిసిన వెంటనే కమిటి హాల్లో మీటింగ్ పెట్టుకుందాం. అందులో మీరు మాట్లాడండి. అవసరమైతే నేను కూడా ఉంటాను. ఇంకా పకడ్బందీ చర్యలు ఏం తీసుకోవాలో సూచించండి. ఫైనాన్స్ సెక్రటరీ, చీఫ సెక్రటరీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ సెక్రటరీలను పిలుద్దాం. వాళ్లు తప్పుదోవ పడితే సరిదిద్దండి. I will be with you. దానిలో అనుమానం లేదు. ఖచ్చితంగా మన దళితులు బాగుపడాలి. అలాగే మన గిరిజనులు బాగుపడాల్సిందే. ఆదివాసీలు, లంబాడాలకు కొన్ని పొరపొచ్చాలు ఉన్నాయి. వాటిని తీర్చాల్సిందే. ఆదివాసీలకు ఏమన్నా వెలితి ఉంటే, వాళ్ల బాగోగుల గురించి మనం ఆలోచించాల్సిందే. వాళ్లకి ప్రత్యేక రెసిడెన్షియల్ స్కూల్స్ కావాలా, వారి కోరికలు ఏమిటి, ఎందుకు వాళ్లు బాధపడుతున్నారు? వాళ్ల పోడు భూముల విషయం కూడా తేలాలి. నేనే స్వయంగా వెళతానని చెప్పాను. అన్ని జిల్లాలకు వెళతాను. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత, వర్షాలు కూడా తగ్గిన తరువాత, అన్ని జిల్లాలకు వెళ్లి, గిరిజనుల పోడు భూముల సమస్య కూడా పరిష్కరించడంతోపాటు వాళ్ల హక్కులు వాళ్లకు కల్పిస్తాము. వంద శాతం వారికి ఎటువంటి నష్టం జరగకుండా చూస్తాం, వారికి కూడా వంద శాతం రైతు బంధు, రైతు బీమా ఇస్తాం. వాళ్లు కూడా గౌరవం పొందాలి. తమ జిల్లాలో కూడా అటువంటి సమస్యలు ఉన్నాయని తమరికి తెలుసు. నేను ఒక్కడినే పోను. అవకాశం ఉన్న మేరకు మంత్రివర్గ సభ్యులు, సిఎస్‌గారు, రెవెన్యూ సెక్రటరీగారు, అటవీ అధికారులు అందరమూ వెళ్లి, ప్రజా దర్బార్ పెట్టి, ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో అనేది తెలుతుంది.

ఈ మధ్య కొన్ని దురదృష్టకర సంఘటనలు జరుగుతున్నాయి. నేను అటవీ అధికారులకు కూడా చెప్పాను. కాగజ్‌నగర్‌లో మా ఎమ్మెల్యే చాలా మంచి వ్యక్తి. వారిని పెద్ద మెజారిటీతో జడ్‌పిటిసిగా గెలిపించారు. గిరిజనుల భూమి గురించి గొడవ జరిగితే, ఆయన అడ్డం వెళ్లాడు. ఆయన మీద కేసులు పెట్టడం వంటి కొన్ని బాధాకర సంఘటనలు అక్కడ జరిగాయి. అలాగే వనమా వెంకటేశ్వర రావు గారు సీనియర్ సభ్యులు. ఆయన కూడా ఎవరి మీదా దౌర్జన్యం చేసే వ్యక్తి కాదు. వయసులో పెద్దాయన. ఆయన మీద కూడా కేసులు పెట్టే ప్రయత్నం చేశారు. ఇవన్నీ వద్దని అధికారులకు చెప్పాను. శాసన సభ్యులకు కూడా నేను మనవి చేస్తున్నాను. కొద్దిగా ఓపిక పట్టండి. అతి త్వరలోనే నేనే స్వయంగా వచ్చి, అన్ని విషయాలు పరిష్కారం చేస్తాను. మీరు కూడా తొందరపడకండి. అధికారులకు కూడా ఆదేశాలు ఇచ్చాము. సిఎస్‌గారు కూడా ఇక్కడే ఉన్నారు. వారు కూడా మళ్లీ ఆదేశాలు జారీ చేస్తారు. ఈ పోడు భూముల వ్యవహారానికి కూడా తెలంగాణలో శాశ్వత పరిష్కారం రావాలి. భవిష్యత్తులో అడవులు నరికివేయకుండా చర్యలు తీసుకోవాలి.

రాష్ట్ర ప్రయోజనాల కొరకు, దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం, రాష్ట్రంలో ఉండే దళిత, గిరిజనుల అభ్యుదయం కోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. రైతులకు ఇచ్చిన మాట ఖచ్చితంగా, యదావిధిగా ఎన్ని కష్టాలు ఎదురైనా సరే, మేము

రైతు పక్షపాత ప్రభుత్వంగా ఉంటాము. వారికి ఎటువంటి కష్టనష్టాలు రాకుండా కొత్త రెవెన్యూ చట్టం తీసుకువస్తాము. దాన్ని వీలైతే ఈ సెషన్‌లోనే ప్రవేశపెడతాం, కుదరకపోతే విడిగా మరొక వారం రోజులు సమావేశాలు పెట్టుకుని, రెవెన్యూ చట్టం పైన కూడా సమగ్రంగా చర్చ చేద్దాం. మేము రహస్యంగా చేయదలచుకోలేదు. అందరితో మాట్లాడతాం. సలహాలు పంచుకుందాం. కాబట్టి మేము మంచి జరగాలనే ఉద్దేశంతోనే ఉన్నాం తప్ప, మాకు వేరే ఉద్దేశం లేదు. ప్రజలు మాకు ఇంత పెద్ద అవకాశం ఇచ్చి, పరిపాలించమని చెబితే, ఇతర ఉద్దేశాలు ఉండే అవకాశం, అవసరం మాకు లేదు. అదే విధంగా ముందుకు పోతామని తెలియజేస్తూ, మరొక్కసారి సభానాయకుడిగా నా బాధ్యతగా చెబుతున్నాను. నిన్న నేను కొంచెం పరుషంగా మాట్లాడినందుకు నాకే తృప్తిగా లేదు. అటువంటి సందర్భాలు రాకుండా చూసుకుంటే ఉభయులకు కూడా మంచిది. తమరు నాకు ఇంత సుదీర్ఘ సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, నేను ముగిస్తున్నాను.

(హర్షధ్వానాలు)

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సుదీర్ఘంగా, చాలామంది శాసన సభ్యులు లేవనెత్తిన అంశాలపైన వివరణ ఇచ్చారు. చాలా సంతోషం. అయితే ఖమ్మం జిల్లాకు చెందిన వ్యక్తిగా నేను కొన్ని అంశాలను తప్పనిసరిగా సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది.

ఇందిరాసాగర్ పోలవరంలో మునిగిపోయిందని వారు పదేపదే చెబుతున్నారు. దుమ్ముగూడెంని కూడా ఇందిరాసాగర్ అనే అంటున్నాము. ఇది తెలంగాణకు ఉపయోగపడే ప్రాజెక్టు. శబరి నది గోదావరి దగ్గర కలిసే చోట దీనిని పెట్టారు. అయితే పోలవరం రియాలిటీకి వస్తే ఒక పాయింట్ మునిగిపోతుంది. ఒకవేళ రాకపోతే ఇంకొక పాయింట్. ఆ విధంగా రెండు పాయింట్స్‌ని ఐడెంటిఫై చేసి పెట్టారు. రియాలిటీకి వస్తే ఇది మునిగిపోతుంది కాబట్టి మరొకటి తీసుకోవచ్చు, రాకపోతే మరొకటి తీసుకోవచ్చు అనే ఉద్దేశంతో రెండు ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగింది. ఆ రెండు పాయింట్ల దగ్గర ఉన్న కొద్దిపాటి పనులు తప్ప, మిగిలినదంతా పూర్తయిపోయింది. ఇది నిజం. దయచేసి తమరు ఇరిగేషన్ శాఖ అధికారులతో మరొక్కసారి చర్చించాలని నేను కోరుతున్నాను.

దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్ గురించి నిన్న మాట్లాడినప్పుడు అది టెయిల్‌పాండ్ అన్నారు. ఆ రెండింటిని కలిపి చేస్తున్నావన్నారు. టెయిల్‌పాండ్‌కి సంబంధించి దానిని ప్రారంభించినప్పుడే తెలంగాణలో రెండు రకాల అభిప్రాయాలు వచ్చాయి. వర్షాకాలం మూడు నెలల్లో వచ్చే వరద నీటిని ఖమ్మం మీదుగా నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్‌లో కలపాలని, అక్కడనుంచి పైకి తీసుకుపోవాలనే ఆలోచనతో ఆనాటి ప్రభుత్వాలు చేస్తే, ఇది తెలంగాణకు నష్టం కలిగించే ప్రాజెక్టు అని, గ్రావిటీ ద్వారా వచ్చే నాగార్జున సాగర్ కెనాల్‌లో ఈ నీళ్లు కలిపి, మనకు వచ్చే నీళ్లను ఆపుతారనే ఆందోళనతో నేను కూడా దీనిని వ్యతిరేకించాను.

ఇప్పుడు మళ్లీ ముఖ్యమంత్రిగారు దాన్ని వెంటనే నిలిపివేశారు. కొంతమేరకు బిల్లులు కూడా చెల్లించారు. ఇప్పుడు మళ్లీ వారు చెబుతున్నారు, దుమ్ముగూడెం దగ్గర నుండి గోదావరిని, కృష్ణను అనుసంధానం చేస్తామంటున్నారు. ఈ అనుసంధానం చేసే ప్రక్రియలో భాగంగా ఇద్దరు ముఖ్యమంత్రులు మాట్లాడుకోవాలి. గతంలో నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ అన్నారు, ఇప్పుడేమో శ్రీశైలం ప్రాజెక్టులో కలిపితే బాగుంటుందని అంటున్నారు. ఈ రెండింటిలో ఎందులో కలిపినప్పటికీ, ఆ నీటిని ఈ పరిసర ప్రాంతాలనుండే తీసుకువెళ్లాలనే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి రెండిటికి పెద్ద తేడా ఏమీ లేదు. ఇది గోదావరికి సంబంధించిన అంశం.

ఇకపోతే నేను ముందుగా ప్రస్తావించవలసిన అంశం మరొకటి ఉంది. మాకు కొద్దిమంది స్నేహితులు ఉన్నారు, మా ఆరోగ్యం గురించి మాట్లాడుతున్నారని గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నారు. మేమంతా నిండు మనసుతో కోరుకుంటున్నాము. ఆయన నిండు నూరేళ్లు మంచి ఆరోగ్యంతో ఉండాలి. మరొక రకమైన ఆలోచన ఎవరికైనా ఉంటే అది దుర్మార్గం, అసలు అటువంటి ఆలోచన ఎవరికీ ఉండదు. వారు క్షేమంగా ఉండాలి, వారి పరిపాలనతో రాష్ట్రానికి మేలు జరగాలనే మేము కోరుకుంటున్నాము. మీ పరిపాలనతో వచ్చే వ్యవస్థ, ఆదాయంతో రాష్ట్రం అభివృద్ధి చెందాలనే ఆలోచనతోనే మేము ఈ సూచనలు చేస్తున్నాము.

శ్రీపాద ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరుకు నీళ్లొచ్చాయి. మిడ్ మానేర్ నుంచి ఆ ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకంలో గేట్ దాకా టచ్ అయినట్లు చెప్పారు. అది నిజమే. మేము కూడా అదే చెబుతున్నాము. శ్రీపాద ఎల్లంపల్లిలో వచ్చే నీళ్లు కూడా తక్కువ లేవు. ఒకవేళ ఎస్సారెస్పీకి వరద వస్తే కూడా, ఆ వరద ద్వారా వచ్చే నీళ్లతో మిడ్ మానేర్ ఇప్పటికే పూర్తయి

J-130-14

ఉంది కాబట్టి, మిడ్ మానేర్ నుండి లోయర్ మానేర్‌కి, అక్కడ నుండి కాకతీయ కెనాల్ క్రింది వరకు, ఖమ్మం జిల్లా వరకు తీసుకుపోవడానికి మంచి అవకాశం ఉంటుంది.

ఒకవేళ తమ్మిడిహట్టి దగ్గర మీరు ప్రాజెక్టు కట్టి ఉన్నట్లయితే, అది 148 మీటర్లా లేక 152 మీటర్లా అన్నది కాకుండా, మీరు ఒప్పందం చేసుకున్నట్లయితే, అక్కడ నుండి వచ్చే అరకొర నీటిని కూడా 40 మీటర్ల లిఫ్ట్‌తో కాకతీయ కెనాల్ ద్వారా క్రింది వరకు నీళ్లు పారి ఉండేవి. మీరు చెప్పిన మాటల ద్వారా నాకు కూడా అర్థం అయింది ఏమిటంటే, ప్రాణహితలో highest yield ఉందని మీరు కూడా చెబుతున్నారు. కాబట్టి ప్రాణహిత నుండి వచ్చే నీళ్లు కాని, ఎస్సారెస్పీ నుండి వచ్చే వరద కాని, గోదావరి నుండి వచ్చే శ్రీపాద ఎల్లంపల్లి నీళ్లు కాని ఇవన్నీ కూడా సమృద్ధిగా సరిపోయి, మిడ్‌మానేర్‌కి వస్తే, తప్పకుండా మేడిగడ్డ నుండి సుందిల్లను ఆపరేట్ చేయవలసిన అవసరమే ఉండేది కాదని మీరు కూడా చెబుతున్నారు. మేము కూడా అదే అంటున్నాము.

3.10 మ. ఆ రకంగా అవకాశం ఉన్నప్పుడు దానిని మనం ఉపయోగించుకున్న తర్వాత, ఇంకా మిగిలి ఉంటే, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులను చేపడితే పెద్దగా అభ్యంతరం ఉండేది కాదు. ఆ విధంగా చేసి ఉంటే, తక్కువ ఖర్చుతోనే నీళ్లు వచ్చేవనే ఆలోచననే నిన్న సభలో పంచుకున్నాము. దానిని గౌరవ ముఖ్యమంత్రిగారు సవినయంగా అర్థం చేసుకున్నారు. మేము చెప్పిన అంశం సరైందా కాదా అనే విషయాన్ని ఇరిగేషన్ అధికారులతో మాట్లాడండి. ఒకవేళ మీరు పిలిస్తే నేను కూడా వచ్చి అధికారులతో మా వద్ద ఉన్న సమాచారాన్ని కూడా పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేస్తున్నాను.

అదే విధంగా 50పడకల ఆసుపత్రికి స్టోర్ నుండి డ్రగ్స్ పంపించడంలేదని మీరొక మాట అన్నారు. నేను భూపాల్ పల్లి ఆసుపత్రికి వెళ్లినప్పుడు ఇది డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్ కాబట్టి, 250 పడకల ఆసుపత్రిగా గుర్తిస్తామన్నారని అక్కడ ఉన్నటువంటి డాక్టర్లు, సిబ్బంది చెప్పారు. ములుగు ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా చేస్తామన్నారు. కానీ, డ్రగ్ స్టోర్ వాళ్లు మాత్రం 50 పడకల ఆసుపత్రిగా గుర్తిస్తూ, ఆ స్థాయి వరకే మందులు పంపిస్తున్నందున మాకు కొంత ఇబ్బంది ఏర్పడుతోందని అక్కడి సిబ్బందే నాకు చెప్పారు. వాళ్లు చెప్పిన మాటలనే నేను సభలో గౌరవ ముఖ్యమంత్రి ద్వారా మీ దృష్టికి తీసుకువచ్చాను.

గతంలో ఈ విషయమై మాట్లాడుకున్నప్పుడు చాలా లోతైన విషయాలను చెప్పారు. కొన్ని కాగితాలను కూడా మాకు ఇప్పుడు ఇచ్చారు. Definitely, I will go through them. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన డి.పి.ఆర్.ను గత సమావేశాల్లో అడిగాము. సభలోని సభ్యులందరికీ ఇచ్చినట్లైతే అందరికీ అర్థమౌతుంది. అందరు శాసన సభ్యులకు డి.పి.ఆర్.ను పంపిస్తాను చూడండని తమరు కూడా చెప్పారు. డి.పి.ఆర్.ను మాకు పంపించినట్లైతే we will try to understand that. Thank you.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, ఇందిరాసాగర్ ప్రాజెక్టు విషయంలో వారికి మొదటి నుంచి ఒక అవగాహన ఉంది. I am promising Bhatti Vikramarka garu. టాప్ మోస్ట్ ఇంజనీర్లను, ఇంకా ఎవరైతే అవసరమో వారందరినీ తీసుకుని మీరు వెళ్లండి. మనకు అవసరం కూడా ఉంది. మీరు అన్నారు కాబట్టి, చెప్పాల్సి వస్తుంది. గతంలో చంద్రబాబునాయుడు గారు ఉన్నప్పుడు గాని, ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి గారు వచ్చినప్పుడు గాని, భట్టి గారు మీ పాత జిల్లాలోని అవసరం లేని గ్రామాలను కూడా కొన్నింటిని తీసేశారు. భద్రాచలం ప్రాంతంలో పొడెం వీరయ్యగారు కూడా నన్ను కలిసి ఈ విషయాన్ని చెప్పారు. ఆ ఇబ్బందులు కూడా ఉన్నాయి.

ఒరిస్సా రాష్ట్రం వాళ్లు కూడా సుప్రీం కోర్టులో కేసు పెట్టారు. ఎందుకు అనవసరమైన గొడవ, మేము మహారాష్ట్ర ప్రభుత్వంతో ఏ విధంగా ఒప్పందం చేసుకున్నామో ఆ విధంగా మీరు కూడా ఒప్పందం చేసుకోవచ్చు. మనం ఇద్దరం కలసి ఒరిస్సా ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేద్దాము. ఒక లెవెల్ తగ్గించుకుంటే మునిగేదేముంది, భద్రాచలం మందిరం విషయంలో కూడా కొంత ఇబ్బంది ఉందని జగన్మోహన్ రెడ్డి గారికి చెప్పాను. ఫైనల్ అగ్రిమెంట్ వచ్చినప్పుడు వారు దానికి సుముఖంగానే ఉన్నారు.

కాబట్టి, భట్టి విక్రమార్క గారు మీరొకసారి వెళ్లండి. ఇరిగేషన్ శాఖ అధికారులను కూడా మీతోపాటు పంపిస్తాను. ఒక రోజులోనే మొత్తం పూర్తి అవ్వాలంటే బాజాప్తా ప్రభుత్వ హెలికాప్టర్‌ను తీసుకెళ్లి పరిశీలించండి. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చింది కాబట్టి పోలవరం ప్రాజెక్టు పూర్తి అయిపోతుంది. అటువంటి సమయంలో సంభవించే పరిణామాలను మీరు సమగ్రంగా అధ్యయనం చేయండి. మీరు అధ్యయనం చేసిన తర్వాత మీరు చెప్పింది సబబుగా ఉంటే మీరు చెప్పినట్లుగా

చేద్దాం. ఈ విషయంలో మనకేమీ అభ్యంతరం లేదు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన రిపోర్ట్ మీకు ఇమ్మని అధికారులకు ఆదేశాలిస్తాను. జిల్లా మంత్రి గారు, ఎమ్మెల్యేలు మీరు అందరూ కలిసి వెళ్లి పరిశీలించండి. పరిశీలన మీదట మీరు చెప్పే విధంగా చేయడానికి నాకేమీ అభ్యంతరం లేదు.

టెయిల్‌పాండ్ విషయానికి వస్తే మీరు చెప్పింది నిజమే. ఈ మధ్య జరుగుతున్న చర్చల్లో నేను జగన్మోహన్ రెడ్డి గారికి చాలా స్పష్టంగా చెప్పాను. సమైక్య రాష్ట్రంలో ఉన్నటువంటి దురవగాహనలు, అపోహలు, అనుమానాలు ఇరు రాష్ట్రాల నాయకులకు, అధికారులకు, ప్రజలకు చాలా ఉన్నాయి. నీటి లభ్యత విషయాన్ని ఇప్పుడిప్పుడు అందరూ ఒప్పుకుంటున్నారు. అన్నింటికీ సంబంధించి ఉభయ రాష్ట్రాల మధ్య అపోహలు పోయినప్పుడే మీరు అన్నటువంటి దుమ్ముగూడెం ప్రాజెక్టు ఎప్పుడు ప్రారంభమౌతుంది.

మన అదృష్టం కొద్దీ ఇది దాటిన తరువాత కింద గొడవ పెట్టేవారెవరూ లేరు. సముద్రం తప్ప వేరేమీ లేదు. రెండు నదుల గమ్యం కూడా బంగాళాఖాతమే. అక్కడైనా మనమే ఉన్నాము. ఇక్కడైనా మనమే ఉన్నాము. భట్టి విక్రమార్కగారు అన్నట్టుగా, నాగార్జునసాగర్‌లో నీళ్లు తెచ్చి పోసినా, శ్రీశైలంలో నీళ్లు పోసేటప్పుడు కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యిలాగా ఉంటుంది. నాగార్జునసాగర్‌లో నీళ్లు పోసేస్తే నేరుగా వంద కిలోమీటర్ల వరకు నయాపైసా ఖర్చు లేకుండా శ్రీశైలం టోక్‌కు నీళ్లు తగులుతాయి. శ్రీశైలం నింపుకుంటే ఇరు రాష్ట్రాలకు నీళ్లు వెళతాయి. మన సాగర్ ఆయకట్టు, వాళ్ల సాగర్ ఆయకట్టు అన్నీ సేఫ్ అవుతాయి. వీటన్నింటికీ సంబంధించి సమగ్రత వస్తే, ఒక దుమ్ముగూడెం మాత్రమే కాకుండా అన్ని విషయాల్లో కూడా మీ సమ్మతి తెలిపిన తరువాతే ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలు పూర్తి అగ్రిమెంట్ చేసుకుంటాయి. ఇక్కడ ఇరు రాష్ట్రాల ప్రయోజనం ఉంది. అందువల్ల, నాగార్జున సాగర్‌లో నీళ్లు పోయడం వరకే ఈ ప్రాజెక్టును ఉపయోగిస్తాము. తరువాత అంత ఇబ్బంది లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా అందుకు సిద్ధంగా ఉంది. పోలవరం ఫైట్స్ వంటి సందర్భాలు వచ్చినప్పుడు ప్రతిపక్షాలకు చెప్పకుండా నేను కూడా నిర్ణయం తీసుకోను. అందరం కలిసి మన ప్రయోజనాలకు, వాళ్ల ప్రయోజనాలకు సంబంధించి వారు కూడా వచ్చిన తర్వాత కూర్చుని మాట్లాడి ఫైనల్ చేసుకుని సంతకాలు పెట్టిన తర్వాతే మొదలవుతుంది. నేను మీకు హామీ ఇస్తున్నాను. ఆ విధంగా జరిగినప్పుడు ఉభయ రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అగ్రిమెంట్ చేసుకుటాము.

రాజీవ్‌సాగర్ కెనాల్ తవ్వకం కూడా జరుగుతోంది. దానికే లింక్ అవుతోంది. మీరు చెప్పిన ఇందిరాసాగర్ కూడా ఇందులో లింక్ అవుతోంది. ఒక దశలో కిన్నెరసాని దాటిన తర్వాత జగన్నాథ్‌పూర్‌లో కట్టే రెండవ లిఫ్ట్ ఏదైతే ఉందో, అది ఇంతకు ముందు జరిగిన ఇందిరాసాగర్ పనులకు, జూళ్లూరుపాడు వెళ్లే దిశగా వెళ్తున్న గ్రావిటి కెనాల్, రాజీవ్‌సాగర్‌లో జరిగే పనులకు ఇంటిగ్రేట్ అవుతోంది. మొత్తం కలిపి చూశారు. ఇప్పుడు సీతారామ ప్రాజెక్టు చూసే వాళ్లను, పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన వాళ్లను, ఇంజనీర్ ఇన్ చీఫ్, ముగ్గురు నలుగురు చీఫ్ ఇంజనీర్లు వెళ్లే విధంగా హెలికాప్టర్ ఏర్పాటు చేసి పంపిస్తాను. ప్రజల ప్రయోజనం కాబట్టి, జిల్లా మంత్రిగారు, మీరు సంయుక్తంగా వెళ్లి పరిశీలించండి. ఏది సబబుగా ఉంటుందని మీరు తేలిస్తే దానిని అడాప్ట్ చేసుకుందాము. ఇందులో భేషజాలేమీ లేవు.

కాళేశ్వరం డి.పి.ఆర్. కావాలని మీరు అడిగారు. We are very happy to give. ఆ విషయంలో ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. DPR is a DPR. దానికి ఎంతో విలువ ఉంటుంది. అయినా పరవాలేదు. భట్టి విక్రమార్క గారు, మీరు కోరారు కాబట్టి, మీకు ప్రత్యేకంగా పూర్తి వివరాలతో సహా డి.పి.ఆర్.ను పంపిస్తాము. మిగిలిన సభ్యులకు ఇవ్వడానికి కూడా మాకేమీ అభ్యంతరం లేదు.

తమ్మిడిహట్టి విషయంలో ఇప్పటికే మేము ఒక నిర్ణయం తీసుకున్నాము. తమ్మిడిహట్టి వద్ద లేని కొండలు మేడిగడ్డ వద్ద ఉన్నాయి. కాబట్టి, మేడిగడ్డను ప్రిఫర్ చేశాము. ప్రాణహితలో భాగంగా మీరు పెట్టింది, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, మంచిర్యాల, చెన్నూరు ప్రాంతాలకు 50వేల ఎకరాలకు మీరు పెట్టారు. మేము ఇప్పుడు దానిని పెంచి 2లక్షల ఎకరాలకు పెడుతున్నాము. 20 టి.ఎమ్.సి. తీసుకుంటాము. ఆసిఫాబాద్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల ప్రాంతాలకు 2లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వబోతున్నాము. అతి తక్కువ సమయంలో మీరు చెప్పిన తమ్మిడిహట్టి కూడా రియాలిటీ అవుతుంది. ఎక్కడ కట్టాలనే విషయంలో ఇంజనీర్లు కూడా నివేదిక తయారు చేస్తున్నారు.

3.20 మ. ఆ పనులు కూడా వేస్ట్‌గా పోనివ్వకుండా తప్పకుండా వాడుకుంటాము. అందులో ఎటువంటి సందేహం లేదు. మీరు చెప్పినట్లు ఎల్లంపల్లికి నీళ్లు తేవాలంటే అక్కడ 40 మీటర్ల లిఫ్ట్ ఉంది, బొగ్గు గనులు ఉన్నాయి, అడవి ప్రాంతాలు ఉన్నాయి. సభ్యులు శ్రీధర్‌బాబు గారికి బాగా తెలుసు, ఇప్పటికే పెద్ద భారీ

J-130-15

అడవిని ధ్వంసం చేశాము. ఒక మ్యాన్‌మేడ్ రివర్ లాగ కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి అన్నారం బ్యారేజ్ తేవడానికి పదమూడున్నర కిలోమీటర్లు చాలా కష్టమైనా పర్మిషన్ తెచ్చి కాలువ నిర్మాణం కూడా పూర్తి చేసి లింక్ చేయడం జరిగింది. మళ్లీ అడవిని నరకాలా ఏమి చేయాలో అదంతా ఆలోచన చేయాలి. నీటి లభ్యతకు ఇబ్బంది లేదు. తమ్మిడి హట్టి బ్యారేజ్‌లకు పెట్టిన 50వేలు కూడా పెరిగి రెండు లక్షలు అవుతుంది కాబట్టి వాళ్లకు కూడా ఇబ్బంది లేదు. నీళ్ల గురించి సమస్య లేదు, ప్రాజెక్టు గురించి ఇబ్బంది లేదు, నిర్మాణం అయిపోయింది, మిగిలిన దానికి భేషజాలు లేవు. మీరు అడిగిన డిపిఆర్ ప్రతులను వెంటనే పంపించమని ఆదేశం ఇస్తాను. మీకు ఆటోమేటిక్‌గా అందుతుంది. ఇందిరాసాగర్ ప్రాజెక్టును పరిశీలన చేయండి. దాని ప్రకారం మనం ఆలోచన చేసుకుందాము. టెయిల్‌పాండ్ విషయంలో టెయిల్‌పాండ్ కాదండీ, ఇప్పుడిది గోదావరి నుంచి నాగార్జున సాగర్, నాగార్జున సాగర్ టు శ్రీశైలం, శ్రీశైలం టు నల్గొండ, నల్గొండ టు వికారాబాద్, వికారాబాద్ టు పాలమూరు, పాలమూరు టు రాయలసీమ and so on and so forth. ఇది ఆ ప్రాజెక్టు విషయంలో స్థూలంగా అనుకున్నది. నేను మీకు హౌస్‌లో ప్రామిస్ చేస్తున్నాను. ఆ ప్రాజెక్టు ఫైనల్ స్టేజ్‌కు వచ్చే సమయంలో తప్పకుండా ప్రతిపక్షనాయకులను కూడా పిలిచి, ఉభయులు కూర్చొని సమగ్రంగా ఆలోచన చేసి ఫైనల్ అగ్రిమెంట్‌ను మనమందరం కలిసి సంతకం చేద్దాము. మిమ్మల్ని కాదని అది జరగదని నేను హామీ ఇస్తున్నాను.

SRI MOHD. MOAZAM KHAN (BAHADURPURA):- Sir I would like to seek few clarifications regarding budget speech. I request the Hon'ble Chief Minister to order for conducting of separate DSC for the Urdu medium school teachers. Sir, I also request you to kindly de-reserve the vacant Urdu teacher posts which are reserved for SC/ST Women candidates into open category. Secondly, I request the Government to notify vacancies seeking fresh applications from the minority persons and also to clear the applications of minority persons seeking subsidy for the bankable schemes for the financial year 2019-20 for allotment and release of the sufficient budget.

Sir, I urge the Government to provide printing facility to the Urdu Academy for printing Urdu medium school textbooks in Telangana State. I also urge the Government to fill vacant Government posts by relaxing the upper age limit from 42 to 47 years; to announce 20% Interim Relief and implement PRC; to issue orders for increasing retirement age from 58 to 61; to withdraw the Contributory Pension Scheme (CPS) and continue the old pension scheme for the Government employees in the State and to introduce unemployment allowance.

I will also urge the Government to nominate an Urdu Scholar in the Official Language Commission to oversee the implementation of Urdu as second official language. I would like to know the plan of action contemplated by the Telangana Government to implement 12% quota for the backward Muslims and STs in the State. I would like to know about the measures that are being taken by the Telangana Government to instill confidence among the lawful citizens of the State with regard to NRC. I urge the Government to enhance the Budget to the GHMC, Hyderabad Metropolitan Water Supply & Sewerage Board, Quli Qutub Shah Urban Development Authority, MRTS, MMTS, Charminar Pedestralization Project, HMWW&SW Board and Musi River Development Front.

جناب ٹی ۔ ہریش راؤ (JANAB T.HARISH RAO): معظم خان صاحب! آپ clarifications پوچھئے، یہ تو ایک ہی speech ہو جاری ہے۔

جناب محمد معظم خان (JANAB MOHD.MOAZAM KHAN): بولنے دیجئے صاحب۔ دوسروں کو دو دو گھنٹے بولنے کا موقع دیا جا رہا ہے۔ سی ایم صاحب کی اتنی لمبی تقریر پر کیا ہم تھوڑے clarifications نہیں پوچھ سکتے؟ میں کوئی تقریر نہیں کر رہا ہوں، صرف clarifications کے points بول رہا ہوں۔

جناب اسپیکر (MR.SPEAKER): معظم خان صاحب! آپ ختم کیجئے۔

I would urge the Government to increase mini RTC buses in the Old City. I would request the State Government to implement new rates in the tariff of Telangana State.

حکومت ہند کی جانب سے سارے ہندوستان میں ٹرافک قواعد کی خلاف ورزیاں کرنے والوں پر بے تحاشہ چالانات کئے جا رہے ہیں جبکہ ہماری ریاست میں ان پر عمل آوری نہیں کی جا رہی ہے۔ میں سی ایم صاحب کے اس فیصلہ کا خیر مقدم کرتا ہوں اور گزارش کرتا ہوں کہ آئندہ بھی ہماری ریاست میں ان پر عمل نہیں کیا جانا چاہئے۔

I would urge the Government to take serious note of the drug trafficking in schools, colleges as the use of drugs, ganja and other indigenous narcotic substances, etc., is increasing day by day. I would like to know, when the double bedroom housing units will be completed and I request the Government to allocate double bedroom houses in Muslim populated areas in accordance with the ratio

of their population and at the rate of 12% in rural areas.

I request the Hon'ble Chief Minister to ensure that the two mosques and a temple which are situated in the Secretariat premises be left untouched and should be retained in the same form. I request you to rebuild the Amberpet Mosque which is demolished recently. Thank you Sir.

جناب کے۔ چندر شیکھر راؤ (JANAB K.CHANDRASHEKAR RAO): اسپیکر صاحب! خاں صاحب نے جو باتیں بتائی ہیں، ان سب پر غور کیا جائے گا۔ اردو ٹیچرس کے تعلق سے آپ نے جو مطالبہ کیا، میں اس سلسلہ میں وزیر تعلیم کو ہدایت دوں گا کہ وہ جلد سے جلد ایک میٹنگ طلب کریں۔ اس میں آپ بھی شرکت کیجئے۔ اس میں ہم کوئی فیصلہ لے لیں گے اور جو کچھ کرنے کی ضرورت ہو، کریں گے۔ باقی ساری چیزوں پر Government will take a sympathetic view to resolve them. آخری بات میں یہ کہنا چاہوں گا کہ مرکزی حکومت نے ٹرافک کے سلسلہ میں جو نیا قانون لایا ہے، ہم اس پر ابھی ہمارے یہاں عمل نہیں کریں گے۔ ہم اپنا قانون بنائیں گے۔ اس سلسلہ میں بھی کوئی جلدی نہیں ہے۔ لوگوں کو ستانے کا ہمارا کوئی ارادہ نہیں ہے۔ شکریہ۔

శ్రీ టి. జయం ప్రకాశ్ రెడ్డి (సంగారెడ్డి):- ముఖ్యమంత్రిగారు మా జిల్లా నాయకులు కాబట్టి వారి దృష్టికి కొన్ని విషయాలను తీసుకొస్తున్నాను. నేను అడగక మునుపే వారు ప్రకటన చేశారు. సింగూరు మరియు మంజీరాలను సంవత్సరం లోపు మల్లన్న సాగర్ ద్వారా నింపుతానన్నారు. రెండు సంవత్సరాలైనా సరే, నింపిన రోజు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల పక్షాన వారికి భారీగా సన్మానం జరుపుతాను. సింగూరు, మంజీరా పనులు కొంత ఆలస్యం జరిగినా సంవత్సరం కాకపోయినా సంవత్సన్నర కాలంలోనైనా త్వరగా నింపితే మరింత సంతోషాన్ని వ్యక్తం చేస్తాము.

ఇరిగేషన్ శాఖ మంత్రిగా హరీష్ రావుగారు ఉన్నప్పుడు సంగారెడ్డిలోని మహబూబ్‌సాగర్ చెరువు కాళేశ్వరం మల్లన్నసాగర్ డివిజన్‌లో ఉన్నది. ఆ చెరువు కలుషితమై ఉన్నందున పూడిక తీస్తే ఉపయోగం ఉంటుందని తెలుపుతున్నాను. సంగారెడ్డి నియోజక వర్గ ప్రజల పక్షాన మీరు ఒకసారి సంగారెడ్డి జిల్లాకు రావాలని కోరుకుంటూ వచ్చేటప్పుడు మెడికల్ కాలేజీ జి.ఓ. తెచ్చి, మెడికల్ కాలేజీ కోసం శంకుస్థాపన చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు:– అధ్యక్షా, సింగూరును లింక్ చేసే విషయం తమరికి కూడా తెలుసు. ఖచ్చితంగా వంద శాతం జరుగుతుంది. అందులో చర్చ అవసరం లేదు. జగ్గారెడ్డిగారు అన్నట్లు రెండు, మూడు నెలలు పనుల్లో ఆలస్యం ఉంటుండవచ్చు కానీ, ఆ ప్రాజెక్టు ప్రోగామ్‌లో ఉంది. అందులో కూడా గ్రావిటీతో అవకాశం ఉంది కాబట్టి డైరెక్ట్‌గా సింగూరు నింపాలి. అక్కడదాక పోయి నారాయణ్‌ఖేడ్ పారుతుంటే చిన్న లిఫ్ట్‌తో సింగూరు నింపాలని రెండు ప్రతిపాదనలు ఉన్నాయి. దాన్ని ఇఎన్‌సిగారు అధ్యయనం చేసి ఫైనలైజ్ చేస్తారు. దాన్నిబట్టి టెక్నికల్‌గా ఒకసారి క్లియర్ అయిపోతే వర్క్ కూడా మొదలవుతుంది. ఆ దిశగా కాలువ కూడా నర్సాపూర్ తాలూక పిల్లుట్ల వరకు పేరు కూడా సంగారెడ్డి కెనాల్ అనే ఉంది.

వారు చెప్పిన మహబూబ్‌సాగర్ చెరువు నీళ్లు నిండుతాయని హరీష్‌రావుగారు కూడా చూశారని చెబుతున్నారు. పూడిక తీయాలని జగ్గారెడ్డిగారు అన్నారు. నాకు మీరు ఒక అప్లికేషన్ ఇచ్చినట్లయితే ఎగ్జామిన్ చేయించి వెంటనే శాంక్షన్ చేయించి కాలువ వచ్చే లోపు కూడా డీపెన్ చేస్తే దాన్ని ఫుల్ కెపాసిటీతో చెరువును బాగా చేస్తాము. దానికి అబ్జెక్షన్ లేదు. నేను మాట ఇచ్చాను. సంగారెడ్డి జిల్లా మా పాత జిల్లానే కాబట్టి నాకు కూడా ఆ జిల్లా మీద ప్రేమ ఉంది. మెడికల్ కాలేజీ కావాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. జగ్గారెడ్డిగారు కూడా కోరారు. తప్పకుండా సంగారెడ్డిలో మెడికల్ కాలేజీ తేవడానికి తీవ్ర ప్రయత్నం చేస్తాము. అది కేంద్రం మీద ఆధారపడి ఉంటుంది. డైరెక్ట్‌గా మనం చేయలేమన్నది మీకు కూడా తెలుసు. అప్లై చేయాలి, నెక్స్ట్ లాట్‌లో సంగారెడ్డిలో మెడికల్ కాలేజీ వచ్చే విధంగా ప్రయత్నం చేస్తాము. అందులో ఎటువంటి తొందర లేదు. ఆర్థిక మంత్రిగారు శాసనపరిషత్తుకు వెళ్లాలి, అక్కడ గౌరవ సభ్యులు వెయిట్ చేస్తున్నారు. కొంత మంది భోజనం చేశారు, నేను ఇంకా చేయలేదు. ఇప్పుడే భట్టిగారు వందేళ్లు ఉండాలని అన్నారు. వందేళ్లు ఉండాలంటే తినాలి.

MR.SPEAKER:- The House is adjourned to meet again on Monday, the 16th of September, 2019 at 10 A.M.

(Then the House adjourned at 3.29 p.m., to meet again at 10.00 a.m., on Monday, the 16th September, 2019)

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."